ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల

అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 22 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 31 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

బీజేపీది ప్రజల మేనిఫెస్టో

లక్ష్మీనృసింహుడి సాక్షిగా చెబుతున్నా.. పంద్రాగస్టులోగా

2లక్షల రుణమాఫీ

వచ్చే పంట నుంచి వరికి రూ.500 బోనస్.. గుట్టలో భక్తులకు సౌకర్యాలు కల్పిస్తా

60 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన.. సాగునీటి కాల్వలను పూర్తి చేస్తాం

నాతోపాటు సీఎం అర్హత ఉన్న వ్యక్తి కోమటిరెడ్డి.. సీఎం పదవి నాకు బాధ్యత

సర్కార్‌ను ఎందుకు కూలగొడతారు?.. ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకా??

కేసీఆర్ బిడ్డకు బెయిల్ రావాలంటే భువనగిరిలో బీజేపీ గెలవాలంట!

బీఆర్ఎస్, బీజేపీని వామపక్షాలు బొందపెట్టాలి.. భువనగిరి ప్రచారంలో రేవంత్

3 జిల్లాల్లో నేడు రేవంత్ పర్యటన.. నామినేషన్ కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం

యాదాద్రి, ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్): "యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సాక్షిగా చెబుతున్నా..! ఏది ఏమైనా సరే.. పంద్రాగస్టులోగా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తా" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. వచ్చే పంట నుంచే వరికి రూ.500 బోనస్ ఇచ్చి, ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. ఆదివారం రాత్రి యాదాద్రి-భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా జరిగిన రోడ్‌షోలో, అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్టలో భక్తులకు సౌకర్యాలు కల్పిస్తానని, కుర్చీవేసుకుని.. ఇక్కడే కూర్చుని మరీ ఆ పనులు చేయిస్తానని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఈ సందర్భంగా పొగడ్తలతో ముంచెత్తారు. తనతోపాటు.. సీఎంగా పనిచేసే అర్హత ఉన్న వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సీఎం పదవి తనకు అర్హత కాదని.. ఒక బాధ్యత అని చెప్పారు. "భూమికి మూరెడు లేనోడికి చెబుతున్నా..! కోమటిరెడ్డి బ్రదర్స్ ఫాంహౌసలో మందులో సోడా కలిపి రాజకీయాల్లోకి రాలేదు. సొంత ఆస్తులు కరగబెట్టి సేవ చేసింర్రు. మంత్రి పదవిని త్యాగం చేసి.. నల్లగొండ గడ్డపై నిరవధిక నిరహార

నేడు కవిత బెయిల్ పిటిషన్లపై

విచారణ

ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ ఒకే రోజు వాదనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్): ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహాడ్ జైలులో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్లపై రౌస్ అవె న్యూ కోర్టులో సోమవారం విచారణ జరగనుంది. ఈ కేసులో మార్చి 15న కవితను హైదరాబాద్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసి 16న ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచిన విషయం తెలిసిందే. కోర్టు అనుమతితో రెండు విడతలుగా 10 రోజులు ఈడీ కస్టడీలోకి తీసుకుని కవితను విచారించింది. ఆ తర్వాత కవితకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించడంలో మార్చి 26న తిహాడ్ జైలుకు తరలించారు. ఇంతలోనే సీబీఐ రంగంలోకి దిగి కవిత తిహాడ్ జైలులో ఉండగానే ఈ నెల 11న అరెస్టు చేసింది. ఈడీ కేసులో తన కుమారుడికి పరీక్షలున్నాయని, మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే.. కవిత సమాజాన్ని ప్రభావితం చేయగలిగే వ్యక్తని, ఆమెకు బెయిల్ ఇస్తే సాక్ష్యులను ప్రభావితం చేసే అవకాశం ఉందని కోర్టులో ఈడీ వాదనలు వినిపించింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి.. కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు.

అకాల వర్షాలతో 3,120 ఎకరాల్లో

పంట నష్టం

వ్యవసాయశాఖ ప్రాథమిక అంచనా

పూర్తి నివేదిక అందగానే పరిహారం: తుమ్మల

దెబ్బతిన్నట్లు తెలిపారు. రంగారెడ్డి, నిర్మల్, జనగామ జిల్లాల్లో కురిసిన అకాల వర్షాలకు 920 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు

హైదరాబాద్, ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా గడిచిన రెండు రోజుల్లో కురిసిన అకాల వర్షాలతో 3,120 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. ఈమేరకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. నారాయణపేట, నాగర్‌కర్నూల్, కామారెడ్డి, నిజామాబాద్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట జిల్లాల్లో 2,200 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. వరి, మొక్కజొన్నతోపాటు ఉద్యాన పంటలు కూడా

కాంగ్రెస్ గెలిస్తే.. మీ సంపదను

ముస్లింలకు పంచేస్తారు

కాంగ్రెస్ గెలిస్తే.. మీ సంపదను ముస్లింలకు పంచేస్తారు

తల్లుల మెడలోని మంగళసూత్రాలనూ వదలరు

రాజస్థాన్ ఎన్నికల ర్యాలీలో ప్రధాని సంచలన వ్యాఖ్యలు

జైపూర్, ఏప్రిల్ 21: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశ ప్రజల సంపదను ముస్లింలకు పంపిణీ చేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం రాజస్థాన్‌లోని బన్స్వారాలో, జలోర్ జిల్లాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీల్లో ఆయన పాల్గొని, ప్రసంగించారు. అర్బన్ నక్సల్ మనస్తత్వం కలిగిన ఆ పార్టీ నాయకులు మన తల్లులు, సోదరీమణుల మెడల్లోని మంగళసూత్రాలను కూడా వదలరని, వాళ్లు ఆ స్థాయికి కూడా వెళ్లగలరని మండిపడ్డారు. తల్లులు, సోదరీమణుల వద్ద ఉన్న బంగారాన్ని లెక్కపెట్టి, దాని గురించి పూర్తి సమాచారం సేకరిస్తామని, తర్వాత ఆ ఆస్తిని పంపిణీ చేస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్నారని తెలిపారు. ఈ దేశంలోని ఆస్తులపై ముస్లింలకు మొదటి హక్కు

కాంగ్రెస్ మరెన్నో రోజులు ఉండదు

వందరోజులైనా నెరవేరని హామీలు

సౌకర్యాలు లేని కొనుగోలు కేంద్రాలు

రేవంత్‌రెడ్డిని ప్రజలు ఛీ కొడతారు

సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

• 2లో

జైలులో కేజ్రీవాల్ హత్యకు కుట్ర

ఢిల్లీ సీఎం సతీమణి సునీత ఆరోపణ

రాంచీ, ఏప్రిల్ 21: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీత కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలు చేశారు. తీహార్ జైలులో ఉన్న తన భర్తను హత్య చేయడానికి కుట్ర జరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం రాంచీలో జరిగిన ఇండియా కూటమి ర్యాలీలో ఆమె ప్రసంగిస్తూ, నేరం రుజువు కాకపోయినా కేజ్రీవాల్‌ను, జార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరేన్‌లను అరెస్ట్ చేయడం నియంతృత్వమని అన్నారు. 'అసలు నా భర్త చేసిన తప్పేంటి? మంచి విద్య, వైద్య సౌకర్యాలు కల్పించడమా?' అని ఆమె ప్రశ్నించారు. 'ఆయన మధుమేహ వ్యాధితో బాధపడుతున్నారు. చికిత్సలో భాగంగా గత 12 ఏండ్లుగా ప్రతిరోజు 50 యూనిట్ల ఇన్సులిన్ తీసుకుంటున్నారు. అయితే జైలులో ఆయనకు ఇన్సులిన్ మాత్రం ఇవ్వడం లేదు. వారు కేజ్రీవాల్‌ను చంపాలనుకుంటున్నారు' అని ఆమె పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని విఫలం కానివ్వం: హేమంత్ సోరేన్

ప్రతిపక్షాల నేతృత్వంలోని ప్రభుత్వాలను కూల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని, ప్రజాస్వామ్యాన్ని విఫలం కానివ్వరాదని జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం జైలులో ఉన్న హేమంత్ సోరెన్ పంపిన సందేశాన్ని ఆయన సతీమణి కల్పన సోరేన్ బహిరంగ సభలో చదివి వినిపించారు. ఈ సభలో ఇండియా కూటమిలోని 28 పార్టీల నేతలు పాల్గొన్నారు. కల్పన మాట్లాడుతూ, ప్రతిపక్షాల గొంతును నొక్కడం కోసం ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.

లక్ష్మీనృసింహుడి సాక్షిగా చెబుతున్నా.. పంద్రాగస్టులోగా 2లక్షల రుణమాఫీ

దీక్ష చేశారు. అధిష్ఠానాన్ని ఒప్పించి తెలంగాణ రాష్ట్ర సాధనకు కోమటిరెడ్డి బ్రదర్స్ కృషిచేశారు. తెలంగాణ వచ్చాకే.. మంత్రి పదవి తీసుకుంటానని ప్రతిజ్ఞ చేశారు. బీఆర్ఎస్ వాళ్లు అడవి పందుల్లా మెక్కి బలిసింద్రు. కేసీఆర్ వామపక్షాల మద్దతు తీసుకున్నారు. కానీ, వారికి కనీస గౌరవం ఇవ్వలేదు. కుటుంబ పాలనతో రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల మేర అప్పులపాలు చేశారు" అని వ్యాఖ్యానించారు. స్థానిక నేతలు ఎప్పుడైనా తనను కలవొచ్చని పేర్కొన్నారు.

కిరణ్‌ను గెలిపిస్తే..భువనగిరిలో ట్రిపుల్ ఇంజన్

"అటువైపు జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి.. ఇటు వైపు కోమటిరెడ్డి బ్రదర్స్.. మనకు మనమే పోటీ పడి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని 3 లక్షల మెజారిటీతో గెలిపించాలి. భువనగిరిలో ఇప్పటికే డబుల్ ఇంజన్(కోమటిరెడ్డి బ్రదర్స్) ఉంది. కిరణ్‌ను గెలిపిస్తే ట్రిపుల్ ఇంజన్ అవుతుంది" అని రేవంత్‌రెడ్డి కోరారు. గందమళ్ల, డింది, బస్వాపూర్ రిజర్వాయర్‌లను, ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తిచేస్తామని, పిలాయిపల్లి, ధర్మారెడ్డి, బూనాదిగాని కాల్వలను పునరుద్ధరించేందుకు నిధులను కేటాయిస్తామన్నారు. రూ.60 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన చేపడతామని, భువనగిరిని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. "ప్రభుత్వ విప్‌లుగా, రాజ్యసభ్య సభ్యులుగా, ఎమ్మెల్సీలుగా బడుగు బలహీనవర్గాల నేతలకు అవకాశం కల్పించాం. బీసీ జనాభా లెక్కల ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టేలా తగిన చర్యలు తీసుకుంటాం. బీఆర్ఎస్ కుటుంబ న్యాయం చేయగా.. కాంగ్రెస్ సామాజిక న్యాయం చేస్తుంది. ఎలక్షన్లు, కలెక్షన్ల పేరుతో కేసీఆర్ హైదరాబాద్‌లో ఉన్న ఆంధ్రాప్రాంత వ్యాపారుల వద్ద పెద్ద ఎత్తున డబ్బులు దోచుకున్నారు. పదేళ్లపాటు తెలంగాణ తల్లి కేసీఆర్ గడీలో కన్నీళ్లు పెట్టుకుంది. ప్రజాధనంతో కట్టిన ప్రజాభవన్‌ను కేసీఆర్ గడీగా మార్చారు. గడీల పాలనను బద్ధలు కొట్టి, ప్రజాపాలనను తీసుకొచ్చాం" అని వ్యాఖ్యానించారు.

సర్కారును ఎందుకు కూలగొడతారు?

"కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలైనా కాకముందే కూలగొడతామని.. లోక్‌సభ ఎన్నికల్లో ఓడించాలని కేసీఆర్ అంటున్నారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నందుకు మా ప్రభుత్వాన్ని కూలగొడతారా? మమ్మల్ని ఓడిస్తారా? కేసీఆర్ సర్కారు నిరుద్యోగుల ఆశలకు గండికొడితే.. మేము ప్రజాపాలనలో మూణ్నెల్లలో 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చాం. ఆడబిడ్డలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల బీమా ఇస్తున్నాం. రూ.400 నుంచి రూ.1200 పెంచిన గ్యాస్ ధరల భారాన్ని.. 40 లక్షల పేద కుటుంబాల తరపున రూ.500 చొప్పున భరిస్తున్నాం. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నాం. ఇవన్నీ చేస్తున్నందుకు మా ప్రభుత్వాన్ని కూలగొడతారా?" అని రేవంత్‌రెడ్డి నిలదీశారు. మరోసారి కేసీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే.. ఆయన లాగులో తొండలు వేసి, కొట్టిస్తామని హెచ్చరించారు. "ఇదేమైనా ఫుల్ బాటిలా? పడిపోవడానికి?? ప్రభుత్వం పడిపోతదని ఎవరైనా మాట్లాడితే ఉరికించి కొడతాం" అని వ్యాఖ్యానించారు. నల్లగొండ జిల్లా అంటేనే ఉద్యమాల గడ్డ అని.. భువనగిరి ఖిల్లా కాంగ్రెస్ అడ్డా అని స్పష్టం చేశారు.

మోదీ, కేడీ ఒక్కటే..

కేంద్రంలో మోదీ.. రాష్ట్రంలో కేడీ(కేసీఆర్) ఇద్దరూ ఒకరికొకరు మద్దతు ఇచ్చుకుంటారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. పదేళ్లలో పార్లమెంట్‌లో అనేక బిల్లులకు బీఆర్ఎస్ పూర్తి సహకారం అందించిందని గుర్తుచేశారు. బీజేపీ పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీలేదని, కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేసిందని విమర్శించారు. "భువనగిరి నుంచి కుర్మ నేత క్యామ మల్లేశ్‌ను బీఆర్ఎస్ బరిలో దింపింది. వెనుక నుంచి బూరకు కేసీఆర్ బూర ఊదుతున్నారు. బిడ్డ(ఎమ్మెల్సీ కవిత)కు బెయిల్ రావాలంటే భువనగిరిలో బీజేపీ గెలవాలంట!" అని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్ర అవతరణను అవమానించిన బీజేపీకి తెలంగాణలో ఓటు అడిగే నైతికతను లేదన్నారు. ఇండియా కూటమి గెలుపుతో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని తెలిపారు.

బీఆర్ఎస్, బీజేపీని బొందపెట్టాలి

కమ్యూనిస్టులకు రేవంత్ పిలుపు

బీఆర్ఎస్, బీజేపీలను బొందపెట్టడానికి కమ్యూనిస్టులు కలిసి రావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. మతం, దేవుడి పేరుతో.. కేంద్ర దర్యాప్తు సంస్థలతో బీజేపీ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ మాత్రం ప్రజాస్వామ్యం, రాజ్యాంగ రక్షణే లక్ష్యంగా పనిచేస్తోందని వివరించారు. ఇప్పటికే సీపీఐ తమతో కలిసి పనిచేస్తోందని.. మరో వామపక్ష పార్టీ కూడా తమ నిర్ణయంపై పునరాలోచన చేసుకోవాలని కోరారు.

3 జిల్లాల్లో నేడు రేవంత్ పర్యటన

నామినేషన్ కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం

లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆదిలాబాద్, నిజామాబాద్, మేడ్చల్ జిల్లాల్లో పర్యటించనున్నారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఆదిలాబాద్ చేరుకోనున్న సీఎం.. పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు హాజరవుతారు. అక్కడి నుంచి 12.30 గంటలకు నిజామాబాద్‌కు బయలుదేరి వెళ్తారు. నిజామాబాద్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జీవన్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం పాత కలెక్టరేట్ మైదానంలో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభలో పాల్గొననున్నారు. అలాగే, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని అంతాయపల్లిలో నిర్వహించనున్న బహిరంగ సభకూ సీఎం హాజరుకానున్నారు. మల్కాజిగిరి అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలోనూ పాల్గొంటారు. ఈ మేరకు మూడు జిల్లాల్లోనూ కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, నిజమాబాద్ సభ ఏర్పాట్లను షబ్బీర్ అలీ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తదితరులు పరిశీలించారు.

అకాల వర్షాలతో 3,120 ఎకరాల్లో

పంట నష్టం

పాసుపుస్తకం ఖాతా నంబరు, బ్యాంకు అకౌంట్ నంబరు, ఐఎఫఎసీ కోడ్, బ్యాంకు పేరు.. తదితర సమగ్ర వివరాలు సేకరించే పనిలో వ్యవసాయశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. యాసంగి సీజన్ ప్రారంభమైనప్పటి నుంచి క్రాప్ బుకింగ్ యాప్‌లో సాగు వివరాలు నమోదు చేశారు. ఆ వివరాల ఆధారంగా రైతుల వారీగా సర్వే చేస్తున్నారు. వడగళ్లు, గాలి దుమారాలు, అకాల వర్షాలతో నష్టపోయిన పంటల వివరాలపై రెండు, మూడు రోజుల్లో సర్వే పూర్తయ్యే అవకాశాలున్నాయి.

నివేదికలు వచ్చాక పరిహారం: తుమ్మల

వర్షాలతో జరిగిన పంట నష్టంపై అధికారులు సర్వే చేస్తున్నారని, నివేదికలు అందిన వెంటనే నష్టపరిహారం పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతుల వారీగా సర్వే చేసి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు. గత మార్చి నెలలో కురిసిన వడగండ్ల వానలతో జరిగిన పంట నష్టంపై సర్వే పూర్తయిందని, రైతులకు నష్టపరిహారం పంపిణీ చేయటానికి ఎన్నికల సంఘం అనుమతి కోరినట్లు తెలిపారు. ఇంతవరకు అనుమతి రాలేదని, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని... మరోమారు కేంద్ర ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేస్తామని ఒక ప్రకటనలో తెలిపారు కాగా వానాకాలం సీజన్‌కు సరఫరాచేసే పచ్చిరొట్ట విత్తనాల టెండర్ల నిర్వహణకు అనుమతి ఇచ్చినందుకు ఎన్నికల సంఘానికి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.

మరో నివేదికలో పేర్కొన్నారు. అంటే రెండు రోజుల్లో కలిపి 3,120 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు ప్రభుత్వానికి సమాచారం ఇచ్చారు. మెదక్, పెద్దపల్లి, వనపర్తి, జగిత్యాల, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, ములుగు, మహబూబాబాద్.. తదితర జిల్లాల్లో కూడా అకాల వర్షాలతో పంటనష్టం జరిగింది. ఈ వివరాలను కూడా వ్యవసాయశాఖ అధికారులు సేకరిస్తున్నారు. పంట నష్టంపై రైతులవారీగా వివరాలను సేకరించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. రైతు పేరు, పంట పేరు, సర్వే నంబరు, జరిగిన పంట నష్టం, పట్టాదారు

కాంగ్రెస్ మరెన్నో రోజులు ఉండదు

మెదక్‌జిల్లా తొనిగండ్ల, పెద్దకోడూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

రామాయంపేట/సిద్దిపేట, ఏప్రిల్ 21: ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ మరెన్నో రోజులు ఉండదని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జోస్యం చెప్పారు. మాటప్పిన కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఆదివారం మెదక్ జిల్లా రామాయంపేట మండలం తొనిగండ్ల, చిన్నకోడూర్ మండంల పెద్దకోడూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మహిళా రైతుల కష్టాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం మాట్లాడుతూ ఇచ్చిన హామీలను వందరోజుల్లో అమలు చేస్తామన్న రేవంత్‌రెడ్డి నాలుగు నెలలైనా అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నిలువునా మోసం చేసిన సీఎం రేవంత్‌ను ప్రజలు ఛీకొడతారని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 రోజులు దాటినా ధాన్యం తూకం వేయడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. వర్షాలకు తడిసిన ధాన్యం మొలకెత్తుతున్నా అసలత్వం పనికిరాదని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరైన వసతులు లేక రైతులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతులను అరిగోస పెడుతున్న రేవంత్ సర్కారు ఎంతోకాలం నిలవదని తెలిపారు.

తొందరపడి ధాన్యం అమ్ముకోవద్దు

రైతులకు తాము అండగా ఉంటామని, ఎవరూ అధైర్యపడొద్దని, తొందరపడి ధాన్యాన్ని తక్కువ ధరకు విక్రయించవద్దని హరీశ్‌రావు రైతులను కోరారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రుణమాఫీ చెయ్యలేదని, రైతుబంధు ఇవ్వలేదని, బోనస్ రూ. 500 ఎగ్గొట్టారని ఆరోపించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ బాధలను హరీశ్‌రావుకు చెప్పుకున్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు అన్నీ ఇచ్చిందని, ఇప్పుడు ఏమీ లేవని ఓ మహిళా రైతు వాపోయింది. మోహన్‌రెడ్డి అనే మరో రైతు మాట్లాడుతూ కరెంటు తిప్పలతో మోటార్ కాలిపోయి రూ. 22 ఖర్చు అయిందని, రైతుబంధు రాలేదని ఆవేదన వ్యక్తంచేశాడు. కేసీఆర్ సార్ ఉన్నప్పుడు మంచిగుండె సార్ అని పేర్కొన్నాడు. హరీశ్‌రావు వెంట రామాయంపేట పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, నిజాంపేట మాజీ సర్పంచ్ కొమ్మాట సత్యనారాయణ తదితరులున్నారు.

కాంగ్రెస్ గెలిస్తే.. మీ సంపదను

ముస్లింలకు పంచేస్తారు

ఉందని గతంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వమే చెప్పిందని మోదీ గుర్తుచేశారు. ఈ లెక్కన దేశ ప్రజల ఆస్తులను ఎక్కువమంది పిల్లలు ఉన్నవారికి పంపిణీ చేయనున్నారని ఆరోపించారు. "మీ ఆస్తులను చొరుబాటుదారులకు పంచుతారు. మీరు కష్టపడి సంపాదించిన డబ్బును వారికి ఇవ్వడం మీకు ఆమోదయోగ్యమేనా? మీ కష్టార్జితాన్ని జప్తు చేసే హక్కు ప్రభుత్వాలకు ఉందా?' అని ఆయన ప్రశ్నించారు. మన తల్లుల వద్ద ఉన్న బంగారం ప్రదర్శన కోసం కాదని, అది వారి ఆత్మగౌరవానికి సంబంధించినదని స్పష్టం చేశారు. మంగళసూత్రం విలువ బంగారంలోనో, దాని ధరలోనో లేదని, ఆమె కలలకు ప్రతిరూపమైన దాన్ని లాక్కోవడం గురించి వారు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. 2006లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన వివాదాస్పద 'ఫస్ట్ క్లెయిమ్' వ్యాఖ్యలను ఈ సందర్భంగా మోదీ ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రస్తుతం వామపక్షాల కబంధ హస్తాల్లో చిక్కుకుందని, ఆ పార్టీ మేనిఫెస్టో ఆందోళనకరంగా, తీవ్ర భావజాలంతో ఉందని ఆరోపించారు.

చేసిన పాపాలకు కాంగ్రెసను దేశం శిక్షిస్తోంది

కాంగ్రెస్ చేసిన పాపాలకు దేశం ఆ పార్టీని శిక్షిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ఒకప్పుడు 400సీట్లు గెలుచుకున్న పార్టీ... ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో 300 సీట్లలో కూడా పోటీ చేయలేకపోతోందని ఎద్దేవా చేశారు. వారికి పోటీ చేయడానికి అభ్యర్థులే దొరకని పరిస్థితి ఉందని తెలిపారు. ప్రస్తుతం ఆ పార్టీ పరిస్థితి చాలా దారుణంగా ఉందని, దీనికి కాంగ్రెస్సే స్వయంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయలేనివారు, గెలవలేనివారు బరిలో నుంచి పలాయనం చిత్తగించారని అన్నారు. "రాజస్థాన్ నుంచి దక్షిణాది నేత ఒకరిని కాంగ్రెస్ రాజ్యసభకు పంపింది. ఈ రాష్ట్ర సమస్యలపై ఆయన సభలో ఎప్పుడూ మాట్లాడలేదు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను కూడా మీరు రాజ్యసభకు పంపారు. ఆయన ఆనారోగ్యంతో ఉన్నారు. మీ రాష్ట్రంలో ఎన్నడైనా ఆయన్ను చూశారా? ఇప్పుడు మీరు మరో నేతను కాపాడారు. ఎన్నికల్లో పోటీ చేసి గెలవలేని వారు రంగాన్ని వీడి రాజస్థాన్ నుంచి రాజ్యసభ సభ్యులుగా ఎంపికయ్యారు" అని పరోక్షంగా సోనియా గాంధీని ఉద్దేశించి మోదీ వ్యాఖ్యానించారు. "తొలిదశ పోలింగ్‌లోనే సగం రాజస్థాన్ కాంగ్రెసను శిక్షించింది. దేశభక్తిని అణువణువునా నింపుకున్న రాజస్థాన్‌కు.. కాంగ్రెస్ ఎన్నటికీ దేశాన్ని బలోపేతం చేయలేదని తెలుసు. 2014కు ముందునాటి పరిస్థితులు మళ్లీ రావాలని ఈ దేశం కోరుకోవడం లేదు. బంధుప్రీతి, అవినీతి అనే చెదపురుగులను వ్యాప్తి చేయడం ద్వారా కాంగ్రెస్ దేశాన్ని నిర్వీర్యం చేసింది. నేడు దేశం మొత్తం ఆ పార్టీపై ఆగ్రహంతో ఉంది. అది చేసిన పాపాలకు శిక్షిస్తోంది. కాంగ్రెసపై చాలా ఆగ్రహంతో ఉన్న యువత... మళ్లీ ఆ పార్టీ ముఖం చూడలనుకోవడం లేదు" అని మోదీ అన్నారు.

కూటమిలో కుమ్ములాటలు

ఇండియా కూటమి పరిస్థితి ఎగిరేలోపే దారం తెగిన గాలిపటంలా తయారైందని ప్రధాని విమర్శించారు. అది పేరుకు మాత్రమే పొత్తు అని, చాలా రాష్ట్రాల్లో కూటమిలోని భాగస్వామ్య పార్టీలు పరస్పరం కొట్లాడుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఎన్నికల్లో దేశంలో దాదాపు 25శాతం సీట్లలో ఈ కూటమికి చెందిన వారు ఒకరిపై మరొకరు పోటీ పడుతున్నారని చెప్పారు. ఎన్నికలకు ముందే ఈ స్థాయిలో కొట్టుకుంటున్నారంటే... ఇక ఆ తర్వాత దోచుకోవడానికి ఇంకెంతకు తెగిస్తారో ఊహించుకోవచ్చని, ఇలాంటి వారికి ఇంత పెద్ద దేశాన్ని అప్పగిస్తామా అని మోదీ ప్రశ్నించారు. కాగా, సంపద పంపిణీ విషయంలో తమ పార్టీని లక్ష్యంగా చేసుకొని మోదీ విద్వేషపూరిత వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ మండిపడింది. మొదటి దశ లోక్‌సభ ఎన్నికల్లో పరిస్థితి నిరాశజనకంగా ఉండటంతో ప్రజల దృష్టిని మళ్లించేందుకే మోదీ ఇలాంటి అబద్ధాలకు తెగబడ్డారని ఖర్గే దుయ్యబట్టారు. మోదీ అవాస్తవాలను 140 కోట్ల దేశ ప్రజలు నమ్మరని ఆయన పేర్కొన్నారు.

దక్షిణాదిలో రికార్డు సీట్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21: ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో దక్షిణ భారతదేశం రికార్డు స్థాయి సీట్లతో బీజేపీని ఆశీర్వదిస్తుందని మోదీ ధీమా వ్యక్తంచేశారు. దక్షిణ భారత్ వ్యాప్తంగా తాను పర్యటిస్తున్నానని, తాను వెళ్లినప్పుడు అద్భుతమైన స్పందనను చూస్తున్నానని పేర్కొన్నారు. దక్షిణాదితో తమ పార్టీకి దగ్గరి సంబంధం ఉందని, తమ పార్టీ అధ్యక్షుల్లో ముగ్గురు దక్షిణాది నుంచే వచ్చారని చెప్పారు. 1984లో కేవలం రెండు సీట్లకే పరిమితమైనప్పుడు అందులో ఒకటి దక్షిణ భారతదేశం నుంచి ఉన్నట్టు మోదీ గుర్తు చేశారు. కేరళకు చెందిన మాతృభూమి వార్తాపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోదీ ఈ విషయాలు పేర్కొన్నారు.

నేడు కవిత బెయిల్ పిటిషన్లపై

విచారణ

ఈ నేపథ్యంలో ఈడీ కేసులో బెయిల్ కోసం మార్చి 26న, సీబీఐ కేసులో బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఈ నెల 15న న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలు చేశారు. తనకు ఆరోగ్య సమస్యలున్నాయని.. జైల్లో ఉంటే అవి మరింత పెరిగి ఇబ్బందిగా మారుతుందని, తనకు బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్లలో కవిత విజ్ఞప్తి చేశారు. ఈ రెండు బెయిల్ పిటిషన్లపై సోమవారమే విచారణ జరగనుంది.

రేపటితో ముగియనున్న కవిత కస్టడీ..

జైల్లో ఉన్న కవిత జ్యుడీషియల్ కస్టడీ మంగళవారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కవితను ఈనెల 23న ఉదయం రౌస్ అవెన్యూ కోర్టు ముందు హాజరు పరచనున్నారు. తొలుత ఈడీ కేసులో ఆమె జ్యుడీషియల్ కస్టడీ ఈనెల 23వరకు విధించగా.. ఈ నెల 11న జైల్లోనే కవితను సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అనంతరం కోర్టు మూడు రోజుల సీబీఐ కస్టడీకి అప్పగించింది. దీంతో ఈ నెల 15న కవితను మరోసారి కోర్టులో సీబీఐ ప్రవేశపెట్టింది. సీబీఐ కేసులోనూ కవిత జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 23 వరకు విధిస్తూ ట్రయల్ కోర్టు తీర్పు చెప్పింది. సీబీఐ, ఈడీల రెండు కేసుల్లో కవిత జ్యుడీషియల్ కస్టడీ మంగళవారంతోనే ముగియనుంది. కవిత బెయిల్ పి టిషన్లను రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరిస్తే.. 23న ఆమె జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగించే అవకాశం ఉంది. బెయిల్‌ను ట్రయల్ కోర్టు తిరస్కరిస్తే కవిత పై కోర్టులను ఆశ్రయించే అవకాశం ఉంది.

బీజేపీది ప్రజల మేనిఫెస్టో

బీజేపీ మేనిఫెస్టో ప్రజల మేనిఫెస్టో అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి బీజేపీ లోక్ సభ ఎన్నికల మేనిఫెస్టో తెలుగు వెర్షన్ 'మన మోడీ గ్యారంటీ 2024' పేరుతో విడుదల చేశారు.

ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ మోడీ గ్యారంటీ అంటే కచ్చితంగా అమలుచేసేస్తారని చెప్పారు. 2047 వికసిత భారత్ పేరుతో బీజేపీ ముందుకెళ్తోందన్నారు. అవినీతి, బంధుప్రీతిని కాంగ్రెస్ పూర్తిగా వదిలిపెట్టలేదని విమర్శించారు. కాగా మోడీ గ్యారెంటీ, 2047 నాటికి వికసిత భారత్ థీమ్ తో బీజేపీ రూపొందించిన జాతీయ మేనిఫెస్టోను వారం ప్రధాని మోడీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్ తదితరులు కలిసి విడుదల చేయగా తాజాగా ఇవాళ తెలంగాణలో తెలుగు మేనిఫెస్టోను రాష్ట్ర నేతలు విడుదల చేశారు. కాగా బీజేపీ ప్రకటించిన మేనిఫెస్టోలో 14 అంశాలను చేర్చారు. మూడు కోట్ల ఇళ్ల నిర్మాణం, మరో ఐదేళ్లు ఉచిత రేషన్, పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ వంట గ్యాస్, ముద్ర రుణాల పరిమితి రూ. 20 లక్షల వరకు పెంపు, ఎప్పటికప్పుడు పంటల మద్దతు ధర పెంపు వంటి ముఖ్యమైన హామీలు ఉన్నాయి.

సమాజంలోని అట్టడుగున ఉన్న యువకులు, మహిళలు, పేదలు, రైతుల అభ్యున్నతికి పాటుపడుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు%%% పంటల బీమా మరింత సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు భారతదేశాన్ని మిల్లెట్ హబ్ గా మర్చుతామని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోనే అతి పెద్ద మూడవ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. నాణ్యమైన విద్య, అందరికీ ఆరోగ్యం, పేదలకు పక్కా ఇళ్లు గ్యారంటీతో పాటు మరో ఐదేళ్ల వరకు ఉచిత బియ్యం ఇచ్చే కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. పేపర్ లీకేజీ అరికట్టే విషయంలో కఠిన చట్టాలు తీసుకొచ్చామని, పోస్టాఫీసులను మినీ బ్యాంక్ లుగా మార్చేస్తున్నామని, భారత్ ను సర్వీస్ సెక్టార్ హబ్ గా విస్తరిస్తామని అన్నారు. మత్స్యకారులను అన్ని రకాలుగా ఆదుకుంటామని దేశ భవిష్యత్ కోసమే వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఆలోచన అన్నారు.

ఆలయాల పేరిట బీజేపీ రాజకీయం : జగ్గారెడ్డి

ఎన్నికల సమయంలో దేవాలయాల పేరుతో బీజేపీ రాజకీయాలు చేస్తోందని తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి మండిపడ్డారు. అయోధ్యలో రామమందిరం నిర్మిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయా అని ప్రశ్నించారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మాట్లాడారు. ఓట్ల కోసం దేవుడిని వాడుకుంటున్న బీజేపీకి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.

దేవాలయాల కడితే ఉద్యోగాలు వస్తాయా? యువత ఆలోచించాలని పిలుపునిచ్చారు. గడిచిన పదేళ్లలో బీజేపీ హయాంలో పెద్దఎత్తున అప్పులు చేశారన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ రాముడు మెచ్చిన పాలన చేస్తానని వెల్లడించారు. రాహుల్ నాయకత్వం ముందు ఈటల రాజేందర్ రాజకీయ జీవితం చిన్నదేనని జగ్గారెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ ప్రజల కోసం పోరాడే యోధుడు అని కొనియాడారు.

స్ట్రాంగ్ రూంలోకి ఈవీఎంలు, వీవీ ప్యాట్ లు

పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంలు,వీవీ ప్యాడ్స్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ లోని మినీ స్టేడియంకు చేరుకున్నాయి. పోలీస్ సెక్యూరిటీ మధ్య ప్రత్యేక వాహనంలో 328 బ్యాలెట్ ఈవీఎంలు, 368 వీవీ ప్యాడ్స్, 328 కంట్రోల్ యూనిట్స్ తీసుకొచ్చారు అధికారులు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈవిఏం మిషన్లు పోలింగ్ కేంద్రాలకు చేరేంత వరకు కూడా స్టేడియం చుట్టూ భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

ప్రత్యేక వాహనంలో పోలీసు సెక్యూరిటీ మధ్య ఈవీఎంలు, వీవీ ప్యాట్లు షాద్ నగర్ కి చేరుకున్నాయి. షాద్ నగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట మాధవ రావు, ఫరూక్ నగర్ మండలం రెవిన్యూ అధికారి పార్థసారథి పర్యవేక్షణలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం, వీవీ ప్యాట్లు స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు. 328 బ్యాలెట్ ఈవీఎంలు, 368వీవీ ప్యాట్లు,328 కంట్రోల్ యూనిట్స్ పోలింగ్ నిర్వహణ కోసం ఏర్పాటు చేశారు. వీటిని అత్యంత భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు.

సీసీ కెమెరాల నిఘా పర్యవేక్షణ, ప్రత్యేక కేంద్ర బలగాల మధ్య రక్షణ స్ట్రాంగ్ రూములకు ఏర్పాటు చేశారు.స్ట్రాంగ్ రూములో ఈవీఎంలను భద్రత పరిచి గదులను సీజ్ చేశారు. పోలింగ్ రోజు మాత్రమే ఈవీఎంలు, వీవీ ప్యాట్లును ఆయా పోలింగ్ స్టేషన్లకు తరలిస్తామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. గట్టి పోలీసు భద్రత, సాంకేతిక నిఘా పర్యవేక్షణలో ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉంటాయన్నారు. 24 గంటలు స్ట్రాంగ్ రూములకు పోలీసు భద్రతను ఏర్పాటు చేశామన్నారు.

చేయని పనులకు చేసినట్లుగా బిల్లులు స్వాహా...

- పంచాయతీ నిధులను మింగిన కేటుగాళ్లు ఎవరు...
- అందిన కాడికి దండుకున్న వైనం...
- తిలాపాపం తలాపిరికెడు...
- అధికారుల చర్యలేవి...

మహబూబాబాద్/కేసముద్రం/ఏప్రిల్ 21/అక్షరం న్యూస్:-గ్రామపంచాయతీ నిధులంటే.. దొరకినకాడికి దోచుకోవడమేనా..? అందినకాడికి అడ్డంగా జేబులో వేసుకోవడమేనా.. చూసేవారు లేరు..? అడిగేవారు అంతకన్న అసలే లేరు.. చర్యలు తీసుకునేవాళ్లు మామూళ్లకు కక్కుర్తిపడి.. చూసిచూడనట్టు వదిలేయడమేనా..? అంటే అవుననే అనుమానాలు రేకెత్తుతున్నాయి.సొమ్ముకొడిది సోకొఒకడిది అన్న చందంగా.. రూ.4,18,439లు దోచుకున్న ఘటన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో చోటు చేసుకుంది.కేసముద్రం విలేజ్ పరిధిలో.. గ్రామ గత పాలకవర్గం,అప్పటి ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి నిర్వాకం చూస్తే నివ్వెరపోవాల్సిన దుస్థితి నెలకొంది.పూర్తి వివరాల్లోకి వెళ్తే... గ్రామంలో పలువురు రైతులు వారి వ్యవసాయ భూములకు వెళ్లేందుకు సరైన దారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రహాదారి సౌకర్యం కల్పించాలని పలుమార్లు ప్రజాప్రతినిధులను కోరినా.. కన్నెత్తి చూసిన నాథుడే లేడు.దీంతో.. ఆయా వ్యవసాయ భూములకు చెందిన కొంతమంది రైతులు.. ఎకరాకు రూ.500లు జమ చేసుకొని సొంత శ్రమదానంతో గ్రామంలోని పితిరివాగు నుంచి లచ్చమ్మ గేటు వరకు రహాదారిని ఏర్పాటు చేసుకున్నారు.తామే స్వయంగా మొరం పోయించి,చదును చేసి.. దారి సౌకర్యాన్ని కల్పించుకున్నారు.ఇక్కడి వరకు భాగానే ఉన్నా.. ఇందులో ఏ పనులు చేయకుండానే గత పాలకవర్గం, అప్పటి పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ నిధులను కాజేశారని పలువురు విమర్శిస్తున్నారు.చేయని పనిని చేసినట్టుగా,వారి పాత్రే లేకున్నా అడ్డదారుల్లో,అక్రమ పద్ధతుల్లో బిల్లులు కాజేసేందుకు ప్రణాళికలు చేశారు.అనుకున్నదే తడువుగా.. గ్రామ పంచాయతీ పాలకవర్గం.. జంగిల్ కటింగ్,గ్రావెలింగ్ వర్క్స్ పేరున.. తీర్మానం చేసి.. మూడు బిల్లులతో ఎంబీ రికార్డు చేసి.. రూ. 4.లక్షల 18వేలు ఎంచక్కా కాజేశారు.రైతులు స్వంత నిధులతో ఏర్పాటు చేసుకున్న రహదారిని.. తామే చేయించినట్టుగా గ్రామ పాలకవర్గం తీర్మానం చేయడం దానిని పంచాయతీ ఏఈ ఎంబి రికార్డు చేయడం విడ్డూరమే అని పలువురు ముక్కున వేలేసుకుని పక్కున నవ్వుతున్నారు.పితిరివాగు నుంచి కొమురరెడ్డి చెలక వరకు తేది: 28/03/2023,ఎంబీ నెంబర్ 221/%రూ%/19-20, 43వ పేజీ నెంబర్‌తో... రూ.1,30,810లు,కొమురరెడ్డి చెలక నుంచి పుచ్చాకాయల రామ్‌రెడ్డి చెలకవరకు తేదీ: 21/05/2023,ఎంబీ నెంబర్ 230/%రూ%/19-20,44వ పేజీ నెంబర్‌తో.. రూ.1,74,587లు,అదేశిధంగా పుచ్చకాయల రామ్‌రెడ్డి చెలక నుంచి క్వారీ వరకు తేది: 21/05/2023,ఎంబీ నెంబర్: 230/19-20, 43వ పేజీ నెంబర్‌తో రూ. 1,13,042లు.. మొత్తం: 4లక్షల 18వేల 439 రూపాయల పంచాయతీ నిధులను మింగారు.తిల పాపం తల పిరికెడు అన్నట్లుగా అధికారుల నిర్వాకం చూస్తుంటే లేనిది ఉన్నట్లుగా ఉన్నది లేనట్లుగా సృష్టించడం వీరికే పరిపాటుగా మారిందని పలువురు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.నిబంధనల ప్రకారం ఒక ఎంబీ రికార్డు చేయాలంటే.. ఏఈ అప్రూవ్ ఉండాలి.స్వయాన ఏఈ వర్క్ జరుగుతున్న ప్రదేశానికి వెళ్లి.. మెజర్మెంట్స్ చెక్ చేసి.. పని జరిగిందా లేదా పరిశీలించిన పిదప ఎంబీ రికార్డు చేయాల్సి ఉంటుంది.కానీ.. ఇక్కడ అదేమి పట్టనట్టుగా.. ఏఈ ఎంబీ రికార్డు ఏవిధంగా ఎంట్రీ చేశారనేది అనుమానాలకు తావిస్తోంది.పాలకవర్గం ఏఈకి మామూళ్లు ఇవ్వడం మూలాంగానే.. రికార్డ్ చేశారనే ఆరోపణలు మిన్నంటుతున్నాయి.దోచిన ఈ రూ.4లక్షల నగదులో.. ఏఈ వాటా కూడా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.గతంలో పలువురు రైతులు ఘటనపై

తాము చేసుకున్న పనికి అడ్డంగా,అక్రమంగా గ్రామ పంచాయతీ నిధులకు కన్నం వేశారని,ప్రభుత్వ నిధులను గత గ్రామపంచాయతీ పాలకవర్గం,పంచాయతీ కార్యదర్శి కాజేశారని,తాము ఏర్పాటు చేసుకున్న రహాదారికి ఏ ప్రజాప్రతినిధి యొక్క సహాయసహకారాలు లేవని, పంచాయతీ పాత్ర ఏమాత్రం లేదని చెప్పేసి ఆయా వ్యవసాయ భూములు రైతులు చెప్తున్నారు. దోచుకున్న దోపిడి సొమ్ముపై.. కేసముద్రం ఎంపీడీఓకు గతంలో రైతులు ఫిర్యాదు చేశారు.గ్రామపంచాయతీ నిధులను కాజేసిన కేటుగాళ్లను గుర్తించి.. విచారణ చేసి తక్షణమే నగదును రికవరీ చేయాలని ఫిర్యాదులో వెల్లడించారు.మరి రైతుల ఫిర్యాదుతో విచారణ చేపట్టాల్సిన అధికారులు.. నేటికి అడుగు ముందుపడటం లేదు.అదేంటని ఆరా తీస్తే.. డొంకతిరుగుడు సమాధానాలు చెప్తున్నారు.అటు గత పాలకవర్గన్ని ప్రశ్నిస్తే.. దాటవేస్తూ ఉన్నారు.గ్రామానికి ఇటీవల కాలంలో వచ్చిన కార్యదర్శిని అడిగితే.. నా పరిధిలో జరగలేదని చెప్తున్న పరిస్థితి.మరి దొంగలు ఎవరు.. దర్యాప్తు ఎప్పుడు అనేది ఇంతవరకు తెలియ రాలేదు.ఎవరికి వారు.. పంచాయతీ నిధులకు కన్నం వేసి.. ఇవాళ మండల స్థాయి అధికారులు,విచారణ చేయాల్సిన అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.జిల్లా స్థాయి అధికారులు కూడా చూసి చూడనట్టుగా ఉంటున్నారని తెలుస్తోంది.ఇప్పటికైనా మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కలుగజేసుకొని.. తప్పుడు తీర్మానం చేసినందుకు పాలకవర్గం మీద,పాలుపంచుకొన్న గత పంచాయతీ కార్యదర్శి మీద,చేయని పనిని చేసినట్టు చూపించి.. ఎంబీ రికార్డు చేసిన ఏఈ మీద శాఖపరమైన చర్యలు తీసుకోవాలని,వీరి నుంచి దోచుకున్న పంచాయితీ నగదును రికవరీ చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.మరి అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందే మరి...

బిజెపి ఓటమితోనే రాజ్యాంగ పరిరక్షణ

రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న పార్టీలను ఓడించాలి

ముల్కనూరు లో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

పాల్గొన్న తెలంగాణా పౌర జే ఏ సి నాయకులు

హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్):
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ఆదివారం రోజు తెలంగాణ పౌర జేఏసీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు.దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం,భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం కోసం దేశ ప్రజలు పోరాటం చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసి నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగాన్ని మారుస్తామన్న బిజెపి,మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందామని,10 సంవత్సరాల బిజెపి ప్రభుత్వ వైఫల్యాలను ఫ్లెక్సీ పై ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వల్ల భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందని అన్నారు. బిజెపి ప్రభుత్వం నిరంకుశ విధానాలను అవలంబిస్తూ మత ప్రాతిపదికన, రాచరిక పాలన కొనసాగిస్తుందన్నారు. రాజ్యాంగ సంస్థలైన సిబిఐ, ఈడి,ఐటి,ఈసీ, లను వారి విధులకు ఆటంకం కలిగిస్తూ స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటుందన్నారు.భారతదేశంలో ఏకస్వామ్య, మతోన్మాద పాలనను కొనసాగించుటకు భారత రాజ్యాంగం అడ్డుగా ఉందని, రాజ్యాంగాన్ని మారుస్తామని బిజెపి నాయకులు బహిరంగంగానే ప్రకటిస్తున్నారని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ప్రత్యామ్నాయంగా ఆర్ఎస్ఎస్ విధానాలను తీసుకొచ్చేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. దేశంలోని ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు, ప్రజలు, దీనిని ఖండించాలన్నారు. భారత రాజ్యాంగం ద్వారానే దేశంలోని ప్రజలు స్వేచ్ఛ, సమానత్వంతో జీవిస్తున్నారన్నారు. మణిపూర్ రాష్ట్రంలో నలుగురు మహిళలపై అత్యాచారం చేసి చంపేశారని, దేశంలోని మహిళలకు, ప్రజలకు రక్షణలేదన్నారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, అనగారిన వర్గాలపై నిత్యం ఏదో ఒకచోట దాడులు జరుగుతున్నాయన్నారు. భారతదేశ పరిపాలనకు భారత రాజ్యాంగమే మూలమని తెలిపారు. గత పది సంవత్సరాలలో బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసిందన్నారు. నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చి వాటిని వ్యతిరేకించిన 750 మంది రైతులను చంపేశారన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ రూపంలో విరాళాలు సేకరించడం చట్ట విరుద్ధమని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన వాటిని పట్టించుకోకుండా బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టు ఆదేశాలను విస్మరిస్తుందన్నారు. దేశంలో మతం పేరుతో విద్వేషాలు సృష్టిస్తూ, దేవుడి పేరుతో ఓట్లను రాబట్టుకోవాలని బిజెపి చూస్తుందన్నారు. ప్రజాస్వామన్ని,భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో డాక్టర్ బాబాసాహెబ్ రాజ్యాంగంలో రూపొందించిన ఓటు హక్కు ద్వారా బిజెపిని ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి, జేఏసీ కోఆర్డినేటర్స్ డ్యాగల సారయ్య, ప్రొఫెసర్ వీరన్న నాయక్, మేకల వీరన్న యాదవ్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,డాక్టర్ ఎదులపురం తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, భీమదేవరపల్లి మండల అంబేద్కర్ సంఘం కన్వీనర్ బొల్లంపల్లి రాజు, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్, కాంగ్రెస్ నాయకులు గజ్జల రమేష్, ఆదరి రవీందర్, అశోక్ ముఖర్జీ, మంగ రామచంద్రం, దళిత సంఘ నాయకులు పొన్నాల ఫ్రాన్సిస్, మాడుగుల జ్యోతి, తాళ్లపల్లి ఆశీర్వాదం, తాళ్లపల్లి అశోక్, తాండ్ర రాజ కొంరయ్య, మేక స్వామి, తాడూరు చిరంజీవి, గడిపే బిక్షపతి, అంబాల రాజు, కొమ్ముల రవీందర్,చిట్టంపల్లి రమేష్, నాగిళ్ల సారయ్య, ఎర్ర కార్తీక్, సుంచు రమేష్, మాడుగుల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కోట మైసమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన

- పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్ :
అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాజేంద్రనగర్ బుద్వేల్ కోట మైసమ్మ దేవాలయం లో అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. తెల్లవారుజామున నుంచి రేవల్లే రాజు శర్మ పంతులతోపాటు వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర గౌడ సంఘం కోశాధికారి హరిచరణ్ గౌడ్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అంతకుముందు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం అమ్మవారికి స్థానిక ప్రాంతాలకు చెందిన మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను అందంగా తీర్చిదిద్ది ఊరేగింపుగా తీసుకువచ్చారు. అమ్మవారికి బోనాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు మరికొంతమంది స్థానిక ప్రాంతాలకు చెందిన మహిళలు ఒడిబియ్యం అమ్మవారికి సమర్పించారు. ఈ పూజా కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ దాస్ గౌడ్, స్వర్గీయ ఇంద్రారెడ్డి ట్రస్ట్ చైర్మన్ కార్తీక్ రెడ్డి, దేవాలయ కమిటీ ప్రతినిధులు దాస్ గౌడ్,పెంటయ్య గౌడ్, నందం గౌడ్,సత్యనారాయణ గౌడ్, నరసింహా గౌడ్, వినాయక గౌడ్, పెండ్యాల శ్రీధర్ తో పాటు ఇతర కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

మాటమీద నిలకడ లేని కాంగ్రెస్...

ఆరు గ్యారంటీలను అమలు చేయని వాళ్లు ఓట్లు అడుగుతారు..?
టికెట్ వస్తేనే ప్రజలకు ముఖం చూపెడదామనుకునే కరీంనగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి ఓటు వేసే పరిస్థితిలో జనం లేరు.
ఎంపీ టికెట్,రాజకీయాలే ముఖ్యం అనుకునే కాంగ్రెస్ అభ్యర్థికి గుణపాఠం చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు.

శంకరపట్నం/ కరీంనగర్/ఏప్రిల్ 21(అక్షర న్యూస్)
శంకరపట్నం కాంగ్రెస్ నాయకులు రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు.బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ అధ్యక్షతన నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల గుండెల్లో,మనసులో బిజెపి మోదీ, ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ మాత్రమే ఉన్నారని,మాటమీద నిలకడలేని,6 గ్యారంటీలతో ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని జనం విశ్వసించే పరిస్థితి లేదని,కరీంనగర్ ఎంపీ టికెట్ వస్తేనే ప్రజలకు ముఖం చూపెడతామని,లేకపోతే జనం మధ్యలోకి రానోళ్లకు ఓట్లు వేసే పరిస్థితి లేదని,కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారు. మండలంలోని కాంగ్రెస్ నాయకులు రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆయన విమర్శించారు.దేశంలో ఫిర్ ఏక్ బార్ మోడీ సర్కార్,ఫిర్ ఏక్ బార్ కరీంనగర్ ఎంపీ బండి సంజయే ఉండాలనే కృత నిశ్చయంతో పార్లమెంట్ ప్రజలు ఉన్నారని తెలిపారు. బిజెపి మోదీ ప్రభుత్వం పనితీరుపై ప్రజానీకం విశ్వాసం,నమ్మకంతో ఉన్నారని, అందుకే వరుసగా మూడోసారి కూడా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని వారు జోస్యం చెప్పారు.దేశ భవిష్యత్తు,అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం బిజెపి ఆలోచన చేస్తుందని ఆ దిశగానే మ్యానిఫెస్టో ను ప్రకటించిందన్నారు. ముఖ్యంగా గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక హామీలను ఇచ్చిందని,100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రగల్భాలు పలికి నేడు చేతులెత్తేసిందన్నారు . మహిళలకు ప్రతినెల రూ.2500, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రూ 15000 రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు రూ. 12000, వృద్ధులు ,వితంతువులు, బీడీ కార్మికులకు రూపాయలు నాలుగు వేలు,ఇల్లు లేని పేదలందరికీ ఐదు లక్షల ఆర్థిక సాయం లాంటివి,గ్యారంటీ హామీల్లో భాగంగా ఉన్నాయని , వీటన్నింటినీ అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంద న్నారు. 6గ్యారెంటీ ల పేరుతో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయకుండా అక్కడి ప్రజలను మోసం చేసిందని, అదే 6గ్యారెంటీ హామీల పేరుతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇక్కడి ప్రజలను కూడా మోసం చేసిందన్నారు. తెలంగాణ,కర్ణాటక పేరు చెప్పి పాంచ్ న్యాయ్ పేరుతో దేశ ప్రజలందరినీ మోసం చేయడానికి కాంగ్రెస్ సిద్ధమైందని ఆయన విమర్శించారు.రాష్ట్రంలో బి ఆర్ ఎస్ అవుట్ డేటెడ్,ఎక్స్పైరీ పార్టీ అని,ఆ పార్టీకి జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటేస్తే దండగ అనే భావన ప్రజల్లో ఉందన్నారు.ఎంపీగా బండి సంజయ్ చేసినా అభివృద్ధి పనులు కేశవపట్నం నుండి చల్లూరు వరకు రోడ్డు నిర్మాణమునకు 25 కోట్లు, తాడికల్ నుండి గంగిపల్లి వరకు రోడ్డు నిర్మాణమునకు 13.5 కోట్లు, %వీ+చీ=జు+రూ% ద్వారా సుమారు 10 కోట్లు,ఎంపీ లాడ్స్ ద్వారా కేశవపట్నం గ్రామానికి 25 లక్షలు, లింగాపూర్ గ్రామానికి 30 లక్షలు, కొత్తగట్టు గ్రామానికి 10 లక్షలు, కలువల ప్రాజెక్టు మరమ్మత్తులకు 10 లక్షలు,ముత్తారం అంబేద్కర్ భవన నిర్మాణాలకు 3 లక్షలు మంజూరి చేయగా ఇవి కాకుండా కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా మండలంలో రైతు వేదికలు, డంపింగ్ యార్డులు,నర్సరీల నిర్మాణం,స్మశాన వాటికలు వంటి పనులు చేపట్టడమే కాకుండా బండి సంజయ్ తన సొంత నిధుల నుండి నియోజకవర్గానికి ఒక అంబులెన్స్ కొనుగోలు చేసి ఉచితంగా ప్రజలకు సేవ చేసినారు.అలాగే కరోనా సమయంలో ఉచిత ఆక్సిజన్ కిట్లను వందల సంఖ్యలో నిరుపేదల కొరకు పంపిణీ చేశారు. అలాగే ముఖ్యంగా జగిత్యాల నుండి వరంగల్ వరకు రోడ్డు నాలుగు వరుసల దారి నిర్మాణం నిమిత్తం బండి సంజయ్ కుమార్ గారి చొరవతో 2160 కోట్ల రూపాయలు నిధులు మంజూరవ్వగా త్వరితగతిన పనులు కొనసాగడం జరుగుతుంది.మేము రాముని పెరు చెప్పి ఓట్లు అడుగుతం మీరు బాబార్ పెరు చెప్పి ఓట్లు అడగండి ఇప్పటికైన కాంగ్రెస్ నాయకులు చిల్లర మాటలు మాట్లాడ వద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాయకులు దాసరపు నరేందర్ కొయ్యడ అశోక్,బిజిలి సారయ్య, పెసరి అర్జున్,రాసమల్ల శ్రీనివాస్,కాంతాల రాజిరెడ్డి,పల్లే శివారెడ్డి,బొజ్జ సాయి కుమార్, వి.రాజేందర్, గొల్లిపెల్లి శ్రీనివాస్ గోపి కుమారస్వామి,చెరుకు శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐఏఎస్ ర్యాంక్ సాధించిన ప్రణయ్ కుమార్ నేటి యువతకు ఆదర్శం

జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరంన్యూస్) ఏప్రిల్21:
నిరుపేద కుటుంబంలో జన్మించి ఉన్నతమైన చదువులు చదివి సివిల్స్ లో 554 ర్యాంక్ సాధించిన కొయ్యడ ప్రణయ్ కుమార్ నేటి విద్యార్థులకు, యువతకు ఆదర్శమని ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్, ఇంచార్జి మాట్ల వెంకటస్వామి, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాల ప్రకాష్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్ అన్నారు. ఐఏఎస్ సాధించిన ప్రణయ్ కుమార్ ని వారి నివాసంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన ప్రణయ్ కుమార్ దేశ అత్యున్నత సర్వీస్ లో ఒకటైన ఐఏఎస్ కు ఎంపిక కావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈకార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు కొయ్యడ మల్లేష్, పొన్నాల వినోద్ కుమార్, వేముల జగదీష్, గిరిమల చంద్రమౌళి, మచ్చ అబ్బయ్య, కొయ్యడ భాస్కర్, రంగు శ్రీనివాస్, పేంతల సందీప్, కొయ్యడ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరిఖనిలో జరిగిన ఐఎన్టీయూసీ మహాసభల్లో పాల్గొన్న జాతీయ నేత సంజీవరెడ్డి

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గలిపించండి



జ్యోతి నగర్ ఏప్రిల్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ గోదావరిఖని బృందావన్ గార్డెన్ లో ఐ ఎన్ టి యు సి మహాసభ ఆదివారం ఘనంగా జరిగింది ఈ సభకు ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు జి సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఎమ్మెల్యేలు మక్కాన్సింగ్ వివేక్ వినోద్ ప్రేమ్సాగర్ రావు అట్లూరు లక్ష్మణ్ కుమార్ విజయ రామారావు హాజరయ్యారు.మంత్రి శ్రీధర్ బాబు గారు మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గంలో, కార్మికుల సమస్యలు తెలుసుకోగలిగిన, వాటిని తీర్చగలిగిన నాయకుడు కావాలని, పార్లమెంట్ అభ్యర్థిగా చదువుకున్న తెలివైన , పారిశ్రామి వేతగా నిలదొబ్బుకున్న , 70 సంవత్సరాలు శ్రామికుల కోసం కష్టపడిన కాక గారి మనవడు, గడ్డం వంశీకృష్ణ గారిని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా ఎన్నుకున్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల కోసం, అనేక అద్భుతమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది, సింగరేణి కార్మికులకు అనుకోకుండా ఏదైనా ప్రమాదంలో జరగడానికి జరిగితే ఆ కుటుంబాలకు కోటి రూపాయలు ఇన్సూరెన్స్ వచ్చేలాగా, చర్యలు తీసుకుంటున్నారు అని చెప్పారు, సింగరేణి కార్మికులకు గొంతుగా , సెంటర్లో పోరాడే దమ్ము మన గడ్డం వంశీకృష్ణ కి ఉందని చెప్పారు, నియోజకవర్గాలు ఇప్పటికే పర్యటించిన గడ్డం శ్రీకృష్ణ కి, కార్మికుల సమస్యలు, ఆయా ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులు బాగా గమనించారని, వాటన్నిటికీ పరిష్కారం తీసుకొచ్చే దిశగా , ఆయన ప్రణాళికలు ఉంటాయని కావున ప్రజలంతా పెద్దపల్లి నియోజకవర్గం పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ని భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా, పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల్ని, సింగరేణి కార్మికులని, కాంగ్రెస్ కార్యకర్తలని కోరారు.

జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి పెద్దపల్లి నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గారి గురించి మాట్లాడుతూ, యువకుడు ఉత్సాహవంతుడు, తెలివైన అభ్యర్థి మనకు దొరకడం చాలా అదృష్టం అని చెప్పారు, కార్మిక సంఘాలన్నీ , కార్మికుల సంక్షేమం కోసం కార్మికులను ఆర్థికంగా బలపరిచే విధంగా ఉండాలని కోరారు, సింగరేణిలో కార్మికుల కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టించే విధంగా, ప్రణాళిక ఉన్నాయని చెప్పారు, స్టేట్ లోను, సెంట్రల్ లోను కాంగ్రెస్ గెలిస్తే, అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా జరుగుతాయని, అందుచేత పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , టిఆర్ఎస్ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన, సింగరేణి ప్రైవేటీకరణ చేసేందుకు చూసిందని, దానిని పది సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటూ, సింగరేణి కాపాడుకుంటూ వచ్చిందని చెప్పారు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో, అండర్ గ్రౌండ్ మైన్స్ , కొత్త ఉద్యోగాలు తీసుకొచ్చే ప్రయత్నంలో ఉన్నామని చెప్పారు, కాక గడ్డం వెంకట్ స్వామి 450 కోట్ల రుణాలు తీసుకొచ్చారని చెప్పారు, సింగరేణి కార్మికులు బొగ్గు తీసి దేశానికే వెలుగునిస్తున్నారని , ఆ వెలుగును కాపాడుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని చెప్పారు, సింగరేణి కార్మికుల తరపున, తెలంగాణ రాష్ట్రం తరపున, సెంటర్లో బలంగా నిలబడి పోరాడడానికి, పెద్దపల్లి నియోజకవర్గ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ , సిద్ధంగా ఉన్నారని, ఆయనని భారీ మెజార్టీతో గెలిపించే బాధ్యత, మన అందరి మీద ఉందని అన్నారు.

ఈ కార్యక్రమానికి హాజరైన, ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ, ఇన్కమ్ టాక్స్ ఎగ్జామ్స్ చేస్తే కార్మికులకు ఎంత ఉపయోగపడుతుందని, కార్మికులంతా భావిస్తున్నారని, తప్పకుండా కార్మికులకు సంక్షేమం కోసం, అది జరిగేలా కృషి చేస్తామని చెప్పారు, కాంట్రాక్టు ఉద్యోగస్తులకు జీతాల పెంచే అవసరం ఉందని, పార్లమెంటు ఎన్నికైన అనంతరం పంచాయతీ దిశగా కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు, సింగరేణి కార్మికులకు సొంతింటి కల నెరవేర్చేబాధ్యత కూడా తమకు ఉందని చెప్పారు, పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ భారీ మెజార్టీతో గెలిపించాలని, గడ్డం వంశీకృష్ణ తప్పకుండా పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేసే వ్యక్తిని చెప్పారు. ఈ సమావేశంలో ఐఎన్టీయూసీ నాయకులు బాబర్ సలీం పాషా నర్సింహారెడ్డి ధర్మపురి పూసాల తిరుపతి శంకర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ రాజిరెడ్డి పాత పల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

టెట్ పరీక్ష కేంద్రాలను కుదించడం సరైంది కాదు

–బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవిగౌడ్

రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్)

టెట్ పరీక్ష కేంద్రాలను కుదించడం సరైంది కాదని విద్యార్థులకు పారదర్శకంగా టెట్ పరీక్షలు నిర్వహించి అన్ని జిల్లాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం త్వరలో రాష్ట్రంలో నిర్వహించనున్న టెట్ పరీక్ష కేంద్రాలను జిల్లాలు కుదించడం సరైంది కాదని అన్నారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని గొప్ప ఉద్దేశంతో గత ప్రభుత్వం ఆధ్వర్యంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి అప్పటి ముఖ్య మంత్రి కెసిఆర్ విద్యార్థుల పరీక్షల సమయంలో ఇబ్బంది పడకూడదని ప్రభుత్వ ఉద్యోగ అర్హత పరీక్షలతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువులు సాధించడంలో ఎంతో కీలకమైన టెట్ పరీక్షలు కూడా దాదాపు అన్ని జిల్లా కేంద్రాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆర్థిక మానసిక ఇబ్బందులు కలవకుండ వారి సమీప ప్రాంతాలలోనే పరీక్ష రాసుకునే వెసులుబాటు కల్పించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం కొన్ని జిల్లాలలోనే టెట్ పరీక్షా కేంద్రలను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా టెట్ పరీక్ష రాయబోయే విద్యార్థులకు కొన్ని కేంద్రాలలోనే పరీక్ష రాసుకునే వీలు కల్పించడం ఇది కచ్చితంగా విద్యార్థులను ఇబ్బంది పెట్టే చర్యాని దీనివల్ల ఎంతో మంది విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి వెళ్లలేక టెట్ పరీక్ష రాసే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉన్నదని అన్నారు. దీనివల్ల మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్య చేసుకునే అవకాశం ఉందని దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేసి రాబోయే డీఎస్సీ లో సాధ్యమైనంతవరకు అందరు విద్యార్థులు పాల్గొనే విధంగా బీఈడీ విద్యార్థులకు ఎంతో అవసరమైన టెట్ పరీక్షకు సాధ్యమైనంత వరకు ఎక్కువ మంది విద్యార్థులు హాజరయ్యేలా ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఎక్కువ టెట్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి టెట్ పరీక్షను పారదర్శకంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు కోడం వెంకటేష, దుమాల రవి, వసీం అక్రమ్, స్వామి, సమీ తదితరులు పాల్గొన్నారు.

మెకానిక్ నూతన ప్రెసిడెంట్ గా గట్టు శ్రీనివాసు నియమకం

శంకరపట్నం/కరీంనగర్/ ఏప్రిల్ 21(అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం కేశవపట్నం మెకానిక్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షుడిగా గట్టు శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్గా గడ్డి కిరణ్, కోశాధికారిగా నర్సింగోజు సురేష్,సభ్యులుగా ఎండి సాబీర్,ఆకుల రవీందర్,శ్రీను, ఎం.డి పాషా,అనిల్,సురేష్, సత్యనారాయణ,సతీష్,కుమార్, విష్ణు,యాకూబ్,అయాన్,శ్రీను, సంతోష్,రాము,సురేష్‌లను ఎన్నుకున్నారు.

కొత్తగూడెంలో రికార్డు బ్రేక్ ఉరుములు, ఈదురుగాలులతో వర్షం

భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /ఏప్రిల్.21/ అక్షరం న్యూస్ బీ ఎండ వేడి ఉక్కపోతతో గత పదిహేను రోజులనుంచి తీవ్ర ఇబ్బందులు పడుతున్న కొత్తగూడెం ప్రజానీకానికి ఆదివారం సాయంత్రం విపరీతమైన ఉరుములు ఈదురుగాలులతో పడిన వర్షం కొంత ఆహ్లాదాన్ని పంచిన , అలాంటి వర్షం వల్ల కొత్తగూడెం పట్టణ జనజీవనం అస్తవ్యస్తంగా మారింది .రికార్డు బ్రేక్ ఈదురుగాలులతో ఎక్కడి చెట్లు అక్కడ నేలకొరిగాయి. ఇక కరెంటు లేక కొత్తగూడెం పట్టణ చుట్టుపక్కల గ్రామాల్లో కుండపోత రాళ్ళవాన కురిసింది. ఇక విపరీతమైన ఉరుములు మెరుపులతో కురిసిన వర్షం కారణంగా ఎక్కువ మొత్తంలో చెట్లు నేలకొరగడంతో తెగ పడిన కరెంటు తీగలు ,కరెంటు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మల్లన్న సన్నిధిలో బషీర్ బాద్ ఎ సిపి కుటుంబ సభ్యులు.

ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్).

పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ని ఆదివారం బషీర్బాగ్ లో ఎసిపి గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ వెంకటేశ్వర్లు సతి సమేతంగా శ్రీ మల్లికార్జున స్వామి దర్శించుకొని స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఎసిపి వెంకటేశ్వర్లకు ఆలయ అధికారులు ఆలయానికి ఆహ్వానించి ప్రత్యేక దర్శనం చేయించి అభిషేకాలు అక్షరాలు నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదములు అందించారు అనంతరం ఏసీబీ కుటుంబ సభ్యులకు శాలువతో సన్మానం చేసి స్వామి వారి చిత్రపటాన్ని బహూకరించారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి ప్రధానార్చకులు డి వీరభద్రయ్య ఆలయ సిబ్బంది ఉన్నారు

జెన్కో కాలనీలోని మామిడి చెట్టు పై నుంచి పడి గౌస్ అనే ఉద్యోగి మృతి

భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఏప్రిల్.21/ అక్షరం న్యూస్బీ పాత పాల్వంచ లోని జన్కో కాలనీ సబ్ స్టేషన్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఎండి గౌస్ ఆదివారం ఉదయం గెస్ట్ హౌస్ నందు గల మామిడి చెట్టు కు కాసిన మామిడికాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి పడి మరణించారు. ఆదివారం సాయంత్రం కుటుంభ సభ్యులు అంతక్రియలు పూర్తి చేశారు.

విచ్చలవిడిగా మాంసం విక్రయాలు

–బందు పాటించని చికెన్ మటన్ షాప్ యజమానులు

రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్): జైన మత ప్రచారకుడు మహావీర్ జయంతి సందర్భంగా ఆదివారం రోజున మటన్, చికెన్ మొదలగు మాంసం అమ్మ వద్దని కేంద్ర జంతు సంక్షేమ బోర్డు సూచనతో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆదివారం రోజున మహా వీర్ జయంతి కావడంతో మాంసం ప్రియులకు ముక్క లేనిదే ముద్ద దిగదు దీనిని ఆసరాగా చేసుకుని సిరిసిల్ల పట్టణంలో కొంతమంది మటన్ చికెన్ షాప్ యజమానులు విచ్చలవిడిగా విక్రయించారు. సంబంధిత ప్రభుత్వ అధికారులు వారు ఇచ్చే మామూళ్లకు కక్కుర్తి పడి చూసీచూడనట్టుగా వ్యవహరించారని ప్రజల ఆరోపించారు.

బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల సమ్మేళనం

– గర్శకుర్తి గ్రామం లోని కేబీఎన్ ఫంక్షన్ హాల్ లో సమ్మేళనం

చొప్పదండి/ కరీంనగర్, ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం బీసీ కులాల సమ్మేళనం బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో చొప్పదండి నియోజకవర్గం లోని గంగాదర మండలం గర్శకుర్తి గ్రామములోని కేబీఎన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం రోజున జరిగే సమావేశానికి కావున గంగాధర మండల పార్టీ నాయకులు,జిల్లా,మండల మోర్చాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు బిజెపి నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాల్సిందిగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దూలం కళ్యాణ్, బీజేపీ గంగాధర మండల ప్రధాన కార్యదర్శి రేండ్ల శ్రీనివాస్ లు తెలిపారు.

14 స్థానాల గెలుపే లక్ష్యంగా

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ
అంతా తానై నడిపిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి
ఒక్కో స్థానంలో మూడు దఫాలుగా పర్యటన
బహిరంగ సభలు, రోడ్డు షోలకు ప్రణాళికలు
మోదీ వైఫల్యాలపైనే ప్రధానంగా ప్రచారం
వంద రోజుల్లో అమలు చేసిన గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేడర్‌కు దిశా నిర్దేశం
మంత్రులు, ముఖ్య నేతలకు ఇన్‌చార్జి బాధ్యతలు

హైదరాబాద్, ఏప్రిల్ 21 ఎక్కడికక్కడ గ్రూపులు.. ముఖ్య నేతల కొట్లాటలు.. నాయకులకు, పార్టీ శ్రేణులకు మధ్య సమన్వయ లోపం.. ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహార శైలి... ఇదీ ఒకప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి. కానీ.. ఇప్పుడు ఆ పార్టీ తీరు పూర్తిగా మారిపోయింది. ప్రత్యర్థి పార్టీలకు దీటుగా వ్యూహ, ప్రతివ్యూహాలు రచించడం.. ఇప్పటిదాకా అమలు చేసిన పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం.. విపక్ష నేతల విమర్శలను తిప్పికొట్టడం.. ఇలా ఒకటీ, రెండు కాదు.. అన్ని అంశాల్లోనూ పైచేయి సాధిస్తోంది. ఆరు గ్యారెంటీల్లో చాలా పథకాలు అమలు చేస్తున్నామని, ఆగస్టు 15కల్లా రుణమాఫీ సైతం అమలు చేస్తామని ప్రకటించడం ద్వారా.. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని విస్మరించబోమన్న సంకేతాలు ఇస్తోంది. రాష్ట్రంలో 17లోక్ సభ స్థానాలు ఉండగా.. కనీసం 14 చోట్ల గెలుపే లక్ష్యంగా ప్రచార పర్వంలో కాంగ్రెస్ దూసుకుపోతోంది. ఇండియా కూటమి అధికారంలోకి రావాలన్నా, రాష్ట్రంలో ప్రభుత్వం సుస్థిరంగా కొనసాగాలన్నా.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించాలని ఆ పార్టీ భావిస్తోంది. ఈ మేరకు రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలను సవాల్‌గా తీసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి.. అన్నీ తాన్నై వ్యూహాలు రచిస్తున్నారు. దీనికి తోడు ఎవరెలా పని చేస్తున్నారన్న దానిపై అధిష్ఠానం ఓ కన్నేసి ఉంచడంతో.. తమకు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించిన నియోజకవర్గాల్లో పూర్తిగా దృష్టి పెడుతున్నారు. ఖమ్మం, నల్లగొండ, మహబూబాబాద్ వంటి స్థానాల్లో గెలుస్తామని పూర్తి భరోసా ఉన్నా.. ఏ స్థానాన్నీ తేలికగా తీసుకోకూడదని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తోంది. గట్టి పోటీ ఉన్న నియోజకవర్గాల్లో ఎలాంటి కార్యాచరణ అమలు చేస్తామో.. ఈ స్థానాల్లోనూ అంతే కష్టపడి పని చేయాలని కేడర్‌కు దిశానిర్దేశం చేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ పోటీ నామమాత్రమేనన్న అంచనాకు వచ్చిన కాంగ్రెస్ నేతలు.. మెజారిటీ స్థానాల్లో బీజేపీతోనే ముఖాముఖి పోటీ ఉంటుందని భావిస్తున్నారు. ఇటీవల పార్టీ అభ్యర్థులు, నియోజకవర్గ ఇన్‌చార్జిలతో భేటీ అయిన ఏఐసీసీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సైతం.. బీఆర్ఎస్ పని అయిపోయిందని, బీజేపీనే టార్గెట్ చేయాలని సూచించారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సహా పార్టీ నాయకులందరూ బీజేపీనే టార్గెట్ చేసుకుని విమర్శలు పెంచారు. బీఆర్ఎసపై విమర్శలు చేస్తున్నా.. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఆ పార్టీకి ఉనికి ఉండదన్న తరహాలోనే మాట్లాడుతున్నారు. ఆ పార్టీని ప్రధాన ప్రత్యర్థిగా పరిగణనలోకి తీసుకోవట్లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని బీఆర్ఎస్ నాయకత్వం ప్రకటించిన ప్రతి సారీ.. ఆ పార్టీ ఎమ్మెల్యేనో, ముఖ్య నేతో తమ పార్టీలో కనిపించేలా చర్యలు తీసుకుంటోంది.

మోదీ వైఫల్యాలే అస్త్రాలుగా

రాష్ట్రంలో వంద రోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేసిన తీరును వివరించడమే కాకుండా... హామీల అమల్లో మోదీ ప్రభుత్వ వైఫల్యాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే కార్యాచరణను కాంగ్రెస్ అమలు చేస్తోంది. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలని చెప్పిన మోదీ.. పదేళ్లలో ఇచ్చింది 7.21 లక్షల ఉద్యోగాలేనని, ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా పేదల ఖాతాల్లో రూ.15 లక్షలు జమ కాలేదని.. తన ప్రసంగాల్లో సీఎం రేవంత్ గుర్తు చేస్తున్నారు. ముఖ్యంగా విభజన చట్టంలో యూపీఏ ప్రభుత్వం పొందుపరిచిన హామీలనూ అమలు చేయని వైనాన్ని ప్రజలకు వివరిస్తున్నారు. అదే సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం వంద రోజుల్లో ఐదు గ్యారెంటీలను అమలు చేసిందని, కేంద్రంలోనూ అధికారం ఇస్తే పాంచ్ న్యాయ్ గ్యారెంటీలనూ అమలు చేస్తుందని చెబుతున్నారు. ఇక, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీపై ఉన్న గందరగోళానికి తెరదించుతూ ఆగస్టు 15 కల్లా రుణమాఫీ అమలు పూచీ తనదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన ప్రకటన చేశారు.

అంతా తానై రేవంత్ ప్రచారం

రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల కార్యాచరణను అంతా తానై నడిపిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి.. అభ్యర్థుల తరపున ప్రచారాన్నీ తన భుజస్కంధాలపైనే వేసుకున్నారు. రాష్ట్రంలోని 17 నియోజకవర్గాల్లోనూ సభలు, కార్నర్ మీటింగ్‌లు, రోడ్‌షోలకు హాజరయ్యేలా ప్రణాళికలు రచించారు. ఒక్కో నియోజకవర్గంలో కనీసం 3 కార్యక్రమాలు ఉండేలా ప్లాన్ చేశారు. ఇప్పటికే మహబూబ్‌నగర్, మహబూబాబాద్, మెదక్, భువనగిరి అభ్యర్థుల తరపున ఒక దఫా సభల్లో పాల్గొన్నారు. అలాగే, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీతో ప్రచారం చేయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ మేరకు మే నెల మొదటి వారంలో నల్లగొండ, భువనగిరిలో ప్రియాంక రోడ్‌షో ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

టీసీఎస్ ఇన్ఫీలకు భారీ లాస్..

టాప్-10 సంస్థల్లో ఏడింటి ఎంక్యాప్ రూ.1.40 లక్షల కోట్లు హరీ..!

హైదరాబాద్,ఏప్రిల్21((అక్షరంన్యూస్)

టాప్-10 సంస్థల్లో ఏడింటి ఎంక్యాప్ రూ.1.40 లక్షల కోట్లు హరీ..! %ఱజూ - ×అటశీంఎం% ఎ గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,40,478.38 కోట్లు హరించుకుపోయింది.

గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,40,478.38 కోట్లు హరించుకుపోయింది. వాటిలో దేశీయ ఐటీ దిగ్గజాలు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్ అత్యధికంగా నష్టపోయాయి. గతవారం బీఎస్ఈ బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్ 1,156.57 పాయింట్లు (1.55 శాతం) నష్టపోయింది. శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్లకు సెలవు. టీసీఎస్, ఇన్ఫోసిస్‌లతోపాటు ఐసీఐసీఐ బ్యాంక్, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ నష్టపోయాయి. మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ పెరిగింది.

బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల్లోని టాప్-10 సంస్థల్లో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.62,538.64 కోట్లు కోల్పోయి రూ.13,84,804.91 కోట్లకు చేరుకున్నది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.30,488.12 కోట్లు కోల్పోయి రూ.5,85,936.45 కోట్ల వద్ద స్థిర పడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధి అంచనాలు మార్కెట్ వర్గాల అంచనాలను అందుకోకపోవడంతో శుక్రవారం ఇన్ఫోసిస్ షేర్ సుమారు ఒకశాతం నష్టపోయింది. ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.26,423.74 కోట్లు కోల్పోయి రూ.7,49,023.89 కోట్లకు చేరుకున్నది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.14,234.76 కోట్లు నష్టపోయి రూ.6,70,059.86 కోటల వద్ద స్థిర పడింది.

ఐటీసీ ఎం-క్యాప్ రూ.6,616.9 నష్టపోయి రూ.5,30,350.97 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.176.22 కోట్ల పతనంతో రూ.5,24,487.51 కోట్ల వద్ద ముగిసింది.

మరోవైపు, భారతీ ఎయిర్‌టెల్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.37,797.09 కోట్ల లబ్ధితో రూ.7,30,658.36 కోట్ల వద్ద నిలిచింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.9,420.17 కోట్లు లాభ పడి రూ.11,63,314.93 కోట్లకు చేరుకున్నది. రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,397.82 కోట్లు పెరిగి రూ.19,90,195.52 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ.1,201.75 వృద్ధి చెంది రూ.6,15,453.90 కోట్ల వద్ద నిలిచింది. గత వారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో నిలిచింది. తర్వాతీ స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఎస్బీఐ, ఎల్ఐసీ, ఇన్ఫోసిస్, ఐటీసీ, హెచ్‌యూఎల్ నిలిచాయి.

మధ్యప్రాచ్యంలో సంక్షోభం.. ఎఫ్‌పీఐల అమ్మకాల ఒత్తిళ్లు..

ఐటీ.. ఎఫ్ఎంసీజీపైనే భారం..

హైదరాబాద్,ఏప్రిల్21(అక్షరంన్యూస్)

మధ్యప్రాచ్యంలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య సంక్షోభం, గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికం ఆర్థిక ఫలితాలు పేలవంగా ఉండటంతో విదేశీ ఇన్వెస్టర్లు.. దేశీయ స్టాక్ మార్కెట్లలో ఇటీవల రూ.5,254 కోట్ల విలువైన షేర్లు విక్రయించారు.

ఇటీవల దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) రూ.5,254 కోట్ల విలువైన షేర్లు విక్రయించారని నేషనల్ సెక్యూరిటీ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్) గణాంకాలు చెబుతున్నాయి. ఇంతకుముందు ఫిబ్రవరి, మార్చి నెలల్లో గణనీయంగా దేశీయ స్టాక్స్ కొనుగోలు చేసిన ఇన్వెస్టర్లు అంతకుముందు జనవరిలో షేర్లు విక్రయించారు. మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు షేర్ల విక్రయానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రధానంగా ఐటీ, ఎఫ్ఎంసీజీ స్టాక్స్ విక్రయించగా, మరోవైపు ఆటో, టెలికం స్టాక్స్ కొనుగోలు చేశారు.

గత ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికంలో ఐటీ సంస్థల ఆర్థిక ఫలితాల్లో పేలవమైన ఫలితాలు రావడంతో విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల వైఖరిలో మార్పు వచ్చింది. అందుకే విదేశీ ఇన్వెస్టర్లు షేర్ల విక్రయానికి పాల్పడుతున్నారు. ఎఫ్ఎంసీజీ, కన్జూమర్ డ్యూరబుల్స్ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడికి గురైతే, ఆటో, క్యాపిటల్ గూడ్స్, టెలికం, ఫైనాన్సియల్ సర్వీసెస్, పవర్ స్టాక్స్‌కు విదేశీ ఇన్వెస్టర్ల నుంచి కొనుగోళ్ల మద్దతు లభించింది అని జియోజిత్ ఫైనాన్సియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటర్జిక్ వీకే విజయకుమార్ తెలిపారు.

భారత్ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా అభివృద్ధి సాధిస్తున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. 2023-24 ఆర్థిక సంవత్సరం అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికంలో దేశ జీడీపీ 8.4 శాతానికి పెరగడం ద్వారా ప్రపంచంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతున్నది. కేంద్ర ప్రభుత్వ స్థాయిలో రాజకీయ సుస్థిరత, నియంత్రణ స్థాయిలోకి ద్రవ్యోల్బణం, జీడీపీ వృద్ధిరేటు అంచనాలు తదితర పరిణామాలు భవిష్యత్‌లోనూ దేశ ఆర్థిక వృద్ధి కొనసాగుతుందని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు.

పంజాబ్ కింగ్స్‌పై గుజరాత్ గెలుపు..

3 వికెట్ల తేడాతో విజయం

హైదరాబాద్,ఏప్రిల్21(అక్షరంన్యూస్)

పంజాబ్ కింగ్స్‌పై గుజరాత్ టైటాన్స్ విజయం సాధించింది. 3 వికెట్ల తేడాతో గెలుపొందింది. పంజాబ్ ధీటైన బౌలింగ్‌తో కట్టడి చేసినప్పటికీ నిలకడగా ఆడుతూ గుజరాత్ బ్యాటర్లు లక్ష్యాన్ని చేరుకున్నారు. 5 బంతులు మిగిలి ఉండగానే టార్గెట్ చేధించారు.

143 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన గుజరాత్ బ్యాటర్లు లక్ష్యాన్ని చేరుకునేందుకు చాలానే ప్రయాస పడ్డారు. శుభ్‌మన్‌గిల్ (35), సాయి సుదర్శన్ (31) ఇద్దరూ ఫర్వాలేదనిపించారు. పంజాబ్ బౌలింగ్‌లో మిగిలిన బ్యాటర్లు అందరూ తేలిపోయారు. అయినప్పటికీ ఓవరాల్‌గా తలా కొంత స్కోర్ చేయడం జట్టుకు ప్లస్ అయ్యింది. ఇక చివరలో రాహుల్ తెవాటియా (31) విజృంభించడంతో 19.1 ఓవర్‌లోనే లక్ష్యాన్ని చేధించి.. పంజాబ్‌ను ఓడించారు.

తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ దూకుడుగా ఇన్నింగ్స్ మొదలుపెట్టింది. కానీ పవర్ ప్లే పూర్తయ్యేలోపే తొలి వికెట్‌ను కోల్పోయింది. అప్పట్నుంచి పంజాబ్‌కు కష్టాలు మొదలయ్యాయి. ఏడో ఓవర్‌లో చివరి బంతికి రొస్సోవ్ (9).. ఎనిమిదో ఓవర్‌లో ఐదో బంతికి కరన్ (20) ఔటయ్యారు. ఈ రెండు వికెట్ల విషయంలో పంజాబ్ రివ్యూకు వెళ్లినప్పటికీ పంజాబ్‌కు వ్యతిరేకంగానే ఫలితం వచ్చింది. వరుసగా రెండు వికెట్లను కోల్పోవడంతో పంజాబ్ పరుగుల వేటలో నెమ్మదించింది. గుజరాత్ బౌలర్లను తట్టుకోలేక నిలకడగా ఆడుతూ వచ్చింది. దీంతో పవర్‌ప్లే పూర్తయ్యే సరికి 56 పరుగులు చేసిన పంజాబ్.. 10 ఓవర్లకు 74 పరుగులు మాత్రమే చేసింది.

ఇక 11వ ఓవర్ నుంచి పంజాబ్ మళ్లీ వరుసగా వికెట్లను కోల్పోయింది. 11వ ఓవర్‌లో రెండో బంతికి లివింగ్‌స్టన్ (6) ఔటయ్యాడు. 12వ ఓవర్‌లో నాలుగో బంతికి జితేశ్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. 14వ ఓవర్‌లో ఆశుతోష్ (3) కూడా ఔటయ్యాడు. తొలి బంతికి రివ్యూ వెళ్లడంతో సానుకూల ఫలితం వచ్చింది. కానీ ఐదో బంతికి భారీ సిక్స్ కొట్టేందుకు యత్నించి క్యాచ్ ఔట్ అయ్యాడు. 16వ ఓవర్‌లో రెండో బంతికి శశాంక్ సింగ్ (8) కూడా ఔటయ్యాడు. 19వ ఓవర్‌లో చివరి బంతికి భారీ సిక్స్ కొట్టేందుకు ప్రయత్నించిన బ్రార్ (29) షారుక్‌ఖాన్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఇక చివరి ఓవర్‌లో హర్షల్ పటేల్ (0), భాటియా (14) వికెట్‌ను పంజాబ్ కోల్పోయింది. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లు ముగిసేసరికి 142 పరుగులు చేసి ఆలౌట్ అయ్యింది. గుజరాత్ బౌలర్లలో సాయి కిశోర్ నాలుగు వికెట్లు పడగొట్టాడు. నూర్ అహ్మద్, మోహిత్ శర్మ చెరో రెండు వికెట్లు తీయగా.. రషీద్ ఖాన్ ఒక వికెట్ తీశాడు.

143 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన గుజరాత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. నాలుగో ఓవర్‌లో నాలుగో బంతికి వృద్ధిమాన్ సాహా (13) ఔటయ్యాడు. 10వ ఓవర్‌లో మూడో బంతికి శుభ్‌మన్ గిల్ (35) ఔటయ్యాడు. రబాడా బౌలింగ్‌లో భారీ సిక్స్ కొట్టేందుకు యత్నించి లివింగ్‌స్టోన్‌కు క్యాచ్ ఇచ్చాడు. 11వ ఓవర్‌లో లివింగ్‌స్టోన్ వేసిన ఐదో బంతికి మిల్లర్ (4) బౌల్డ్ అయ్యాడు. 15వ ఓవర్‌లో మూడో బంతికి ఫోర్ బాదిన సాయి సుదర్శన్.. నాలుగో బంతికి బౌల్డ్ అయ్యాడు. ఆ వెంటనే 16వ ఓవర్‌లో హర్షల్ పటేల్ వేసిన రెండో బంతికి ఒమర్జాయ్ (13) క్యాచ్ ఔటయ్యాడు. దీంతో గుజరాత్ పరుగుల వేగం తగ్గింది. ఒక రకంగా కష్టాల్లోకి వెళ్లిపోయింది. కష్టకాలంలో క్రీజులోకి వచ్చిన రాహుల్ తెవాటియా (32) విజృంభించాడు. ఇక గుజరాత్ విజయం ఖాయమైందని అనుకుంటున్న తరుణంలో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. 19వ ఓవర్‌లో గుజరాత్ రెండు వికెట్లను కోల్పోయింది. 19వ ఓవర్‌లో మొదటి బంతికి షారుక్‌ఖాన్ (4), చివరి బంతికి రషీద్‌ఖాన్ (3) ఔటయ్యారు. అయినప్పటికీ తెవాటియా నిలకడగా ఆడి టార్గెట్‌ను చేధించాడు. పంజాబ్ బౌలర్లలో హర్షల్ పటేల్ మూడు వికెట్లు, లివింగ్‌స్టోన్ రెండు వికెట్లు పడగొట్టారు. అర్ష్‌దీప్, శామ్ కరన్ చెరో వికెట్ తీశారు.

రోయింగ్‌లో భారత్‌కు తొలి బెర్తు

హైదరాబాద్,ఏప్రిల్21((అక్షరంన్యూస్)

రోయింగ్ క్రీడలో భారత్ తరఫున ఒలింపిక్స్‌లో దేశానికి తొలి బెర్తు దక్కింది.

చుంగ్జు: రోయింగ్ క్రీడలో భారత్ తరఫున ఒలింపిక్స్‌లో దేశానికి తొలి బెర్తు దక్కింది. దక్షిణ కొరియాలోని చుంగ్జు వేదికగా జరుగుతున్న 2024 వరల్డ్ ఆసియన్ అండ్ ఒషియానియన్ ఒలింపిక్ క్వాలిఫికేషన్‌లో భాగంగా భారత ఆర్మీకి చెందిన 25 ఏండ్ల బాల్రాజు పన్వర్.. 2000 మీటర్ల పురుషుల సింగిల్స్ ఈవెంట్‌లో భారత్‌కు బెర్తును ఖాయం చేశాడు.ఈ పోటీలలో భాగంగా 7 నిమిషాల 1.27 సెకన్లలోనే లక్ష్యాన్ని పూర్తిచేసిన అతడు మూడో స్థానంలో నిలవడంతో ఒలింపిక్ కోటాను దక్కించుకున్నాడు.

ఒక్క అడుగు!

- టైటిల్ రేసుకు అత్యంత సమీపానికి గుకేశ్
- సోలోగా ఆధిక్యం

హైదరాబాద్,ఏప్రిల్21(అక్షరంన్యూస్)

ప్రతిష్టాత్మక క్యాండిడేట్స్ చెస్ టోర్నీలో టైటిల్ రేసుకు భారత యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ అత్యంత సమీపానికి వచ్చాడు. కీలకమైన 13వ రౌండ్‌లో గుకేశ్.. ఫ్రాన్స్‌కు చెందిన పిరౌజా అలీరెజాను ఓడించి 8.5 పాయింట్లతో టోర్నీలో సోలోగా అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. టొరంటో: ప్రతిష్టాత్మక క్యాండిడేట్స్ చెస్ టోర్నీలో టైటిల్ రేసుకు భారత యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ అత్యంత సమీపానికి వచ్చాడు. కీలకమైన 13వ రౌండ్‌లో గుకేశ్.. ఫ్రాన్స్‌కు చెందిన పిరౌజా అలీరెజాను ఓడించి 8.5 పాయింట్లతో టోర్నీలో సోలోగా అగ్రస్థానాన్ని దక్కించుకున్నాడు. 47 ఎత్తుల్లో ప్రత్యర్థిని చిత్తు చేసిన గుకేశ్.. చివరి రౌండ్‌లో హికారు నకమురాతో తలపడనున్నాడు. 8 పాయింట్లతో ఇయాన్ నెపొనియాచి, నకామురాలు సంయుక్తంగా రెండో స్థానంలో కొనసాగుతున్నారు.

ఈ ఇద్దరి మధ్య 13వ రౌండ్ జరిగిన మ్యాచ్ డ్రాగా ముగియడం, నకామురాపై విజయంతో గుకేశ్ మొదటి స్థానానికి ఎగబాకాడు. ఈ గెలుపుతో 17 ఏండ్ల భారత కుర్రాడు.. చివరి రౌండ్ మ్యాచ్‌లో గెలిచినా, డ్రా చేసుకున్నా ప్రపంచ చాంపియన్‌షిప్‌లో చైనాకు చెందిన డింగ్ లిరెన్‌తో పోటీ పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇప్పటికే టైటిల్ రేసు నుంచి తప్పుకున్న ప్రజ్ఞానంద.. ఫాబియానో చేతిలో ఓడగా నిజత్ అబసోవ్‌తో గేమ్‌ను విదిత్ డ్రా చేసుకున్నాడు. మహిళల కేటగిరీలో భాగంగా అన్నా ముజిచుక్‌తో గేమ్‌ను కోనేరు హంపి డ్రా చేసుకోగా వైశాలి.. టింగ్జి లి (చైనా)ను ఓడించింది.

నిరాశపరిచిన భారత రెజ్లర్లు

గ్రీకో రోమన్‌లో దక్కని బెర్తు

హైదరాబాద్,ఏప్రిల్21((అక్షరంన్యూస్)

ఒలింపిక్స్ బెర్తులు నిర్ణయించే ఆసియా ఒలింపిక్స్ క్వాలిఫయర్స్‌లో భారత అమ్మాయిలు అదరగొట్టినా అబ్బాయిలు మాత్రం నిరాశపరిచారు.

బిష్కెక్: ఒలింపిక్స్ బెర్తులు నిర్ణయించే ఆసియా ఒలింపిక్స్ క్వాలిఫయర్స్‌లో భారత అమ్మాయిలు అదరగొట్టినా అబ్బాయిలు మాత్రం నిరాశపరిచారు. గ్రీకో రోమన్ విభాగంలో ఒక్కరంటే ఒక్కరు కూడా సెమీస్‌కు చేరుకోలేదు. ఈ కేటగిరీలో భారత్ నుంచి పోటీపడ్డ వికాస్, సునీల్, నితేశ్, నవీన్‌లు క్వార్టర్స్ కూడా దాటలేదు. 87 కిలోల విభాగంలో సునిల్.. అర్హత రౌండ్‌లో 5-1 తేడాతో జపాన్ రెజ్లర్ సోహ్ సకాబెను ఓడించినా క్వార్టర్స్‌లో చేతులెత్తేశాడు.

మళ్లీ సెలక్షన్స్?

బిష్కెక్‌లో భారత పురుష రెజ్లర్ల ప్రదర్శనలతో నిరాశచెందిన భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) మళ్లీ కొత్తగా సెలక్షన్ ట్రయల్స్‌ను నిర్వహించేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. బిష్కెక్‌లో మనోళ్లు బెర్తులు దక్కించుకునేందుకు విఫలమైన 14 కేటగిరీలలో సెలక్షన్స్ నిర్వహించి మే 9 నుంచి టర్కీ వేదికగా జరగాల్సి ఉన్న వరల్డ్ క్వాలిఫయర్స్‌కు పంపేందుకు సిద్ధమవుతున్నట్టు సమచారం. ఒలింపిక్స్‌లో బెర్తులు దక్కించుకునేందుకు రెజ్లర్లకు వరల్డ్ క్వాలిపయర్సే చివరి అవకాశం.

యంగ్ లుక్‌లో బిగ్‌బి.. అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చిన కల్కి టీమ్!

హైదరాబాద్,ఏప్రిల్21అక్షరంన్యూస్)

ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూ స్తున్న కల్కి 2892 ఏడీ సినిమా నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో బిగ్‌బి అమితాబ్ బచ్చన్ పాత్రను పరిచయం చేస్తూ ఒక టీజర్‌ను వదిలింది. ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న కల్కి 2892 ఏడీ సినిమా నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాలో బిగ్‌బి అమితాబ్ బచ్చన్ పాత్రను పరిచయం చేస్తూ ఒక టీజర్‌ను వదిలింది. ఐపీఎల్ (%ఱూ%)మ్యాచ్ సందర్భంగా స్టార్ స్పోర్ట్స్ ఛానల్‌లో ఈ టీజర్‌ను ప్రసారం చేసింది. అందులో యంగ్‌లుక్‌లో అమితాబ్ (%ూఎఱ్ఖుఎఫ్ర ఝుఎఫ్రఎఫ్ఝుఅ%) కనిపించడం ఫ్యాన్స్‌ను సర్‌ప్రైజ్ చేసింది. ఈ టీజర్‌లో ముసుగుతో ధ్యానం చేస్తున్న అమితాబ్ బచ్చన్ దగ్గరకు వచ్చిన ఓ బాలుడు.. నువ్వు చనిపోవా? నువ్వు దేవుడివా.. అసలు నువ్వు ఎవరు అని అడుగుతాడు. అప్పుడు తన ముసుగును తొలిగించిన అమితాబ్.. ద్రోణాచార్యుడి (%ణతీశీఱుఎఫ్ర్ఝుతీఝు%) కుమారుడు అశ్వత్థామ (%ూంఫ్ఝుఖ్ఫ్ఝుఖు%)ను అని తన గురించి పరిచయం చేసుకుంటాడు. ఈ సమయంలో ఫ్లాష్‌బ్యాక్‌కు సంబంధించి కొన్ని విజువల్స్‌ను చూపించారు. అందులో అమితాబ్ బచ్చన్ యంగ్ లుక్ కూడా ఉండటం అందర్నీ సర్‌ప్రైజ్ చేసింది. టెక్నాలజీ సాయంతో అమితాబ్‌ను యంగ్‌గా చూపించినట్లు తెలుస్తోంది. కాగా, కల్కి సినిమాలో అమితాబ్ బచ్చన్ పాత్ర శివుడిని పోలి ఉంటుందని కొంతకాలంగా ప్రచారం జరుగుతుంది. దీనికి తగ్గట్టుగానే ఈ టీజర్‌లో అమితాబ్‌కు మూడో కన్ను ఉన్నట్లుగా చూపించడం గమనార్హం. మొత్తమ్మీద ఈ విజువల్స్ సినిమాపై మరింత ఆసక్తి రేకెత్తించేలా ఉన్నాయి.

భిన్న మనస్తత్వాల ప్రయాణం

హైదరాబాద్,ఏప్రిల్21అక్షరంన్యూస్)

అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ప్రధాన పాత్రలుగా రూపొందిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి'. శివ పాలడుగు దర్శకుడు. హర్ష గారపాటి, రంగారావు గారపాటి నిర్మాతలు. ఈ చిత్రం టీజర్‌ని శనివారం విడుదల చేశారు.

అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ప్రధాన పాత్రలుగా రూపొందిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి'. శివ పాలడుగు దర్శకుడు. హర్ష గారపాటి, రంగారావు గారపాటి నిర్మాతలు. ఈ చిత్రం టీజర్‌ని శనివారం విడుదల చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ ఈవెంట్‌కి దర్శకుడు అజయ్ భూపతి అతిథిగా హాజరై యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు అందించారు. ఇది సినిమాగా అనిపించే జీవితమని, కథే ఇందులో హీరో అని, తాము పాత్రలం మాత్రమేనని అజయ్‌ఘోష్ అన్నారు. మధ్యతరగతి కుటుంబాలకు కనెక్టయ్యే సినిమా ఇదని, భిన్న మనస్తత్వాలున్న ఇద్దరి ప్రయాణమే ఈ సినిమా కథ అని చాందినీ చౌదరి చెప్పారు. సహకరించిన నిర్మాతలకు దర్శకుడు శివ పాలడుగు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా నిర్మాతతో పాటు, యూనిట్ సభ్యులందరూ మాట్లాడారు.

కాంతార 2లో మోహన్‌లాల్?

హైదరాబాద్,ఏప్రిల్21(అక్షరంన్యూస్)

కేజీఎఫ్' తర్వాత కన్నడ సినిమా ఖ్యాతిని మరింత పెంచిన సినిమా 'కాంతార'. ఏమాత్రం అంచనాలు లేకుండా విడుదలైన ఈ చిత్రం దేశవ్యాప్తంగా సంచలన విజయాన్ని నమోదు చేసింది.

'కేజీఎఫ్' తర్వాత కన్నడ సినిమా ఖ్యాతిని మరింత పెంచిన సినిమా 'కాంతార'. ఏమాత్రం అంచనాలు లేకుండా విడుదలైన ఈ చిత్రం దేశవ్యాప్తంగా సంచలన విజయాన్ని నమోదు చేసింది. ఈ సినిమా దర్శకుడు, హీరో, నిర్మాత అయిన రిషబ్‌శెట్టి ప్రస్తుతం 'కాంతార 2' తీసే పనిలో ఉన్నారు. ఇది 'కాంతార'కు సీక్వెల్ కాదు.. ప్రీక్వెల్. 'కాంతార'కు ముందు జరిగిన కథ అనమాట. అత్యంత ప్రతిష్టాత్మకంగా రిషబ్‌శెట్టి తెరకెక్కించనున్న ఈ చిత్రంలో కొందరు స్టార్లు కూడా భాగం కానున్నట్టు తెలుస్తున్నది. వీరిలో బలంగా వినిపిస్తున్న పేరు మోహన్‌లాల్. ఇటీవలే మోహన్‌లాల్‌ని రిషబ్ కలిశారు. ఆ ఫొటోను రిషబ్ షోషల్ మీడియాలో షేర్ చేయడంతో 'కాంతార 2'లో మోహన్‌లాల్ చేస్తున్నారన్న అనుమానాలకు బలం చేకూరినట్టయ్యింది. అలాగే.. ఇంకొందరు స్టార్ హీరోలు కూడా ఇందులో నటించనున్నారట. ఇది 'కాంతార'కు ముందు జరిగిన కథ కావడంచేత, కథ డిమాండ్ మేరకు గుర్రపు స్వారీతో పాటు కొన్ని యుద్ధవిద్యల్లో కూడా రిషబ్‌శెట్టి శిక్షణ తీసుకున్నారు. తన సొంత గ్రామంలో ఓ పెద్ద సెట్ వేసి, నాలుగు షెడ్యూల్స్‌లో ఈ సినిమాను రిషబ్ పూర్తి చేస్తారని సమాచారం. ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా ఓ కొలుక్కి వచ్చాయట.

అందరికీ కనెక్టయ్యే సినిమా 'శబరి'

హైదరాబాద్,ఏప్రిల్21(అక్షరంన్యూస్)

సినిమాకు ఎమోషన్సే ప్రాణం. కథకీ, కథలోని ఎమోషన్స్‌కీ ఆడియన్ కనెక్టయితే.. ఆ విజయాన్ని ఎవరూ ఆపలేరు. ఈ కథకు ఉన్న బలం కూడా అదే. ఇది తల్లీకూతుళ్ల కథ. ఎంత బాగా చెబితే, అంతబాగా కనెక్టయ్యే పాయింట్. 'సినిమాకు ఎమోషన్సే ప్రాణం. కథకీ, కథలోని ఎమోషన్స్‌కీ ఆడియన్ కనెక్టయితే.. ఆ విజయాన్ని ఎవరూ ఆపలేరు. ఈ కథకు ఉన్న బలం కూడా అదే. ఇది తల్లీకూతుళ్ల కథ. ఎంత బాగా చెబితే, అంతబాగా కనెక్టయ్యే పాయింట్.' అన్నారు నిర్మాత మహేంద్రనాథ్ కూండ్ల. ఆయన నిర్మించిన చిత్రం 'శబరి'. వరలక్ష్మీ శరత్‌కుమార్ టైటిల్‌రోల్ చేశారు. అనిల్ కాట్జ్ దర్శకుడు. తెలుగుతోపాటు హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో మే 3న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా మీడియాతో ముచ్చటించారు మహేంద్రనాథ్. 'నిర్మాత గురించి ఆలోచించే గొప్ప సంస్కారం ఉన్న వరలక్ష్మీ శరత్‌కుమార్ నా తొలి చిత్ర కథానాయిక కావడం ఆనందంగా ఉంది. ఈ కథను నాకంటే ముందు ఆమే ఓకే చేశారు. ఆమె అభిరుచిపై నాకున్న నమ్మకం నన్ను నిర్మాతను చేసింది' అని చెప్పారు మహేంద్రనాథ్. అమెరికాలో ఉద్యోగంలో చేరిన వారానికే వ్యాపారం మొదలుపెట్టాననీ, సినిమా చేయాలి అనుకున్నప్పుడు 5 భాషల్లో చేద్దామంటే ఓకే చెప్పాననీ, రిస్క్ తీసుకోకపోతే లైఫ్‌లో ఎదగలేమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇందులో కథలో భాగంగానే ఎమోషన్సూ యాక్షన్ సీక్వెన్సూ ఉంటాయని, వరలక్ష్మీ ఎంతో కష్టపడి నటించారని ఆయన చెప్పారు. వరుణ్‌సందేశ్ హీరోగా తన రెండో సినిమా, బిగ్‌బాస్ అమర్‌దీప్, సురేఖవాణి కుమార్తె సుప్రీత జంటగా తన మూడో సినిమా ఉంటాయని మహేంద్రనాథ్ తెలిపారు.

నింద.. కాంద్రకోట మిస్టరీ

హైదరాబాద్,ఏప్రిల్21(అక్షరంన్యూస్)

వరుణ్‌సందేశ్ నటించిన కాన్సెప్ట్ ఓరియెంటెడ్ చిత్రం 'నింద'. 'కాంద్రకోట మిస్టరీ' ఉపశీర్షిక. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ చిత్రాన్ని రాజేశ్ జగన్నాథం స్వీయ దర్శకత్వంలో నిర్మించారు.

వరుణ్‌సందేశ్ నటించిన కాన్సెప్ట్ ఓరియెంటెడ్ చిత్రం 'నింద'. 'కాంద్రకోట మిస్టరీ' ఉపశీర్షిక. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ చిత్రాన్ని రాజేశ్ జగన్నాథం స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. కథ, కథనం కూడా ఆయనే. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ని ఆదివారం మేకర్స్ విడుదల చేశారు. ఓ ఊరి వాతావరణం.. అక్కడ అలముకున్న చీకటి.. గుడిసె.. కత్తి పట్టుకున్న ఓ వ్యక్తి.. దుర్మార్గులను అంతం చేసేందుకు ఖడ్గంతో సిద్ధంగా ఉన్న న్యాయదేవత విగ్రహం.. ఇవన్నీ ఈ పోస్టర్‌లో కనిపిస్తున్నాయి. ఏదో కథ చెబుతున్నట్టుగా ఈ పోస్టర్ ఉందని పోస్టర్ చూసిన పలువురు సినీ ప్రముఖులు అభిప్రాయం వ్యక్తం చేశారు. త్వరలో విడుదల కానున్న ఈ చిత్రంలో ఆనీ కథానాయిక. తనికెళ్ల భరణి, ఛత్రపతి శేఖర్ ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: రమీజ్ నవీత్, సంగీతం: సంతు ఓంకార్.

జెర్సీ మారినా రాత మారలె!

- ఒక్క పరుగు తేడాతో ఓడిన బెంగళూరు
- ఉత్కంఠ పోరులో కోల్‌కతాదే పైచేయి
- రస్సెల్ ఆల్‌రౌండ్ షో

హైదరాబాద్,ఏప్రిల్21((అక్షరంన్యూస్)

ప్రతి ఏడాది ఐపీఎల్ సీజన్ ఒక మ్యాచ్‌లో ఆకుపచ్చ జెర్సీ ధరించి మ్యాచ్ ఆడే రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)కు 2024లో కూడా కలిసిరాలేదు. ఇప్పటికే ఈ సీజన్‌లో వరుస ఓటములతో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానాన నిలిచిన ఆర్సీబీ.. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో మ్యాచ్‌లోనూ ఒక్క పరుగు తేడాతో ఓడి తమ అపజయాల పరంపరను కొనసాగించింది. ప్రతి ఏడాది ఐపీఎల్ సీజన్ ఒక మ్యాచ్‌లో ఆకుపచ్చ జెర్సీ ధరించి మ్యాచ్ ఆడే రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)కు 2024లో కూడా కలిసిరాలేదు. ఇప్పటికే ఈ సీజన్‌లో వరుస ఓటములతో పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానాన నిలిచిన ఆర్సీబీ.. ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్‌తో మ్యాచ్‌లోనూ ఒక్క పరుగు తేడాతో ఓడి తమ అపజయాల పరంపరను కొనసాగించింది. బంతి బంతికీ ఆధిక్యం చేతులు మారుతూ వచ్చిన ఉత్కంఠ పోరులో కోల్‌కతా.. 222 పరుగులు చేసినా గెలుపు కోసం చివరి బంతిదాకా వేచి చూడాల్సి వచ్చింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ సమిష్టిగా రాణించిన కేకేఆర్ ఐదో విజయాన్ని దక్కించుకోగా ఆర్సీబీ ఏడో ఓటమితో ప్లేఆఫ్స్ రేసు నుంచి దాదాపుగా నిష్క్రమించినట్టే!

కోల్‌కతా: ఐపీఎల్-17లో వరుస పరాభవాలతో నిరాశపరుస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఖాతాలో ఏడో (వరుసగా ఆరు) ఓటమి. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన ఉత్కంఠ పోరులో ఒక్క పరుగు తేడాతో ఆర్సీబీ ఓటమిపాలైంది. కోల్‌కతా నిర్దేశించిన 223 పరుగుల ఛేదనలో విల్ జాక్స్ (32 బంతుల్లో 55, 4 ఫోర్లు, 5 సిక్సర్లు), రజత్ పాటిదార్ (23 బంతుల్లో 52, 3 ఫోర్లు, 5 సిక్సర్లు), దినేశ్ కార్తీక్ (18 బంతుల్లో 25, 3 ఫోర్లు, 1 సిక్స్) పోరాటానికి తోడు ఆఖర్లో కర్ణ్ శర్మ (7 బంతుల్లో 20, 3 సిక్సర్లు) మెరుపులు మెరిపించినా ఆ జట్టు 20 ఓవర్లలో 221 పరుగుల వద్దే ఆగిపోయింది. అంతకుముందు టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా.. 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (36 బంతుల్లో 50, 7 ఫోర్లు, 1 సిక్స్), ఫిల్ సాల్ట్ (14 బంతుల్లో 48, 7 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించారు. బ్యాట్‌తో (20 బంతుల్లో 27 నాటౌట్, 4 ఫోర్లు) పాటు బంతి (3/25)తోనూ మెరిసిన ఆండ్రీ రస్సెల్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

దంచుడు మంత్రం

భారీ ఛేదనలో ఆర్సీబీ బ్యాటర్లు ఆది నుంచే దంచుడు మంత్రాన్ని పఠించారు. కోహ్లీ (7 బంతుల్లో 18, 1 ఫోర్, 2 సిక్సర్లు) తొలి ఓవర్‌లోనే 4, 6తో బాదుడుకు గేట్లు ఎత్తేశాడు. కానీ హర్షిత్ రాణా 2వ ఓవర్లో వివాదాస్పద నిర్ణయంతో పెవిలియన్ చేరాడు. నడుము కంటే ఎక్కువ ఎత్తులో వచ్చిన బంతిని ఆడబోయి హర్షిత్‌కే క్యాచ్ ఇచ్చాడు. డుప్లెసిస్ (7) విఫలమైనా జాక్స్, పాటిదార్‌లు కేకేఆర్ బౌలర్లను ఆటాడుకున్నారు. స్టార్క్ 4వ ఓవర్లో జాక్స్.. మూడు సిక్సర్లు, ఓ ఫోర్‌తో చెలరేగితే సుయాశ్ శర్మ పదో ఓవర్లో పాటిదార్ 4, 6, 6, 4తో రెచ్చిపోయాడు. 29 బంతుల్లో జాక్స్ అర్ధ సెంచరీ పూర్తికాగా పాటిదార్ 21 బంతుల్లోనే దానిని పూర్తిచేశాడు. వీళ్లిద్దరి దూకుడుతో ఆర్సీబీ 11 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి 137 పరుగులు చేసింది.

12 బంతుల వ్యవధిలో 4 వికెట్లు

అనిశ్చితికి మారుపేరైన ఆర్సీబీ మరోసారి తడబాటుకు గురైంది. 2 ఓవర్ల వ్యవధిలో ఆ జట్టు నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. రస్సెల్ వేసిన 12వ ఓవర్లో మొదటి బంతికి జాక్స్.. రఘువంశీకి క్యాచ్ ఇవ్వగా నాలుగో బంతికి పాటిదార్.. రాణా చేతికి చిక్కాడు. సునీల్ నరైన్.. గ్రీన్ (6), లోమ్రర్ (4)ను బుట్టలో వేసుకున్నాడు. ప్రభుదేశాయ్ (18 బంతుల్లో 24, 3 ఫోర్లు)తో కలిసి కార్తీక్ పోరాడటంతో ఆర్సీబీ విజయానికి దగ్గరగా వచ్చింది. 19వ ఓవ ర్లో కార్తీక్‌ను ఔట్ చేసి రస్సెల్ మరోసారి బెంగళూరును దెబ్బకొట్టాడు.

నరైన్ అరుదైన ఘనత

ఈ మ్యాచ్‌లో రెండు వికెట్లు తీయడం ద్వారా సునీల్ నరైన్ అరుదైన ఘనత సాధించాడు. ఐపీఎల్‌లో ఒక ఫ్రాంచైజీ తరఫున ఆడుతూ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఈ విండీస్ వీరుడు రికార్డులకెక్కాడు. కేకేఆర్‌కు 169 మ్యాచ్‌లలో నరైన్.. 172 వికెట్లు పడగొట్టాడు. గతంలో ఈ రికార్డు ముంబై ఇండియన్స్ (ఎంఐ) తరఫున ఆడిన లంక దిగ్గజ పేసర్ లసిత్ మలింగ పేరిట ఉండేది. మలింగ.. ఎంఐ తరఫున 170 వికెట్లు తీశాడు. బుమ్రా (ముంబై %-% 158), భువనేశ్వర్ (ఎస్‌ఆర్‌హెచ్-158) తదుపరి స్థానాల్లో నిలిచారు.

ఆఖరి ఓవర్లో హైడ్రామా

కార్తీక్ ఔట్ అవడంతో ఆర్సీబీ కథ ముగిసిందని అనుకున్నా స్టార్క్ వేసిన చివరి ఓవర్లో కర్ణ్ శర్మ.. తొలి నాలుగు బంతుల్లో 3 సిక్సర్లు కొట్టి మళ్లీ ఆ జట్టును పోటీలోకి తెచ్చాడు. దీంతో ఆర్సీబీ విజయానికి 2 బంతుల్లో 3 పరుగులు అవసరమవడంతో అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. కానీ దురదృష్టం ఆర్సీబీని మరోసారి వెంటాడింది. ఐదో బంతికి కర్ణ్.. స్టార్క్‌కే రిటర్న్ క్యాచ్ ఇవ్వగా ఆఖరి బంతికి ఫెర్గూసన్ రెండో పరుగు కోసం యత్నించి రనౌట్ అవడంతో కోల్‌కతా ఊపిరి పీల్చుకుంది. ఆర్సీబీకి మరోసారి గుండె పగిలింది.

మెరిసిన సాల్ట్, అయ్యర్, రమణ్‌దీప్

మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా బ్యాటర్లు ఆర్సీబీ బౌలర్లపై దాడికి దిగారు. ఈ సీజన్‌లో జోరుమీదున్న నరైన్ (10), రఘువంశీల (3)లు విఫలమైనా ఓపెనర్ ఫిల్ సాల్ట్ మాత్రం తనదైన రీతిలో చెలరేగాడు. సిరాజ్ తొలి ఓవర్లోనే 6,4 తో పరుగుల ఖాతా తెరిచిన అతడు ఫెర్గూసన్‌కు నాలుగో ఓవర్లో చుక్కలు చూపించాడు. 6, 4, 4, 6, 4, 4 తో అతడి విధ్వంసం పతాకస్థాయికి చేరింది. సాల్ట్‌ను సిరాజ్ ఔట్ చేసినా మిడిల్ ఓవర్స్‌లో శ్రేయస్ అయ్యర్ పరిస్థితులకు తగ్గట్టుగా బ్యాటింగ్ చేశాడు. రింకూ సింగ్ (16 బంతుల్లో 24, 2 ఫోర్లు, 1 సిక్స్) ఉన్నంతసేపు మెరుపులు మెరిపించాడు. అయ్యర్ నిష్క్రమించడంతో రమణ్‌దీప్ సింగ్ క్రీజులోకి వచ్చాడు. అతడు సిరాజ్ 19వ ఓవర్లో 6, 6, 4 బాదడంతో కేకేఆర్ స్కోరు 200 దాటింది. ఆఖరి ఓవర్లో రస్సెల్ రెండు, రమణ్‌దీప్ ఓ బౌండరీతో కేకేఆర్ మరోసారి భారీ స్కోరు సాధించింది.

1 ఒక్క పరుగు తేడాతో మ్యాచ్ గెలవడం ఐపీఎల్‌లో కేకేఆర్‌కు ఇదే ప్రథమం. ఒక్క పరుగు తేడాతో ఓడటం ఆర్సీబీకి తొలిసారి.

సంక్షిప్త స్కోర్లు

కోల్‌కతా : 20 ఓవర్లలో 222/6 (శ్రేయస్ 50, సాల్ట్ 48, గ్రీన్ 35/2, దయాల్ 2/56),

బెంగళూరు : 20 ఓవర్లలో 221 ఆలౌట్ (జాక్స్ 55, రజత్ 52, రస్సెల్ 3/25, రాణా 2/33)

ఎన్నికల తర్వాత యాదగిరిగుట్టగా మార్చుకుందాం : సీఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్21((అక్షరంన్యూస్)
లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా భువనగిరిలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అంటే.. తెలంగాణ సాయుధ పోరాట యోధులు గుర్తుకువస్తారని చెప్పారు. ఇక్కడ నుంచి గెలిచిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్లమెంట్‌లో తెలంగాణ వాదం వినిపించి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని చెప్పారు. తెలంగాణ కోసం తన మంత్రి పదవిని వదులుకున్నారని, కోమటిరెడ్డి బ్రదర్స్ పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సేవలో నిమగ్నమయ్యారని సీఎం రేవంత్ గుర్తు చేశారు. నాతో పాటు ముఖ్యమంత్రిగా అర్హత ఉన్న వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని రేవంత్ రెడ్డి అన్నారు. నేను గతంలో ఎలా ఉన్నానో.. ఇప్పుడు సీఎం అయ్యాక కూడా అలానే ఉన్నానని చెప్పారు.

చామల కిరణ్ ను 3లక్షల మెజారిటీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. చామల కిరణ్‌ను గెలిపిస్తే.. భువనగిరిని ట్రిపుల్ ఇంజన్‌లా అభివృద్ధి చేస్తారని చెప్పారు. చామల కిరణ్‌ను గెలిపిస్తే.. యదాద్రిని మళ్లీ యాదగిరిగుట్టగా మార్చుకుందామన్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సాక్షిగా మాట ఇస్తున్నా.. పంద్రాగస్టులోగా రూ.2 లక్షల రుణమాఫీ చేసే బాధ్యత నాది.. వచ్చే పంటకు రూ.500 బోనస్ అందించే బాధ్యత నాది అంటూ రేవంత్ భరోసా ఇచ్చారు.

రాష్ట్ర అవతరణను తప్పు పట్టిన బీజేపీ కి ఓట్లు అడిగే అర్హత లేదని చెప్పారు. నరేంద్రమోదీ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. బాబా సాహెబ్ అంబెడ్కర్ రాసిన రాజ్యాంగం స్వేచ్ఛగా అమలు కావాలి అంటే.. ఇండియా కూటమి అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు.రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చినప్పుడు సీఏఏ చట్టం తెచ్చినప్పుడు.. ఇలా ప్రతిసారి కేసీఆర్ మోడీకి మద్దతు ఇచ్చారని విమర్శించారు. 100 రోజులకే కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవాలి అనడం న్యాయమా కేసీఆర్? అంటూ సూటిగా ప్రశ్నించారు. ఉద్యోగ కల్పన అని నిరుద్యోగులను మోసం చేసి సొంత కుటుంబ సభ్యులకు మాత్రం అందరికి ఉద్యోగాలు ఇచ్చారని రేవంత్ మండిపడ్డారు. ఉద్యోగాల కల్పనలో భువనగిరి సెంటర్‌లో చర్చకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు.

మహిళలకు ఉచిత ప్రయాణ అవకాశం కల్పించామని, పేదలకు వైద్య సహాయం కోసం ఆరోగ్యశ్రీ పరిమితి పెంచామన్నారు. వంద రోజుల్లోనే ఐదు పథకాలు అమలు చేశామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మూసీని ప్రక్షాళన చేసి మూసీ మురికి నుంచి విముక్తి చేసే బాధ్యత నాదన్నారు. గంధమల్ల, బ్రాహ్మణ వెల్లం, ఎస్ఎల్బీసీ పూర్తి చేసే బాధ్యత నాదన్నారు.

డ్రైవర్ ఆత్మహత్యా యత్నంపై సజ్జనార్ స్పందన.. అలా ఎందుకు చేశాడో..

హైదరాబాద్,ఏప్రిల్21((అక్షరంన్యూస్)
ఆర్టీసీ డ్రైవర్‌కు లీవ్ ఇవ్వకుండా ఆర్టీసీ అధికారులు వేధించడం కారణంగానే ఆ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని వస్తున్న వార్తలపై టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. నల్లగొండ జిల్లా దేవరకొండ డిపోనకు చెందిన డ్రైవర్ శంకర్‌కు సెలవు మంజూరు చేయకుండా ఆర్టీసీ అధికారులు వేధించడం వల్లే ఆయన ఆత్మహత్యాయత్నం చేసుకున్నారని వస్తోన్న వార్తల్లో నిజం లేదని వెల్లడించారు.ఆ డ్రైవర్ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే ఈ నెల 18, 19 తేదీల్లో విధులకు గైర్హాజరు అయ్యారని. అయినా ఈ నెల 20న డ్యూటీని అధికారులు కేటాయించడం జరిగింది. మళ్లీ ఆదివారం సెలవు కావాలని డిపో అధికారులను డ్రైవర్ శంకర్ సంప్రదించగా.. వాళ్ళు లీవ్ పొజిషన్ చూసి సెలవు మంజూరు చేస్తామన్నారు. కానీ సెలవు ఇవ్వబోమని డ్రైవర్ కు ఏ అధికారి చెప్పలేదని క్లారిటీ ఇచ్చారు.ఆర్టీసీ అధికారులు తనకు సెలవు మంజూరు చేయడం లేదని, వేధిస్తున్నారని డ్రైవర్ శంకర్ ఆరోపిస్తూ.. పురుగుల మందు తాగుతున్ననంటూ శనివారం ఒక సెల్ఫీ వీడియో వాట్సాప్ గ్రూప్‌ల్లో చేశాడు. వెంటనే డిపో అధికారులు అక్కడికి వెళ్లి ఆయనను స్థానిక ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ ఎలాంటి పురుగుల మందు తాగలేదని వైద్యులు ధ్రువీకరించి.. అనంతరం డిశ్చార్జ్ చేశారు. ప్రస్తుతం డ్రైవర్ శంకర్ ఆయన ఇంట్లోనే సురక్షితంగా ఉన్నాడని సజ్జనార్ తెలిపారు.

డ్రైవర్ శంకర్ ఉద్దేశ్యపూర్వకంగానే ఈ ఘటనకు పాల్పడ్డారని సజ్జనార్ అన్నారు. గతంలోనూ సెలవుల విషయంలో అధికారులపై బెదిరింపులకు దిగారని తెలిపారు. తన లీవ్ రికార్డు బాగాలేదని%%% డ్రైవర్ శంకర్ గత మూడు నెలల్లో 10 సాధారణ లీవ్ లు, 20 సిక్ లీవ్ లు తీసుకున్నాడని సజ్జనార్ స్పష్టం చేశారు. సిబ్బందికి సెలవుల మంజూరు విషయంలో నిబంధనల ప్రకారమే టీఎస్ ఆర్టీసీ నడుచుకుంటోందన్నారు. లీవ్ పొజిషన్, కారణం తీవ్రతను బట్టి సిబ్బందికి సెలవులను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఉద్దేశ్యపూర్వకంగా, సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించే ఇలాంటి ఘటనలను టీఎస్ఆర్టీసీ ఏమాత్రం ఉపేక్షించదని%%%. ఇలాంటి ఘటనలపై పూర్తి స్థాయిలో విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని సజ్జనార్ తెలిపారు.

నమ్మకండి.. అనుమానించండి

- క్రెడిట్ బిల్లులో రాయితీ అంటూ ఫోన్లు
- వివరాలు తీసుకొని.. డబ్బులు స్వాహా
- కొత్త మోసానికి తెరలేపిన సైబర్ చీటర్స్

హైదరాబాద్,ఏప్రిల్21(అక్షరంన్యూస్)
'మేం క్రెడిట్ కార్డు కాల్‌సెంటర్ నుంచి మాట్లాడుతున్నాం.. మీ క్రెడిట్ కార్డుకు సర్వీస్ చార్జీలు.. బిల్లులో రాయితీ ఇస్తున్నాం.. ఈ అవకాశాన్ని వాడుకోండి.. నెలవారి బిల్లు తగ్గుతుంది.. మీరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలంటే ఈ కింద లింక్‌ను క్లిక్ చేసి, వివరాలను పొందుపరచండి'.. అంటూ కొత్త తరహా మోసాలకు తెరలేపుతున్నారు సైబర్‌నేరగాళ్లు. నెలవారీ బిల్లులో నిజంగానే తగ్గుతుందనే ఆశతో క్రెడిట్ కార్డుదారు నేరగాళ్లు సూచించిన లింక్‌ను క్లిక్ చేస్తూ.. మోసపోతున్నారు.

నకిలీ వెబ్‌సైట్..

సైబర్‌నేరగాళ్లు రోజుకో కొత్త తరహా పంథాతో ప్రజలను మోసం చేస్తున్నారు. ఈ మోసాల్లో ఒకటి క్రెడిట్ కార్డు రాయితీ. దీని కోసం నకిలీ వెబ్‌సైట్లను తయారు చేసి, ఆ లింక్‌లను బాధితులకు పంపిస్తున్నారు. వాటిపి క్లిక్ చేయగానే ఒక వైపు బ్యాంకు పేరు కూడా కనిపిస్తుంది. దీంతో, ఆ లింక్‌లోని మెసేజ్ నిజమేనని బాధితులు నమ్ముతున్నారు. 'ఆ లింక్ క్లిక్ చేసి మీ వివరాలు పొందుపర్చండి'.. అంటూ నేరగాళ్లు సూచిస్తున్నారు.

దీంతో బాధితులు క్రెడిట్‌కార్డు, సీవీవీల నంబర్లను కూడా అందిస్తున్నారు.

ఆ సమయంలో ఓటీపీ కూడా వస్తుంది. అయితే ఓటీపీ ఇచ్చే సమయంలో కొందరు అనుమానించి..మోసాన్ని గుర్తిస్తున్నారు. మరికొందరు మాత్రం ఓటీపీని కూడా చెప్పేస్తున్నారు. ఇలా ఓటీపీ చెబితే.. ఆ క్రెడిట్ కార్డు మొత్తం సైబర్‌నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతుంది. ఓటీపీ చెప్పే వరకు ఆ క్రెడిట్ కార్డు లిమిట్ ఎంత అనే విషయాన్ని కూడా తెలుసుకుంటున్నారు. మీకు ఈ నెల క్రెడిట్ కార్డు బిల్లు ఎంత వచ్చిందనే విషయాన్ని నేరుగా బాధితులను అడిగి తెలుసుకుంటున్నారు.

రూ.2 లక్షలు స్వాహా

నగరానికి చెందిన ఓ వ్యాపారికి క్రెడిట్ కార్డు నెలవారీ బిల్లులో తగ్గింపు ఇస్తున్నామంటూ ఫోన్ చేశారు. ఆయన వారి మాటలు నిజమని నమ్మాడు. వచ్చిన లింక్‌ను క్లిక్ చేయగానే ప్రైవేట్ బ్యాంకు పేరుతో ఒక వెబ్‌సైట్ పేజీ ఓపెన్ అయ్యింది. అందులో ఒక ఫామ్ ఇచ్చి, వివరాలు పొందుపరచాలంటూ.. నేరగాళ్లు సూచించారు. దీంతో బాధితుడు తన వద్ద ఉన్న క్రెడిట్‌కార్డు వివరాలను అందించాడు. ఓటీపీ కూడా చెప్పడంతో సైబర్‌నేరగాళ్లు రూ. 2.03 లక్షలు స్వాహా చేశారు.

ఆ రోజు వైన్ షాపులు బంద్..

ఉత్తర్వులు జారీ

హైదరాబాద్,ఏప్రిల్21అక్షరంన్యూస్)
హనుమాన్ జయంతి సందర్భంగా ఈ నెల 23వ తేదీన నగర వ్యాప్తంగా ఉన్న వైన్ షాపులు, బార్లు మూసేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హనుమాన్ జయంతిని హిందువులు ఎంతో ఘనంగా.. జరుపుకుంటారు. వీధి వీధినా ర్యాలీలు తీస్తూ.. హనుమ నామ జపం చేస్తుంటారు. ఈ క్రమంలో మద్యం దుకాణాలు తెరవకూడదని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నిబంధనలు ఉల్లంఘించి.. ఎవరైనా దుకాణాలు తెరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

హత్యా రాజకీయాలకు బీఆర్ఎస్ దూరం

- ఖమ్మం జిల్లా చరిత్రలో సుపారీ హత్యల సంస్కృతి లేదు
- బీఆర్ఎస్ అలా చేస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేదా?
- ప్రజలను పక్కదోవ పట్టించడానికే తప్పుడు కథనాలు

హామీలను నెరవేర్చని కాంగ్రెస్

- ముగ్గురు మంత్రులు ఉన్నా అభ్యర్థిని ఇంకా ప్రకటించలేదు
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ, ఎంపీ నామా, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

హైదరాబాద్,ఏప్రిల్21అక్షరంన్యూస్)
రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై హత్యాయత్నం చేయడానికి తాను ప్రయత్నం చేశానని, దానికోసం సుపారి ఇచ్చానని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తీవ్రం ఖండించారు.

ఖమ్మం, ఏప్రిల్ 21 : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుపై హత్యాయత్నం చేయడానికి తాను ప్రయత్నం చేశానని, దానికోసం సుపారి ఇచ్చానని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తీవ్రం ఖండించారు. ఆదివారం ఖమ్మం నగరంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి ఆయన మాట్లాడారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు ఈ విషయంలో ఎలాంటి విచారణనైనా చేసుకోవచ్చని అన్నారు. తప్పుడు కథనాలను పత్రికల్లో రాయిస్తూ, యూట్యూబ్ చానల్స్‌లో ప్రసారం చేస్తూ బీఆర్ఎస్ నాయకుల ప్రతిష్ఠకు భంగం కలిగించాలనుకోవడం దుర్మార్గపు చర్య అని అన్నారు. హత్యా రాజకీయాలను బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిఉంటే ఈరోజున కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేదా అని ప్రశ్నించారు. ఇప్పుడు మంత్రులుగా ఉన్న నాయకులు గతంలో బీఆర్ఎస్‌లో కూడా మంత్రులుగా, ఎంపీగా ఉన్నవారే కనుక వారు బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు హత్యా రాజకీయాలు ఉండేవా అన్నారు. అమలుకానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు వాటిని అమలు చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టించడానికే ఇలాంటి కథలను అల్లుతున్నారని అన్నారు. ఖమ్మంజిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేశామే తప్ప ఇటువంటి చర్యలకు ఎప్పుడు పాల్పడలేదన్నారు. నాలుగు నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, పార్లమెంట్ ఎన్నికల్లో నామాకు అనుకూలంగా సర్వేలు వస్తున్నాయని తెలిపారు.

హామీలు అమలుచేసేంత వరకూ వెంటాడి.. వేటాడుతాం: ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు

కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన హామీలను అమలుచేసేంత వరకూ ప్రభుత్వాన్ని వెంటాడి, వేటాడతామని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడతామని, పార్టీ కార్యకర్తలకు అన్నివిధాలా అండగా ఉండి, మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఎకడికి వెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ హత్య, దాడుల సంస్కృతిని ఖండించారు.

నెత్తురు కారకుండా రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్-రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

బీఆర్ఎస్ కార్యకర్త శ్రీనునాయక్‌ను కాంగ్రెస్ గుండాలు హత్య చేయడాన్ని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై భౌతికదాడులు జరుగుతున్నాయని, అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. మహానేత కేసీఆర్ నెత్తురు చిందకుండా తెలంగాణ మహోద్యమాన్ని శాంతియుత పద్ధతుల్లో నడిపించి రాష్ట్రాన్ని సాధించి ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చారని వివరించారు. హింసకు, హత్యా రాజకీయాలకు తమ పార్టీ బీఆర్ఎస్, అధినేత కేసీఆర్ పూర్తి వ్యతిరేకమని స్పష్టం చేశారు. నామా విజయం ఎప్పుడో ఖాయమైందని, భారీ మెజార్టీయే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

తప్పుడు కేసులు పెడుతున్న కాంగ్రెస్.. ఎమ్మెల్సీ తాతా మధు

అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలను చంపుతూ, తప్పుడు కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. నారాయణఖేడ్ జిల్లాలో బీఆర్ఎస్ కార్యకర్తను దారుణంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. పండితాపురం, పాలేరు లాంటి చోట్ల తప్పుడు కేసులు పెట్టి బీఆర్ఎస్ నాయకులను జైళ్లకు పంపుతున్నారని మండిపడ్డారు. నామా మొదటి విడత ప్రచారం ముగిసిందని, 6 నియోజకవర్గాల్లో ప్రచారం పూర్తికాగా రెండో విడత ప్రచారం 25వ తేదీ ప్రారంభమవుతుందన్నారు. ప్రజల నుంచి నామాకు సంపూర్ణ మద్దతు లభిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలం అయ్యారన్నారు. బీసీకి చెందిన డీసీసీబీ చైర్మన్‌ను పదవి నుంచి తొలగించారని అన్నారు. మాజీమంత్రి పువ్వాడపై చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో పగడాల నాగరాజు, డోకుపర్తి సుబ్బారావు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మెదక్ కంచుకోట

- పార్టీ ఆవిర్భావం నుంచి ఇక్కడ వరుస విజయాలు
- 2004 నుంచి 2019వరకు ఐదుసార్లు జయకేతనం
- డబుల్ హ్యాట్రిక్ దిశగా దూసుకుపోతున్న బీఆర్ఎస్
- గులాబీ అధినేత కేసీఆర్ మార్గదర్శనంలోమాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు సుడిగాలి పర్యటన
- ప్రచారంలో ప్రతిపక్షాల వైఫల్యాలను ఎండగడుతున్న వైనం

సిద్దిపేట, ఏప్రిల్ 21అక్షరంన్యూస్)

మెదక్ పార్లమెంట్ స్థానం బీఆర్ఎస్‌కు కంచుకోట. పార్టీ ప్రారంభించిన నాటి నుంచి వరుస విజయాలతో ఇక్కడ బీఆర్ఎస్ దూసుకుపోతోంది.ప్రత్యర్థి పార్టీలకు అందనంత దూరంగా బీఆర్ఎస్ ముందున్నది. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లా ఈపార్లమెంట్ పరిధిలోనే ఉన్నాయి. ప్రతిసారి ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గం కీలకంగా మారుతుంది. 2009 పార్లమెంట్ ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో వచ్చిన మెజార్టీ ఆధారంగానే ఆనాడు విజయశాంతి విజయం సాధించింది. దీంతో ప్రతి ఎన్నికల్లోనూ సిద్దిపేట మెజార్టీపైనే అందరి దృష్టి ఉంటుంది. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున సిద్దిపేట మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.

ఇక బీజేపీ నుంచి దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు, కాంగ్రెస్ నుంచి నీలం మధు పోటీ పడుతున్నారు. ప్రధానంగా బీఆర్ఎస్, బీజేపీ మధ్యనే పోరు నడుస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ మూడో స్థానంలోనే ఉంది అని చెప్పాలి. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు మెదక్ పార్లమెంట్ స్థానం పరిధిలోని ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు, పార్టీ కార్యకర్తలకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తూ తనదైన శైలిలో ప్రచారంలో ముందుకు వెళ్తున్నారు. ప్రతి మండల కేంద్రాల్లో పార్టీ సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్లు వేలేటి రోజాశర్మ, హేమలత తదితర ముఖ్యనాయకులు నిత్యం ప్రచారంలో ఉంటూ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తున్నారు.

బీఆర్ఎస్ పార్టీకి విజయాలను అందించిన గడ్డ

బీఆర్ఎస్ పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకు అనేక విజయాలను అందించింది మెతుకు గడ్డ. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 2014, 2018, 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ ఆధిక్యతను కనబర్చింది. 2004 నుంచి 2019 వరకు వరుసగా ఐదుసార్లు మెదక్ పార్లమెంట్ స్థానాన్ని గెలుచుకుంది. 2014,2019 ఎన్నికల్లో రెండు సార్లు జహీరాబాద్ పార్లమెంట్ నుంచి బీఆర్ఎస్ విజయం సాధించింది. ఇక ఉమ్మడి జిల్లాలో 10 శాసనసభ స్థానాలకు 2014లో 8 స్థానాలను బీఆర్ఎస్ గెలుచుకోగా, జహీరాబాద్, నారాయణఖేడ్ స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంది. నారాయణఖేడ్ ఎమ్మెల్యే అనారోగ్య కారణంతో మరణించగా అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. 2016లో జరిగిన ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డి గెలుపొందారు. దీంతో 10కి 9చోట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. 2018 ఎన్నికల ఫలితాల్లో 10 శాసనసభ స్థానాలకు 9 చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఒక్క సంగారెడ్డిలో మాత్రమే కాంగ్రెస్ గెలిచింది. తదనంతరం దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి అనారోగ్య సమస్యల కారణంగా మృతి చెందడంతో అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది.

2020లో ఉప ఎన్నిక జరిగింది. ఈ ఉప ఎన్నికల్లో స్వల్ప ఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్ ఓడిపోయింది. ఈ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు 1,079 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అంతకుముందు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడు జిల్లా పరిషత్‌లను బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. అన్ని మండల పరిషత్‌లతో పాటు, గ్రామాల సర్పంచ్‌లు ఇలా అన్నింటా బీఆర్ఎస్ పార్టీ ముందు వరుసలో నిలిచింది. జిల్లాలో 95 శాతానికి పైగా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఉన్నారు. 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో పదిశాసనసభ స్థానాలకు ఏడు చోట్ల బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ మూడు చోట్ల విజయం సాధించింది. 2014, 2018, 2023 శాసనసభ ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ విజయాన్ని సొంతం చేసుకుంది. 2014లో రెండు, 2018లో ఒక స్థానం, 2023లో మూడు స్థానాలను కాంగ్రెస్ గెలుచుకుంది. పార్లమెంట్ ఫలితాలను చూస్తే 2004 నుంచి నేటి వరకు బీఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి గెలుచుకుంటూ వస్తుంది. 2004లో ఎ.నరేంద్ర, 2009లో విజయశాంతి, 2014లో కె.చంద్రశేఖర్‌రావు, 2014(ఉప ఎన్నికలో) కొత్త ప్రభాకర్‌రెడ్డి, 2019లో కొత్త ప్రభాకర్‌రెడ్డి (తెలంగాణ రాష్ట్ర సమితి) నుంచి ఎన్నికయ్యారు.

మెదక్ లోకసభ నుంచి ఇప్పటి వరకు ఎన్నికైన వారు ఇలా..

%1952లో మెదక్ లోక్‌సభ ఏర్పడింది. 1952లో జయసూర్య (పీపుల్స్ డెమోక్రాటిక్ ఫ్రంట్ (హైదరాబాద్), 1957, 1962లో పి.హన్మంత్‌రావు, 1967లో సంగం లక్ష్మీబాయి (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ), 1971 మల్లికార్జున్‌గౌడ్ (తెలంగాణ ప్రజా సమితి) 1977లో మల్లికార్జున్‌గౌడ్, 1980లో ఇందిరాగాంధీ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ) 1984లో మాణిక్‌రెడ్డి (టీడీపీ) 1989, 1991, 1996, 1998లో ఎం.బాగారెడ్డి (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ), 1999లో ఏ.నరేంద్ర (భారతీయ జనతా పార్టీ), 2004లో ఎ.నరేంద్ర, 2009లో విజయశాంతి, 2014లో కె.చంద్రశేఖర్‌రావు, 2014(ఉప ఎన్నికలో) కొత్త ప్రభాకర్‌రెడ్డి, 2019లో కొత్త ప్రభాకర్‌రెడ్డి (తెలంగాణ రాష్ట్ర సమితి) నుంచి ఎన్నికయ్యారు.

మెదక్ లోక్‌సభ పరిధిలో ఏడు శాసనసభ స్థానాలు

మెదక్ లోక్‌సభ పరిధిలో ఏడు శాసనసభ స్థానాలు ఉన్నాయి. వీటిలో ఆరు చోట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఒకచోట కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నారు. గజ్వేల్ నుంచి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, సిద్దిపేట నుంచి తన్నీరు హరీశ్‌రావు, దుబ్బాక నుంచి కొత్త ప్రభాకర్‌రెడ్డి, నర్సాపూర్ నుంచి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి, పటాన్‌చెరు నుంచి గూడెం మహిపాల్‌రెడ్డి, సంగారెడ్డి నుంచి చింతా ప్రభాకర్ బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక మిగిలిన మెదక్ నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఒక్క స్థానం మినహా మిగిలిన చోట్ల బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తుండడంతో గులాబీ పార్టీకి కంచుకోట అని చెప్పాలి. మెదక్ పార్లమెంట్ స్థానంలో ఎగిరేది కూడా గులాబీ జెండానే%%% 2004 నుంచి వరుసగా బీఆర్ఎస్ గెలుచుకుంటూ వస్తుంది.

మాట తప్పడం, అబద్ధాలు ఆడటం రేవంత్ నైజం : హరీశ్‌రావు

హైదరాబాద్,ఏప్రిల్21(అక్షరంన్యూస్)

మెదక్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. మెదక్‌ను జిల్లా చేస్తామని చెప్పి ఇందిరా గాంధీ మోసం చేస్తే ఆ కలను నెరవేర్చింది కేసీఆర్ అని బీఆర్ఎస్ అన్నారు.వంద కోట్లు ఖర్చు చేసి మెదక్‌కు కేసీఆర్ రైల్వే లైన్ తీసుకొచ్చారని.. మూడు జిల్లాలు చేసి, మూడు మెడికల్ కాలేజీలు ఏర్పాటుచేశారని పేర్కొన్నారు. చిట్టచివరి ఆయకట్టుకు నీళ్లిచ్చారని.. ఇంత చేసినా కేసీఆర్ ఏమీ చేయలేదంటున్నావని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్ రాందాస్ చౌరస్తా మీదుగా నామినేషన్‌కు వెళ్లావ్ కదా.. అక్కడ నీకు అభివృద్ధి కనిపించలేదా? అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. నువ్వు నామినేషన్‌కు వెళ్లిన కలెక్టరేట్ కట్టింది కేసీఆర్.. నిన్ను మెదక్‌కు రప్పించిన ఘనత కేసీఆర్‌ది అని అన్నారు. ఏడుపాయల అమ్మవారికి కేసీఆర్ వందకోట్లు ఇస్తే వాపసు తీసుకున్నాడని.. రేవంత్ రెడ్డికి అమ్మవారి ఉసురు తగులుతుందని మండిపడ్డారు.

ఉరికిచ్చి కొడ్తా, పేగులు మెడలే వేసుకుంటా, బొందపెడ్తా, మానవ బాంబునవుతా అంటున్నావు. ఇక సీఎం ఇవేనా మాట్లాడ్లాల్సింది? అని ని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీల గురించి అడిగితే హెచ్చరిస్తున్నారని.. కేసులు పెడుతున్నారని విమర్శించారు. డిసెంబ్ 9న రుణమాఫీ చేస్తానని చెప్పి.. అధికారంలోకి వచ్చి వందరోజులు దాటినా రుణమాఫీ అమలు చేయనందుకు చెంపలేసుకుని 60 లక్షల మంది రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని లోకల్ కాదని రేవంత్ చేసి వ్యాఖ్యలను హరీశ్‌రావు ఖండించారు. ఆయన ఇక్కడే స్థిరపడిన ఓటర్ అని స్పష్టం చేశారు. కొడంగల్‌లో ఓడిపోయి మల్కాజ్‌గిరికి పోయింది నువ్వు అని విమర్శించారు. నా ఎత్తుతో రేవంత్‌రెడ్డికి ఏం పని అని ప్రశ్నించారు. రైతుల గురించి ఆలోంచి, సమస్యలు పరిష్కరించాలని సూచించారు. అహంకారంతో గాల్లో తేలుతున్న కాంగ్రెస్ భూమ్మీదకు రావాలంటే వెంకట్రామిరెడ్డిని పార్లమెంటుకు పంపించాలని పిలుపునిచ్చారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు 18 రోజులుగా వేచిచూస్తున్నా ప్రభుత్వం కొనడం లేదని హరీశ్‌రావు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో తడిచి మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొన్నామని గుర్తు చేశారు. కష్టాల పాలైన రైతులను పరామర్శించడానికి నీకు ఒక్క నిమిషం టైమ్ దొరకడం లేదా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. మీ పార్టీ నేతలు వీహెచ్, మోత్కుపల్లినే నువ్వు కలవడం లేదు. ఇదేనా ప్రజా పాలన? అని నిలదీశారు. బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యేలను లాక్కునే బదులు ప్రజల కష్టాలు తీర్చు అని హితవు పలికారు. కేసీఆర్‌ను తిడుతూ కాలక్షేపం చేయడం కాదు హామీలను నెరవేర్చాలి అని అన్నారు. హామీలు కోసం బాండు రాసిచ్చి బాండ్ల విలువ కూడా తీశావని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్‌లో గెలిచేది బీఆర్ఎస్సే అని ఆయన స్పష్టం చేశారు. జిల్లా ఇచ్చింది మేం, గోదావరి నీళ్లు తెచ్చింది మేం, లక్షల ఉద్యోగాలు ఇచ్చింది మేం. విజ్ఞులైన మెదక్ ఓటర్లు మమ్మల్నే ఆదరిస్తారని పేర్కొన్నారు.

సీఎం జగన్ పై షర్మిల వ్యాంగ్యాస్త్రాలు

- వైసీపీ టీడీపీ దొందు దొందే
- కాంగ్రెస్ తోనే రాష్ట్రంకు న్యాయం
- చంద్రబాబు, జగన్ రాష్ట్ర ప్రజలను నిలువునా వంచించారు.
- కేంద్రంలోని బిజెపి వద్ద రాష్ట్ర పరువును తాకట్టు పెట్టిన టిడిపి, వైసిపి.
- కర్నూల్లో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల

హైదరాబాద్,ఏప్రిల్21((అక్షరంన్యూస్)

కుంభకర్ణుడు ఏడాదిలో ఆరు నెలలు మాత్రమే నిద్రపోతారని, అయితే నాలుగన్నరేళ్లు నిద్రపోయిన జగన్,ఎన్నికల వేళ నిద్ర లేచారంటూ షర్మిల వ్యాంగ్యాస్త్రాలు ప్రదర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆమె కర్నూల్లో ఎపి న్యాయ యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా కర్నూల్ నగరంలోని స్థానిక చౌక్ బజారులో హాజరైన అశేష జనాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.రాష్ట్రానికి పదేళ్లుగా తీరని అన్యాయం చేసిన కేంద్రంలోని బిజెపితో టిడిపి నేరుగా పొత్తు పెట్టుకుంటే%%% జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మోడీకి తొత్తుగా వ్యవహరిస్తుందని విమర్శించారు. కావున ఈ పార్టీలతో రాష్ట్రానికి ఒరిగేదేం లేదన్నారు. రాష్ట్రంకుపదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని ఇవ్వకుండా కేంద్రంలోని బిజెపి మోసం చేసిందని గుర్తు చేశారు.పోలవరం విషయంలోనూ ఇదే మోసం జరిగిందన్నారు.వీటిని సాధించే విషయంలో వైసిపి, టిడిపిలు బిజెపిని నిలదీయలేక ప్రజలను వంచిస్తున్నాయన్నారు. ప్రజలను మోసం చేసిన పార్టీలతో టిడిపి నేరుగా పొత్తు పెట్టుకుంటే%%% మోడీకి తొత్తుగా వైసిపి వ్యవహరిస్తుందని ఆమె విమర్శించారు.

రాష్ట్రంలో ఆ రెండు పార్టీల్లో ఏది అధికారంలోకి వచ్చినా పాలించేది మాత్రం బిజెపినే అని పేర్కొన్నారు. ప్రత్యేక హోదాను సాధించి ఉంటే నేడు రాష్ట్రానికి వేల పరిశ్రమలు వచ్చేవన్న విషయమును గుర్తు చేశారు. స్థానికంగా యువతకు ఉపాధి అవకాశాలు లభించేవన్నారు. ఇవి లేకపోవడంతో కర్నూలు జిల్లా నుంచి ఉపాధి కోసం వలసలు వెళ్లే పరిస్థితి నెలకొందని విచారం వ్యక్తం చేశారు. రాయలసీమకు సాగు, తాగునీటిని అందించే హంద్రీనీవా, ఇతర ప్రాజెక్టులు వైఎస్ హయంలోనే 90 శాతం పూర్తయితే.

మిగతా పది శాతం ఈ పదేళ్లలో ఈ రెండు పార్టీలు పూర్తి చేయలేకపోయాయని దుయ్యబట్టారు. ప్రతి ఏటా జాబ్ కేలండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీ అమలులో భాగంగా ఈ ఐదేళ్లలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమాధానం చెప్పాలన్నారు. కర్నూలు జిల్లాలో ప్రతి ఏటా బీటెక్లు డిగ్రీలు పూర్తిచేసిన యువతకు ఉపాధి లేక పొరుగు రాష్ట్రాలైన బెంగళూరు, మహారాష్ట్ర, తెలంగాణ తమిళనాడుకు తరలి వెళుతున్న విషయమును ఆమె గుర్తు చేశారు.ఇండియాతోనే ప్రత్యేక హోదా సాధ్యం అని షర్మిల పేర్కొన్నారు. ప్రత్యేక హోదా సాధన ద్వారా రాష్ట్రంకు పరిశ్రమలు తరలివస్తాయని వీటి ద్వారా యువతీ యువకులకు ఉపాధి కలిగించేందుకు వీలుంటుందన్నారు.

ఉద్యోగాల కల్పన పైనే మొదటి సంతకం

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొదట 2.30లక్షల ఉద్యోగాల పైనే మొదటి సంతకం చేయనున్నట్లు పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు.ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఏపీకి పదేళ్ల పాటు ప్రత్యేక హోదా ఇస్తామన్నారు. ఇపుడు ఇస్తున్న ప్రతి హామీని నెరవేర్చుతామని వైఎస్ షర్మిల చెప్పారు. జగన్ తన పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని విస్మరించారన్నారు. పాఠశాల విద్య అభ్యసించే ప్రతి ఒక్కరికీ అమ్మఒడి ఇస్తామని చెప్పిన జగన్ ఆ తరువాత మాట తప్పారన్నారు. ఇంట్లో ఒక్కరికి మాత్రమే ఇపుడు అమ్మఒడి ఇస్తున్నారన్నారు. అది కూడా పూర్తిస్థాయిలో ఇవ్వకుండా కోత విధిస్తున్నారన్నారు. చంద్రబాబు హయాంలో 23వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నిర్వహిస్తామని జగన్ తన పాదయాత్ర సందర్భంగా నిరుద్యోగులకు హామీ ఇచ్చారన్నారు.

అయితే నాలుగన్నరేళ్లు నిద్రలో ఉన్న జగన్%%% ఎన్నికల వేళ 6వేల పోస్టులతో దగా డీఎస్సీ నిర్వహించడానికి నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. ఎవరైనా ఎన్నికలకు రెండు నెలల మునుపు డీఎస్సీకి నోటిఫికేషన్ ఇస్తారా అని షర్మిల ప్రశ్నించారు. నిరుద్యోగులను దగా చేయడానికే జగన్ ఈ నాటకం ఆడారన్నారు. గతంలో ప్రభుత్వ చౌక దుకాణాల్లో 11రకాల సరుకులు రేషన్ కార్డుదారులకు అందించే వారన్నారు.

ఎన్టిపిసిలో ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డికి ఘనంగా సన్మానం

జ్యోతి నగర్ ఏప్రిల్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: ఐఐటిసి జాతీయ అధ్యక్షులు జి సంజీవరెడ్డి గోదావరి కాలనీలో ఆదివారం జరిగే ఐఎన్టీయూసీ మహాసభలకు హాజరవుతున్న సందర్భంగా శనివారం రాత్రి 11 గంటలకు ఎన్ టి పి సి గెస్ట్ హౌస్ లో ఘనంగా స్వాగతం లభించింది . ఐఎన్టీయూసీ జాతీయ ముఖ్య ఉపాధ్యక్షులు బాబర్ సలీం పాషా మినిమం వేస్ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ ఎన్టిపిసి రామగుండం గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య కార్యదర్శి రాజేశ్వర్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం విఐపి లాంజ్ లో పుష్ప గుచ్చాలు ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి ఆర్ డి చంద్రశేఖర్ ఎన్టిపిసి నాయకులు కందుల స్వామి వెంకటస్వామి జి సత్యనారాయణ రెడ్డి భూమల చందర్ పూసాల తిరుపతి జ్యోతిక రిక్రియేషన్ క్లబ్ కార్యదర్శి మెరుగు రాజా నరసయ్య బాదే అంజయ్య కొలను వెంకటరెడ్డి కాసర్ల వెంకటస్వామి సమ్మిరెడ్డి నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమక్షంలో పొట్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ చేరిక

జ్యోతి నగర్ ఏప్రిల్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: అంతర్గాం మండలం లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమాన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షులు బెంబడి శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి రాజు సమక్షంలో పొట్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎదలాపురం నీరజ-వెంకటేష్ తన 100 మంది అనుచరులతో రామగుండం లిగౌరవ ఎమ్మెల్యేరాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని నమ్మిన ప్రజలు, ప్రతి పౌరుడు భారత రాజ్యాంగ ప్రకారం తన ఓటుని వినియోగించుకొని తన హక్కును సాధించుకున్న రోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు ప్రజల మీద విశ్వాసంతో నమ్మకమైన పార్టీ అని కొన్ని పథకాలు అమలు చేయడం జరిగింది, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, మాట తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని లితెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరూపించారని అన్నారులి, ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా ప్రెసిడెంట్ పెండ్యాల మహేష్, కోఆర్డినేటర్ గాదె సుధాకర్, అధికార ప్రతినిధి మడ్డి తిరుపతి గౌడ్,బరపటి శ్రీనివాస్,సింగం కిరణ్ గౌడ్, బోధకుంట సంతోష్ తదితరులు పాల్గొన్నారు

అనాథ శరణాలయం లో అల్లం వినయ్ రెడ్డి జన్మదిన వేడుకలు

పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 21 అక్షరం న్యూస్: విజయరమణరావు యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి వారసుడు అల్లం వినయ్ రెడ్డి జన్మదిన వేడుకలు పెద్దపల్లి పట్టణంలోని అనాథ శరణాలయం లో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా అల్లం వినోద్ రెడ్డి అనాథ శరణాలయం లో అనాథలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ రెడ్డి మాట్లాడుతూ భగవంతుడి దయతో వినయ్ రెడ్డి జీవితంలో మంచిస్థాయి కి చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు

కన్నుల పండువగా కోదండ రామాలయ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం

-దివ్య మంగళ రూపాలను దర్శించి పులకించిన భక్తులు....
-ఘనం గా శాంతి కళ్యాణం
- వేలాదిగా హాజరైన భక్తజనం...

సూర్యాపేట/నేరేడుచర్ల/ ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్): నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయం , దేవతామూర్తుల విగ్రహాలు, ధ్వజ స్తంభం ప్రతిష్టాపన మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగాయి. దేవతామూర్తుల విగ్రహాల ప్రాణ ప్రతిష్ట అనంతరం దివ్య మంగళరూపాలలో దర్శనమిచ్చిన కోదండ రాముడు, సీతా సమేత లక్ష్మణ, ఆంజనేయ స్వామి వారలను దర్శించుకుని భక్తులు తన్మయత్వం పొందారు. వేద పండితులు ఉప్పల ఫణీంద్ర శర్మ , నెమ్మాని వెంకటరమణమూర్తి ల నేతృత్వంలో ఉదయం 7.30కి గణపతి పూజ , పుణ్యాహవాచనం , గర్తన్యాసం, అనంతరం నిర్ణయించిన సుముహూర్తానికే 10.52 నిమిషాలకి యంత్రస్థాపన విగ్రహాల ప్రాణ ప్రతిష్ట అత్యంత భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. తదనంతరం భారీ క్రేన్ల సహాయంతో రాతి శిల ధ్వజస్తంభాన్ని నిలబెట్టారు. హాజరైన భక్తులందరూ రాగి, ముత్యం ,పగడం, నవధాన్యాలు తదితర పూజా ద్రవ్యాలు ధ్వజస్తంభం నెలకొల్పిన స్థలంలో వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అష్టబలి, కుంభ బలి అనంతరం స్వామివారల ఉత్సవ విగ్రహాలకు శాంతి కల్యాణం జరిపించారు. పట్టణ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బంధుమిత్రులు, పెద్ద ఎత్తున హాజరు కాగా దాతల సహకారంతో 15 వేల మందికి మహా అన్నదానం చేశారు.

మల్కపేట సీతారామచంద్రస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన..!

- శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా ప్రారంభం
- జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ మార్మోగిన మల్కపేట గ్రామం.
- వేల సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- చిన్న జీయర్ స్వామివారి చేతుల మీదుగా రాములవారికి ప్రత్యేక పూజలు
- భక్తుల కనివిందు చేసిన స్వామి వారి దివ్య దర్శనం

రాజన్న సిరిసిల్ల/వేములవాడ, ఏప్రిల్ - 21 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో గ్రామ వాస్తవ్యులు, మాజీ మంత్రివర్యులు చల్మెడ ఆనందరావు కోరిక మేరకు వారి కుటుంబ సభ్యులు చల్మెడ వెంకటేశ్వరరావు, చల్మెడ లక్ష్మీనరసింహారావు, చల్మెడ మధుసూదన్ రావు కుటుంబ సభ్యులు అందరూ కలిసి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా, అపురూపంగా, ఆధ్యాత్మికంగా నిర్మించిగా ఈనెల 18 నుండి స్వామివారి ఆలయంలో కుటుంబ సభ్యులు అందరూ కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆదివారం ఉదయం 10:37 నిమిషములకు ఉత్తరా నక్షత్ర యుక్త మిధున లగ్న సుముహూర్తమున ప్రాణ ప్రతిష్ట, మహా కుంభ సంప్రోక్షణం, దృష్టి కుంభ నీరాజనం, ప్రథమ ఆరాధన, నివేదన, ప్రథమ దర్శనం, శ్రీ సీతా లక్ష్మణ హనుమ సమేత శ్రీరామచంద్ర స్వామి వారి శాంతి కళ్యాణ మహోత్సవం, ఆశీర్వచన కార్యక్రమం శ్రీ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా అంగరంగ వైభవంగా జరిగింది. శనివారం రాత్రి మల్కపేట ఆలయానికి చేరుకున్న చిన్న జీయర్ స్వామి ముందుగా గర్భగుడిలో విగ్రహాలను ప్రతిష్టించే చోట ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ధ్వజస్తంభానికి పూజలు చేశారు. శనివారం రాత్రి మల్కపేటలోని చల్మెడ లక్ష్మీనరసింహారావు స్వగృహంలో బస చేసిన స్వామీజీ ఆదివారం ఉదయం 10:37 నిముషాలకు గర్భగుడిలో ప్రతిష్టించిన శ్రీ సీతారామ లక్ష్మణ హనుమ సమేత పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామివారి దివ్యదర్శనం కల్పించారు. వేడుకకు ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వినోద్ కుమార్, లోక యుక్త చైర్మన్ సివి రాములు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే విద్య సాగర్ రావు, జడ్పి చైర్ పర్సన్లు న్యాలకొండ అరుణ, దావ వసంత, టెస్కాబ్ చైర్మెన్ కొండూరీ రవీందర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్లు జిందం కళ చక్రపాణి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపుమాధవి, జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం ఇన్చార్జి లోక బాపు రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, చీటీ నర్సింగరావు, గూడూరి ప్రవీణ్, అన్ని మండలాల జడ్పిటిసిలు, ఎంపీపీలు, మండల అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, తాజా మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచ్లు, సెస్ డైరెక్టర్స్, ప్యాక్స్ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, స్వామివారి భక్తులు, సీతారామచంద్రస్వామి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేసేంత వరకూ వెంటాడి.. వేటాడుతాం

- విలేకరుల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు , ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్): ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడి, వేటాడతామని బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నామ మాట్లాడారు. ప్రజల పక్షాన నిలబడి పోరాడతామని, పార్టీ కార్యకర్తలకు అన్ని విధాలా అండగా ఉండి, మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని, ప్రజలు కాంగ్రెస్ మోసాన్ని గ్రహించారని, ఈ ఎన్నికల్లో పొరపాటును సరిదిద్దుకుని, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కేసీఆర్ బస్సు యాత్రను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.పంట నష్టపోయిన రైతులకు ఇంతవరకు పరిహారం చెల్లించలేదని, ఎకరాకు రూ.25 వేల నష్ట పరిహారం చెల్లించాలని కలెక్టర్ ను కలిసి కోరినా పట్టించుకోలేదని చెప్పారు. మరో పక్క తాగు, సాగు నీరు లేక ప్రజలు, రైతులు ఎంతో ఇబ్బందిపడుతున్నారని అన్నారు. 10 ఏళ్లలో కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలో నెంబర్ వన్ గా అభివృద్ధి చేసి, దేశానికే డిక్కుచి గా చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం నాలుగు నెలల్లో రాష్ట్రాన్ని పూర్తిగా సంక్షోభ%శీ%లోకి నెట్టారని అన్నారు. తెలంగాణా గొంతుకను పార్లమెంట్ లో బలంగా వినిపించేందుకు ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడే సత్తా ఒక్క బీఆర్ ఎస్ ఎంపీలకే సాధ్యమని, ఈ పరిస్థితుల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. కాంగ్రెస్ హత్య, దాడుల సంస్కృతిని పార్టీ జిల్లా అధ్యక్షుడు , ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖండించారు. నామ నాగేశ్వరరావు గెలవబోతున్నారన్న సంగతి తెలిసి దైవర్ట్ రాజకీయాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఎవరెన్ని చేసినా నామ గెలుపును అడ్డుకోలేరని చెప్పారు. ఇంకా విలేకరుల సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,పార్టీ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు వీరన్న, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ అభివృద్ధి కోసం గడ్డం వంశిని ఆశీర్వదించండి

- ఐలయ్య యాదవ్

ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 21 (అక్షరం న్యూస్): పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే గడ్డం వంశీ చేతి గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా ఓదెల మండలం కొలనూరులో ఆదివారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ భారతదేశంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలల్లో సోనియాగాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే , సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధరబాబు , పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరామణా రావు నాయకత్వంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది అని ధీమా వ్యక్తం చేసారు... పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గడ్డం వంశీ కృష్ణ భారీ మెజారిటీతో గెలువబోతున్నారని అన్నారు. వంశీ కృష్ణ తాత గుడిసెల వెంకటస్వామి కేంద్రమంత్రిగా ఉండి పెద్దపల్లి ప్రజల కోసం ఎంతగానో కృషి చేసాడు అని మరియు వారి తండ్రి వివేక్ వేంకటస్వామి పార్లమెంట్ సభ్యులుగా వున్నప్పుడు సోనియా గాంధీని ఒప్పించి , మెప్పించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని తెలిపారు

పార్లమెంట్లో పిప్పర్ స్ప్రే చేసినప్పుడు ప్రాణాలకు తెగించి కొట్లాడి తెలంగాణ ఏర్పాటులో ప్రధానభూమిక పోసించాడు అని నేడు వారి కుమారుడు వంశీ కృష్ణ కి భారీ మెజారిటీతో విజన్న నాయకత్వంలో గెలిపిస్తామని ఆశభావం వ్యక్తం చేశారు...

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఐదు నాయాలు అమలు చేస్తామని రాహుల్ గాంధీ ప్రకటించినట్లు తెలిపారు

ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఢిల్లీ శంకర్ ,గాజుల శివశంకర్, మద్దెల గట్టు యాదవ్, పల్లపు కొమురయ్య, కాసారపు శ్రీనివాస్,కాసారపు ఐలయ్య,గుండెటి కృష్ణ స్వామి,గుడి సుధాకర్ రెడ్డి తోట్ల ఉదయ్, ఇదా కిశోర్, తుమ్మల మధుకర్, అసరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తితో వేడుకుంటే వరాలందించే దుగ్గి దేవమ్మ తల్లి

సూర్యాపే/నేరేడుచర్ల/ఏప్రిల్ 21(అక్షరం న్యూస్): నేరేడుచర్ల మండల కేంద్రం జానలదీన్నేలో వెలిసిన వందల సంవత్సరాల చరిత్ర కలిగిన గంగాదేవమ్మ తల్లిని దర్శించుకున్న యస్ ఐ రవీందర్ నాయక్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ తల్లిని ఆచరించడానికి ఏ నిష్ఠలు, నియమాలు, ముడుపులు అవసరం లేదు. నిశ్చలమైన భక్తి, ఏకాగ్రత ఉంటే చాలు. ఎన్నో ఏళ్ల చరిత్ర గల ఈ అమ్మవారిని గ్రామస్తులు గుర్తించి పూజలు అందిస్తున్న గ్రామస్తులకు కృతజ్ఞత తెలుపగలరు.

అలాగే దాతల సహాయంతో మరింత అభివృద్ధి చెందుతుంది చెందాలని వారు చెప్పడం జరిగింది. ఈ దేవతని పూజించాంచడం వలన కృపాకటాక్షలు కలిగి ఐశ్వర్యం సిద్ధిస్తుంది. సకల శుభాలుకలుగుతాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు తక్కల్ల నాగార్జున పెద్ద గొల్ల గుండెబోయిన భాస్కర్ కోటయ్య సందీప్ లింగరాజు యాదవ సోదరులు భక్త మహాశయులు పాల్గొన్నారు.

లారీలకు తగులుతున్న విద్యుత్ వైర్లు

పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 21 అక్షరం న్యూస్: పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ గ్రామంలోని దస్తగిరిపల్లి లో రోడ్ వెడల్పు జరుగుతున్న సందర్భంగా రోడ్ ఎత్తు కావడం వలన కరెంట్ వైర్ లు క్రిందికి రావడం జరిగింది, ఇలా క్రిందుగా వేలాడం వలన లారీలకు తగులుతూ వైర్లు తెగుతున్నాయి. ఇలా తెగగం వలన ఎక్కడ ప్రాణహాని జరుగుతుందో అని రోడ్ మీదకు రావాలంటే భయభ్రాంతులకు ప్రజలు గురవుతున్నారు. ముందస్తుగానే సరి చేసి ఉండాల్సిన అధికారులు పనులు నిర్లక్ష్య వైఖరి తో ఇష్టానుసారంగా రోడ్ పనులు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.. ఇలా వాహనాలు తగలడం వలన నిత్యం కరెంట్ పోతూ రావడం ఎలక్ట్రికల్ వస్తువులు కూలర్ లు, ఫ్యాన్లు , ఫ్రిడ్జ్ లు ,లైట్ లు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. తక్షణమే స్థానిక కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ , కరెంట్ డిపార్ట్ మెంట్ వారు స్పందించి త్వరగా ఎత్తుగా పోల్స్ వేసి వాహనాలకు కరెంట్ వైర్ లు తగులకుండా చేయాలని కోరుచున్నారు. ఆందోళన చేసిన వారిలో మిట్టపల్లి శ్రీనివాస్, బూర్ల కొమురయ్య, మొగుసాల అశోక్ రెడ్డి, చిట్టవెన వినోద్ కుమార్, బైరీ సత్తయ్య, కొండి రవి, పర్ష మల్లేశం, సత్యనారాయణ రెడ్డి,వెంగళ రాజయ్య, బడిపెల్లి కుమార్, సాగర్ ,గుండు రాజు తదితరలు పాల్గొన్నారు.

శ్రీశ్రీ కోమటికుంట కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వానం

- గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ఏప్రిల్ 21 అక్షరం ప్రతినిధి : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ ఎన్టీఆర్ నగర్ గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ కోమటికుంట కట్ట మైసమ్మ తల్లి దేవాయలం లో 22/04/2024 సోమవారం ఉదయం 10:48 గంటలకు శ్రీ కోమటికుంట కట్ట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఆహ్వానంగా భావించి పార్టీలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, భక్తులందరూ విచ్చేసి శ్రీ కోమటికుంట కట్ట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వీక్షించి, అమ్మవారి తీర్థ ప్రసాదములు స్వీకరించి, ఆలయ ప్రాంగణం లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

హెచ్.సీ.ఏ క్రికెట్ క్యాంప్ కి సెంటినరీ కాలనీ విద్యార్థులు

రామగిరి (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 21 అక్షరం న్యూస్: సెంటినరీ కాలనీ కి చెందిన పలు పాఠశాలల విద్యార్థులు క్రికెట్ క్యాంప్ కి ఆదివారం తరలి వెళ్ళారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్.సి.ఏ) ఆధ్వర్యం లో ప్రతి జిల్లా లో ఒక సమ్మర్ క్రికెట్ క్యాంప్ ఏర్పాటు చేశారు. దీని లో భాగంగా పెద్దపల్లి జిల్లా కి చెందిన క్యాంప్ ని గోదావరిఖని జీఎం కాలనీ గ్రౌండ్ లో ఏర్పాటు చేశారు. హెచ్.సి.ఏ అధ్యక్షులు అర్నపల్లి జగన్ మోహన్ రావు, కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆగమరావు , ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు, ఆధ్వర్యం లో కోచ్ కిరణ్ కుమార్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. సెంటినరీ కాలనీ కి చెందిన పల్లె సాక్షిత్ రావు, వరుణ్, హర్ష వర్ధన్, విన్ను, శశాంక్, అర్జున్ రాజ్,జాగృత్, లక్ష్మిరాజ్, సాత్విక్, ఆవేజ్ బేగ్ ఈ క్యాంప్ లో శిక్షణ కి వెళ్ళారు. మే 20 వ తేదీ వరకు క్యాంప్ ను గోదావరి ఖని లో నిర్వహిస్తారు.

యాకోబును పరామర్శించిన వీడీసీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు

ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కొరకొప్పు యాకోబు కాలుకు ఇటీవల గాయమైంది. ఈ నేపథ్యంలో ఆయన ఖమ్మం మమత హాస్పిటల్ లో ఆపరేషన్ చేయించుకొన్నారు . ఈ విషయం తెలుసుకున్న గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జునరావు ఆదివారం ఖమ్మం వెళ్లి యాకోబు ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అన్నారుగూడెం మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, మల్లిడి శేషయ్య, స్థానికులు అన్నారు.

సిపిఎం పార్టీ మండల శాఖ వారిచే నేటికీ 40వ రోజు చేరుకున్న చలివేంద్ర కార్యక్రమం...!

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ – 21 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రంలో గత 40 రోజుల నుంచి ఎండల తీవ్రత ను దృష్టిలో పెట్టుకొని బోయిన్పల్లి మండల కేంద్రానికి వచ్చే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తాగునీరు అందించాలని ఉద్దేశంతో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలకు అనుగుణంగా, సేవా భావంతో సిపిఎం మండల శాఖ ఆధ్వర్యంలో గత 40 రోజుల నుంచి చలివేంద్ర కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించడం జరుగుతుంది. ఈ చలివేంద్రం నీటి వసతిని మండల కేంద్రానికి వచ్చే గ్రామీణ ప్రజానీకం, ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజానీకం ఈ చలివేంద్రం కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని మండల సిపిఎం పార్టీ శాఖ తరపున విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, నరసయ్య, పర్లపల్లి సుమన్, పెగ్గర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చింతా నీ వల్లే సంతోషం నీ వల్లే...

కరీంనగర్/సైదాపూర్,ఏప్రిల్21(అక్షరం న్యూస్):

కళ్ళను తెరువు
కుళ్ళును కడుగు
అహంకారం తగ్గించు
ఆత్మీయతలు పెంచు
స్వార్థాన్ని సవరించు
సహకారం అందించు
ఈర్ష్యను తొలగించు
మంచిని వెలిగించు
అజ్ఞానం అంతమొందించు
వివేకం నిత్యం ప్రసరించు
ప్రకృతి వికటిస్తే ఆగంబతుకులు
తినడానికి దొరకవు మెతుకులు
నీటిలో బుడుగ తీరు ఆయువు
అలవర్చుకో మనిషి మంచితీరు
గాలిలో దీపం వలె ప్రాణము
పెంచుకో మంచి జ్ఞానము
ఎక్కడున్నా కూటికే
ఎప్పుడైనా కాటికే
మేడిపండు లెక్క మెదలకు
మూర?త్వం చెంత చేరకు
అంతా నీ వల్లే
వింతా నీ వల్లే
చింతా నీ వల్లే
సంతోషం నీ వల్లే.

– అనపురం రమేశ్ గౌడ్ ఎంఏ

రైతు బిడ్డను ఆశీర్వదించండి..

- అందరికీ అండగా ఉంటా..
- ఎన్టీఆర్ స్ఫూర్తితో మరింత వేగంగా పని చేస్తా.
- ఖమ్మం లకారం ట్యా%శీ%క్ బండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం చేసిన బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు
- ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి .. నామ

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్): ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఆదివారం ఉదయం ఖమ్మంలో ని లకారం ట్యా%శీ%క్ బండ్ లో వాకర్స్ ను కలిసి ఎన్నికల ప్రచారం చేశారు.ఈ సందర్భంగా నామ వాకింగ్ చేస్తున్న ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా కలిసి మాట్లాడి, తనకు ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపి%శీ%చాలని వారిని కోరారు .వివిధ ప్రాంతాల నుంచి వాకింగ్ కు వచ్చిన ప్రతి ఒక్కరిని కలిసి ఎన్నికల్లో తనకు సహకరించా ల్సిందిగా కోరారు.మీ అందరి ఆశీర్వాదం వల్లనే గతంలో మంచి మెజారిటీ తో గెలిచి, పార్లమెంట్ కు వెళ్లి జిల్లా ప్రజా గొంతుకై, సమస్యలపై గళం వినిపించడం జరిగిందని ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. తన గెలుపు ద్వారా కేసీఆర్ కు మద్దతుగా నిలవాలన్నారు. తనను గెలిపించడం అంటే తెలంగాణా అభివృద్ధి ని బలపర్చడమేనని అన్నారు. బీఆర్ ఎస్ ఎంపీలు గెలిస్తేనే తెలంగాణా ప్రయోజనాలు , హక్కులు కాపాడబడతాయని తెలిపారు. మోసపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కేవలం నాలుగు నెలల కాలంలో ఏమీ చేయలేక అన్ని వర్గాల ప్రజల్ని మోసం చేసిందని అన్నారు. ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ కు ఓటేసి పొరపాటు చేశామని అన్ని వర్గాల ప్రజలు చెబుతూ ఆవేదన చెందుతున్నారని తెలిపారు. రైతులు, మహిళలు, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నా రని చెప్పారు. తన ఎన్నికల ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. ఈ సారి ఆ పార్టీకి ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటు వేయమని, తనకే ఓటు వేసి మంచి మెజార్టీతో గెలిపిస్తామని భరోసా ఇస్తున్నారని చెప్పారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్రం పై పోరాడి, అధికారులతో మాట్లాడి, లేఖలు రాసి, జిల్లా అభివృద్ధికి కృషి చేశానని , జాతీయ రహదారుల వెనుక తన కృషి ఎంతో ఉందన్నారు.. తెలంగాణ ప్రయోజనాలు కాపాడేందుకు బీఆర్ఎస్ ఎంపీలు గెలవాలన్నారు. నిబద్ధతో పార్లమెంట్ కు అత్యధిక శాతం హజరు శాతం తో పాటు అత్యధిక ప్రశ్నలు అడిగి రికార్డ్ సృష్టించడం జరిగిందని తెలిపారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా జిల్లా ప్రతిష్టను ఇనుమడింప జేశానని నామ తెలిపారు.మీరు ఓటు వేయడమే కాకుండా చుట్టూ పక్కల వారికి చెప్పి, బంధువులకు తెలియజేసి, ఓట్లు వేయించి, అభివృద్ధి కి పట్టం కట్టాలని అన్నారు. ఖమ్మం నగరాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని,ఇందుకు సాక్ష్యం లకారం ట్యా%శీ% క్ బండ్ అన్నారు .లకారం చెరువు గతం లో ఎలా ఉంది ఇప్పుడెలా ఉందో తెలుస్తుందన్నారు. తాను ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆప్యాయత తో పలకరించి, మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ట్యా%శీ% క్ బండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కు వెళ్లి, నివాలర్పించి, ఆశీస్సులు తీసుకున్నారు.ఎన్టీఆర్ స్ఫూర్తితో మరింత వేగంతో పని చేస్తానని చెప్పారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, జస్వంత్, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, వాకర్స్ క్లబ్ కార్యదర్శి ఖాద ర్ బాబు, కోశాధికారి గడిపూడి జనార్దన్ రావు, గుత్తా శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, జైపాల్ , మోరంపూడి ప్రసాద్, గోడ్డేటి మాధవరావు, తాళ్లూరి హరీష్ , చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ మంచినీరు కలర్ మారి దుర్వాసన

- ప్రమాదం లో ప్రజలు ఆరోగ్యం
- మంచి నీటి అవసరాలకు వైరా రిజర్వాయర్ కు సాగర్ జలాలు విడుదల చేయాలి ..
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు



ఖమ్మం/ వైరా ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్): వైరా, వైరా రిజర్వాయర్ నుంచి మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న మంచి నీరు కలర్ మారి దుర్వాసన తో కూడి వస్తున్నాయి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో కలుషితం మైన నీరు మీడియా కి వివరించారు,ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ గత పది రోజులుగా వైరా మున్సిపాలిటీ, మండల పరిధిలో కలర్ మారి దుర్వాసన తో కూడి మంచి నీరు సరఫరా అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు, వైరా రిజర్వాయర్ నుంచి 12 మండలాల ప్రజలకు మంచి నీరు సరఫరా అవుతున్నది అని అన్నారు, వైరా రిజర్వాయర్ నీటి మట్టం 7 అడుగులు పడిపొయిన ప్రభుత్వం సాగర్ జలాలు విడుదల చేయలేదని అన్నారు,మే నెలకు మరింత గా నీటి మట్టం తక్కువ అయి మిషన్ భగీరథ మంచినీరు సరఫరా జరగడం సాధ్యం కాదని ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు పరిశు భ్రమైన మంచి నీరు సరఫరా చేయాలంటే వైరా రిజర్వాయర్ కు సాగర్ జలాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, నాయకులు తూము సుధాకర్, సంక్రాంతి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నా గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలి..

- నామ నాగేశ్వరరావు
- పార్లమెంట్‌లో ప్రజా గొంతుకనై ప్రశ్నిస్తా .. నామ
- తెలంగాణ ప్రయోజనాలు కోసం గెలిపించండి .. నామ
- ఐదేళ్లు కార్యకర్తలకు అండగా ఉంటా..
- కారేపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్): తెలంగాణా ప్రయోజనాలు కాపాడేందుకు పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుకనై ఉండేందుకు మంచి మెజార్టీతో గెలిపించి, పార్లమెంట్ కు పంపించాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఓటర్లను కోరారు.ఇప్పుడు కష్టపడి గెలిపించండి...ఐదేళ్లు మీకు అండగా ఉండి, కార్యకర్తలను కాపాడుకుంటానని చెప్పారు.బూత్ స్థాయిలో రాత్రి%శీ%బవళ్ళు సైనికుల్లా పని చేసే, తనను గెలిపించాలన్నారు. ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ మోసాన్ని వివరించి, చైతన్య పర్చాలన్నారు. 10 ఏళ్ళు కేసీఆర్ నిర్దేశకత్వం లో బ్రహ్మాండమైన అభివృద్ధి చేసుకున్నామని , కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని తనం వల్ల రాష్ట్రం సంక్షోభంలో కూరుకుపోయిందని అన్నారు. ప్రజల్ని అంటిపెట్టుకొని, పని చేయలన్నారు. తెలంగాణ కు పూర్వ వైభవం రావాలంటే బీఆర్ ఎస్ అభ్యర్థులు గెలవాలన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ నామను చారిత్రాత్మకంగా గెలిపించుకోవడం ద్వారా బీఆర్ ఎస్ పార్టీ కి పూర్వ వైభవం తీసుకురావాలన్నారు. తెలంగాణా ప్రయోజనాలు కాపాడడం ఒక్క బీఆర్ఎస్ వల్లనే సాధ్యమవు తుందన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ నామ నాగేశ్వరరావు ను గెలిపించుకోవడంద్వారా పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. సమర్థవంతంగా పని చేసే నామ నాగేశ్వరరావు గెలిస్తేనే తెలంగాణా హక్కులు కాపాడబడతాయని చెప్పారు. కాంగ్రెస్ ను తరమికొట్టి, తెలంగాణా ను రక్షించుకోవాలని అన్నారు ఇంటింటికి వెళ్లి నామ విజయానికి కృషి చేయాలని పార్టీ వైరా నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ అన్నారు.జెట్పీటీసీ జగన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బత్తుల శ్రీనివాసరావు , ఉన్నం వీరేందర్, ఎంపీటీసీ మూడ్ జ్యోతి, నర్సింగ్ శ్రీనివాసరావు, గౌసుద్దీన్, హన్మకొండ రమేష్, దొంతెన రవీందర్, శంకర్ తదితరులు తో పాటు నామ సేవా సమితి నుంచి తాళ్లూరి హరీష్, సరిపూడి గోపి, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కందికొండ రామస్వామి ఆశయ సాధనకు కృషి చేయాలి

- తెలంగాణ సాహితీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.కే ఆనందచారి.

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 21(అక్షరం న్యూస్): సమ సమాజం కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని కమ్యూనిస్టుగా తన జీవితాంతం కొనసాగిన కందికొండ రామస్వామి ఆశయాన్ని ఆయన స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్లాలని తెలంగాణ సాహితీ సంస్థ ప్రధాన కార్యదర్శి కే ఆనందాచారి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో సమావేశము హాల్లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కందికొండ రామస్వామి స్మారక జాతీయ పురస్కారం అవార్డు సభ వనపట్ల సుబ్బయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ఆనందచారి మాట్లాడుతూ కందికొండ రామస్వామి స్మారక పురస్కారానికి ఎంపికైన డిమ్కి కథల రచయిత్రి స్ఫూర్తి కందివనంకు అవార్డు ప్రదానం చేశారు. ఈ అవార్డు కింద పదివేల నగదు బహుమతి శాలువా, మెమెంటో, ప్రశంసా పత్రము ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు. అంతకుముందు కందికొండ రామస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఆనందాచారి మాట్లాడుతూ కమ్యూనిస్టు జీవితమంటే సమ సమాజం కోసం పేదల ప్రజల జీవితాల మెరుగు కోసం బడుగుల అభ్యున్నతి కోసం పోరాటం చేయడమే లక్ష్యంగా తన జీవితాంతం కృషిచేసిన గొప్ప మహనీయుడు కమ్యూనిస్టు రామస్వామి అని అన్నారు. కవికి కమ్యూనిస్టుకు దగ్గరి సంబంధాలు ఉన్నాయని ప్రజల కోసం వారు పోరాటం చేస్తే ప్రజల జీవితాలను తన కవితల ద్వారా కథల ద్వారా కళారూపాల ద్వారా ప్రదర్శిస్తూ సమాజ అభివృద్ధే లక్ష్యంతో కమ్యూనిస్టులు కవులు పనిచేస్తారని ఆయన వివరించారు.ప్రఖ్యాత రచయిత మాక్సీంగోర్కి చెప్పినట్లు ఈ సమాజానికి నలుగురు అవసరమని కమ్యూనిస్టులు కవులు కళాకారులు శ్రామికులు సైంటిస్టులు మార్పు కోసం కృషి చేస్తారని ఆవర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పనిచేసే వారే వీళ్లు అని ఉదాహరణ పూర్వకంగా తెలిపారు. ఇప్పుడున్న రాజకీయ నేపథ్యంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల మేలుకు పనిచేసే సమాజ అభివృద్ధి కోసం ఆలోచించాలని రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించాలని అప్పుడే రామస్వామికి ఘనమైన నివాళులు అర్పించిన వారమవుతామని కోరారు.

ఆ దిశగా ఆయన స్ఫూర్తితో కవులు రచయితలు అందరు ప్రజాగొంతుకలై పనిచేయాలని కోరారు.అవార్డు గ్రహీత కథా రచయిత్రి స్ఫూర్తి కందివనం రచించిన డిమ్కి కథలు సంచార కులాలైన బుడుగజంగాల నిరుపేద వర్గాల జీవితాల గోసల సారాంశమే డిమ్కి కథల సంపుటి అని ఆయన కొనియాడారు. ఈ అవార్డు రావడం ఆమెకు స్ఫూర్తిదాయకమని ఈ స్ఫూర్తితో ఇంకా మరిన్ని రచనలు చేయాలని ఆమెను అభినందించారు. విశిష్ట అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జీ మాట్లాడుతూ కందికొండ రామస్వామి ఇరవై ఒక్క సంవత్సరాలు కౌన్సిలర్ గా,సింగ్ ల్ విండో డైరెక్టర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా పనిచేసి అభ్యుదయ విలువలు చిత్తశుద్ధితో సమసమాజ సాధన కోసం కమ్యూనిస్టుగా తన జీవితాంతం కొనసాగాడని ఆయన అందరికీ ఆదర్శనీయుడని కొనియాడారు.

నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ రామస్వామి గారు జీవితం ప్రజాపోరాటాలు త్యాగాలతో కూడుకున్నదని కార్మికులు కర్షకుల ప్రజల సమానత్వ ఆశయాలకు అనుగుణంగానే ఈ డిమ్కి కథలు రచించారని అన్నారు. రామస్వామి వారి ఆశయ స్ఫూర్తితో మరిన్ని రచనలతో ముందుకెళ్లాలని ఆయన అభినందించారు.డిమ్కి కథలను అసిస్టెంట్ ప్రొఫెసర్ డా పెబ్బేటి మల్లికార్జున్ పుస్తకాన్ని సమీక్షించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు, సిఐటీయు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు, ఐద్వా అధ్యక్షురాలు కందికొండ గీత,మార్క్సిస్టు ఉపాధ్యాయులు అబ్దుల్లా ఖాన్, కవి సామాజిక ఉద్యమకారులు ఎదిరెపల్లి కాశన్నడి రాములు కల్వకుల్ మద్దిలేటి, గౌస్ పాష,ముచ్చర్ల దినకర్ బోనాసి తిరుపతయ్య మహ్మద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్న జేఏసీ

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

హనుమకొండ/భీమదేవరపల్లి/ఏప్రిల్ 21(అక్షరం న్యూస్): మోడీ ప్రభుత్వం.. బిజెపి పార్టీపై జేఏసీ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం సరికాదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ప్రతి అంశాన్ని మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. గతంలో రాజ్యాంగంపై మాట్లాడిన అనంత హెగ్డే బిజెపి అధిష్టానం క్రమశిక్షణ చర్యలు చేపట్టిందని జేఏసీ నాయకులు తెలుసుకోవాలన్నారు. మాజీ సిఎం కెసిఆర్ రాజ్యాంగాన్ని మారుస్తానని, మాటలు జేఏసీ నాయకులు విస్మరించారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు, బిజెపి పార్టీ ప్రతిష్టతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఐదు దశాబ్దాలుగా పూర్తికానీ అయోధ్య రామ మందిరాన్ని ఐదు నెలల్లో పూర్తి చేసామని, దేవుని పేరు చెప్పి ఓట్లు తప్పకుండా అడిగే హక్కు తమకు ఉందన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ మాటలు నమ్మి బిజెపి వ్యతిరేక ప్రచారం చేస్తున్నారన్నారు. అంబేద్కర్ కలలు కన్న పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు తీసుకువచ్చిన మోడీ ప్రభుత్వం దేశంలో 26 కోట్ల మంది పేద ప్రజలకు మేలు చేసారని అన్నారు. రాజ్యాంగాన్ని ఎవరు మార్చలేరని, బిజెపి పార్టీ స్పష్టం చేసిన విషయం జేఏసీ నాయకులు తెలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల

పార్టీ అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, దొంగల వేణు, మ్యాక రాజు, బైరి సదానందం, బొజ్జపూరి పృథ్వీరాజ్, మాడుగుల అజిత్, అలుగు భాస్కర్, రంజిత్, మధు తదితరులు పాల్గొన్నారు.

కదం తొక్కిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

- డాక్టర్ రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం - రఘునాథ్ యాదవ్

శేరిలింగంపల్లి ఏప్రిల్ 21 అక్షరం ప్రతినిధి: శేరిలింగంపల్లి లోని ఆల్విన్ కాలనీ డివిజన్ నుండి వివి నగర్ డివిజన్, హైదర్ నగర్ డివిజన్, మియాపూర్ డివిజన్ మీదగా చందానగర్ డివిజన్ వరకూ కొనసాగిన బైక్ ర్యాలీ అద్భుతంగా విజయవంతం అయ్యింది. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్, ఎంబీసీ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీష్ గౌడ్ పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేశారు.

బైకులతో విజయవంతమైన ర్యాలీ..

డాక్టర్ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాల బిజెపి పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, అభివృద్ధి అనే మాట పక్కకు పెట్టారని, శేరిలింగంపల్లిలో కేంద్ర ప్రభుత్వం చే ముడిపడి ఉన్న ఎన్నో సమస్యలు పరిష్కరించలేదని వారు చెప్పారు.. కార్యక్రమాన్ని ఉద్దేశించి రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, మరొకసారి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలని వారు శేరిలింగంపల్లి ఓటర్స్ ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని అన్ని డివిజన్లో నుంచి కాంగ్రెస్ పార్టీ పెద్దలు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, మైనారిటీ సోదరులు, మహిళా సోదరీమణులు, యువ నాయకులు, ఎన్ఎస్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

జిల్లాలో దయాకర్ రెడ్డి పర్యటన...

- మమత రోడ్డులో ఆరా డ్యాన్స్ స్కూల్ ప్రారంభం..

- పలు వివాహ వేడుకలకు హాజరు..

ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్) ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించారు. నగరంలోని మమత ఆస్పత్రి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరా డ్యాన్స్ స్కూల్ ను ప్రారంభించారు. మంచి నృత్య ప్రదర్శనల శిక్షణతో నిర్వాహకులు చక్కటి ఆదరణ పొందాలని దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. అనంతరం 59వ డివిజన్ దానవాయిగూడెంలో మద్దెల నారాయణ కుమారుడు, ఖమ్మం రూరల్ మండలం సాయిప్రభాత్ నగర్ లోని చల్లపల్లి గార్డెన్స్ లో తుమ్మ నాగచంద్రారెడ్డి కుమారుడు, మద్దులపల్లిలో తూమాటి నారాయణ కుమారుడు, ఖమ్మం నగరంలోని వాసవి గార్డెన్స్ లో జబ్బూరి రమణారెడ్డి కుమారుని పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కారేపల్లిలో ఇమ్మడి తిరుపతిరావు ఇంట్లో జరిగిన ఉప్పలమ్మ వేడుకలో, ఖమ్మం నగరంలోని 60వ డివిజన్ రామన్నపేటలో జరిగిన పంచెకట్టు వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.

5 కిలోల గంజాయి స్వాధీనం

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ – 21 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఆదివారం రోజున ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్.

నిందుతుల వివరాలు..

1. వికాస్ కుమార్ జైన్పూర్ ఉత్తరప్రదేశ్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వికాస్ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు మైనర్ల ద్వారా ఒడిశా రాష్ట్రం నుండి 5 కిలోల గంజాయిని తెప్పించి జగదల్పూర్ లో కలుసుకొని ఆ గంజాయితో సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో గంజాయికి అలవాటు పడిన వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్మి సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో జగధల్పూర్ నుండి ట్రావెల్స్ బస్సు ద్వారా కరీంనగర్ కి అక్కడ నుండి బస్సు లో వేములవాడకు వచ్చి వేములవాడ చింతలతానా శివారుకి వస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు శనివారం రోజున సాయంత్రం 5 గంటలకి చింతల తానా శివారు ఆర్టీసీ బస్ డిపో దగ్గర లో ఆ ముగ్గురిని వేములవాడ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొని వారిని విచారించగా వికాస్ అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు మైనర్ వ్యక్తుల ద్వారా గంజాయిని జగదల్ పూర్ కి తెప్పించి అక్కడి నుండి ముగ్గురూ కలిసి వేములవాడ వచ్చి ఇక్కడ వివిధ ప్రాంతాల్లో గంజాయికి అలవాటు పడిన వ్యక్తులకు ఎక్కువ ధరకు అమ్ముతామని చెప్పాగా వారి వద్ద నుండి 5 కిలోల గంజాయి ని స్వాధీనం చేసుకొని అరెస్టుచేసి ఈ రోజు రిమాండ్ కి తరలించడం జరిగింది అని ఎస్పీ తెలిపారు.. గంజాయి నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన ఐడి పార్టీ కానిస్టేబుల్స్ సమీ, గోపాల్, శ్రీనివాస్, ఎస్ఐ అంజయ్య, సీఐ శ్రీనివాస్ లను ఎస్పీ అభినందించి రివార్డ్ లు అందించారు.

జిల్లాలో గంజాయి , మతుపదార్థాల నిర్ములానే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఈ సంవత్సరం జిల్లాలో అక్రమ గంజాయి కి సంబంధించిన 14 కేసులు నమోదు చేసి 39 మందిని అరెస్ట్ చేసి సుమారుగా ఐదు కిలోల గంజాయి స్వాధీనం చేయడం జరిగిందని, తరచుగా జిల్లాలో అక్రమ గంజాయి రవాణాకు పాల్పడితే వారిపై పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.

జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం అందివ్వండి.

దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తుని నెట్టేసుకుంటున్నారని,అట్టి యువత భవిష్యత్ కాపాడే బాధ్యత మన అందరిపై ఉన్నదని,జిల్లా పరిధిలో గంజాయి మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం మెసేజ్ యూవర్ ఎస్పీ నెంబర్ 630-392-2572 కు లేదా డయల్100 కి సమాచారం అందించి, గంజాయి ,మత్తు పధార్థాల నిర్ములనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యంమై గంజాయి రహిత జిల్లాగా మార్చాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

ఎస్పీ వెంట వేములవాడ ఇంచార్జ్ సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అంజయ్య, సిబ్బంది ఉన్నారు.

ప్రజల గుండెల్లో బహుజన వాదం బలంగా ఉంది: యెర్రా కామేష్

- బహుజన్ సమాజ్ పార్టీ ఎన్నికల స్టార్ కాంపైనర్ గా నియమితులైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ ఏప్రిల్.21/ అక్షరం న్యూస్: వచ్చే నెల 13వ తేదీన తెలంగాణ లో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ ఎన్నికల స్టార్ కాంపైనర్ గా కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ను బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ప్రకటించారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రొరల్ అధికారి నుండి అధికారికంగా అనుమతులు పొందారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఎస్పీ అభ్యర్థులు అన్ని స్థానాల్లో పోటీ చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల పర్యటించి

బీఎస్పీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు ముందుకు సాగుతానని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికలు తొంబై శాతానికి పైగా ఉన్న బహుజనులకు, అగ్రవర్ణాలకు మధ్య పోటీగా అభివర్ణించారు. ప్రజల గుండెల్లో బహుజన వాదం బలంగా ఉందని దాన్ని ఓట్ల రూపంలో మరల్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

ఇంద్రారెడ్డి వర్ధంతికి ఆయన అభిమానులు తరలి రావాలి

- సామ ఇంద్రపాల్ రెడ్డి

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్ : మాజీ హోంశాఖ మంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివని సామ ఇంద్రపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఇంద్రారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని డైరీ ఫార్మ్ వద్ద నిర్వహించబోయే కార్యక్రమానికి ఆయన అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఇంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కార్తీక్ రెడ్డి, కార్పొరేటర్ లు అర్చన, తోకల శ్రీనివాస్ రెడ్డి, మొంద్ర సంగీత, నాయకులు కస్తూరి నరేందర్ తదితరులు హాజరుకానున్నట్లు ఆయన వెల్లడించారు. ఇంద్రారెడ్డి వర్ధంతి కార్యక్రమానికి ఆయన అభిమానులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ..

జనగామ జిల్లా/ రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) ఏప్రిల్ 21 : వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం మండల బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని కోమల్ల గ్రామంలోని 189వ బూత్ అధ్యక్షులు వల్లాల శ్రీనివాస్ అధ్యక్షతన బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం గడప గడప ప్రచారం చేశారు,కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ పోలింగ్ బూత్ కో ఆర్డినేటర్ జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశం యాదవ్,బాల్నె వెంకటయ్య గౌడ్,అవధూత శంకరయ్య,పెద్దపల్లి యాదగిరి, యాట చింటు,పిండి అనిల్,హరినాథ్,అనిల్,రాజు,చందర్ నాయక్,మహిళలు పాల్గొన్నారు.

23 న ఆ భక్తాంజనేయ స్వామి ఆలయంలో జయంతి సందర్భంగా అన్నదానం

జ్యోతి నగర్ ఏప్రిల్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్: హనుమాన్ జయంతి శ్రీ భక్తంజనేయ స్వామి దేవాలయం, టీ టీ ఎస్, ఎన్ టీ పి సి. మన ఆలయం లో శ్రీ హనుమాన్ జయంతి పూరస్కరించు కొని శ్రీ రామ భక్తా అంజనేయ స్వామి వారికీ తేది 23-04-2024, మంగళవారం ఉదయం 5.30గంటలకు పంచామృతాభిషేకం ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. తదుపరి మంగళ హారతి, తీర్థ, ప్రసాద వితరణ. ఉదయం 9.30 గంటలకు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం, సుందరకాండ పారాయణం జరుగును,తధానంతరం అన్నప్రసాదం 12.30గంటలకు కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన గలరు. అన్నప్రసాద దాతలు 1. కిషన్ లాలు అగర్వాల్ 2. ఓంప్రకాష్ మనోజ్ అగర్వాల్ అని పేర్కొన్నారు.

బొటానికల్ గార్డెన్‌లో కొండ విశ్వేశ్వర్ రెడ్డి ప్రచారం..

శేరిలింగంపల్లి ఏప్రిల్ 21 అక్షరం ప్రతినిధి: చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వినూత్న రీతిలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఆదివారం అయినా శేర్లింగంపల్లిలోని బొటానికల్ గార్డెన్ లో సందడి చేశారు. ఉదయం వాకర్స్ తో కలిసి వాకింగ్ చేశారు. స్థానిక యువకులతో కలిసి విన్యాసాలు చేశారు. కరాటే నేర్చుకుంటున్న చిన్నారులతో కలిసి ఆటలాడారు. ఈ సందర్భంగా బొటానికల్ గార్డెన్ లోని వర్కర్స్ తో ముచ్చటించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి దేశ హితం కోసం నరేంద్ర మోడీ చేపట్టిన సాహసోపేతమైన నిర్ణయాలను వివరించారు. ధర్మ పరిరక్షణ కోసం నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని చేయాలని కోరారు. మే 13న స్వచ్ఛందంగా తరలివచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదు కావడంపై ఆయన వారికి అవగాహన కల్పించారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంట స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఆదివరాహ స్వామిని దర్శించుకున్న చీఫ్ ఎలెక్షన్ ఆఫీసర్ శశాంక్ గోయెల్. ..

పెద్దపల్లి/ కమాన్పూర్/ ఏప్రిల్ 21/ అక్షరం న్యూస్ : మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్య క్షేత్రము అయిన స్వయం భూ గా వెలిసిన ఆదివారహా స్వామి ఆలయంలో ఆదివారం తెలంగాణ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ శశాంక్ గోయల్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు స్వాగతం పలుకగా స్వామి వారి సన్నిధిలో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఏకైక ఆలయం అయిన స్వయం భూ ఆదివరహా స్వామి చరిత్రను,ఆలయ విశిష్టత గురించి ఆలయ అర్చకులు ను అడిగి తెలుసుకున్నారు. ఇంతటి మహోన్నత చరిత కలిగిన స్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని శశాంక్ గోయల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు మరియు అధికారులు పాల్గొన్నారు.

కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

- చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.రంజిత్ రెడ్డి



శేరిలింగంపల్లి ఏప్రిల్ 21 అక్షరం ప్రతినిధి: ఆదివారం ఉదయం మాదాపూర్ డివిజన్ పరిధిలోని మై హెమ్ భుజ లో అనేక కాలనీ అసోసియేషన్ సభ్యులతో అల్పాహారం కార్యక్రమంలో పాల్గొన్నారు. చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జి.రంజిత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, ప్రభుత్వం తరపున అన్ని విధాలా కాలనీలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు, పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రసవత్తరంగా మారుతున్న

పార్లమెంట్ పోరు

✦ పెరుగుతున్న కొప్పుల గ్రాఫ్ ✦ భిన్నమైన ఫలితాలు వచ్చే అవకాశం ✦ వార్ వన్ సైడ్ కాదు ✦ గెలవాలంటే సంఘర్షించాల్సిందే

సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), ఏప్రిల్ 21, అక్షరం న్యూస్: ఒకప్పుడు జనాదరణ కలిగిన పార్టీ నుంచి ఏ అభ్యర్థి పోటీ చేసినా గెలుస్తాడనే అభిప్రాయం జనల్లో ఉండేది.ఒక్క రోజు ముందు బి.ఫామ్ లు అందుకుని పార్టీ మారి గెలిచి చట్ట సభల్లో అడుగుపెట్టిన నాయకుల ఎందరో ఉన్నారు. కాల క్రమేణా,ఈ పద్ధతి కాస్త మరుగున పడి కొత్త విధానానికి దారి తీసింది.జన బలం ధన బలం తో కొనవచ్చనే కొత్త విధానం వెఘంగా సమాజాన్ని చుట్టి వేసింది, ఇప్పుడు ఎక్కడ చూసిన అదే తంతు,ధనం ఉంటే గెలుపు సునాయసం అనే ధీమా నాయకుల్లో బలంగా ఏర్పడింది,కానీ ఈ సారి కొంత భిన్నంగా ఫలితాలు రావచ్చనే విశ్లేషణలు వెలువడుతున్నాయి, రాష్ట్రం లో సార్వత్రిక ఎన్నికలు చాలా దగ్గరగా ఉన్నాయి. నామినేషన్ల స్వీకరణ ఘట్టం కూడా మొదలు కావడంతో బీ.ఆర్.ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సభలు, సమావేశాలతో ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నాయి. ఇప్పటికే నామినేషన్ వేసే తేదీలను ఖరారు చేసుకున్న అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రచార అస్త్రాలను సిద్ధం చేసుకుంటున్నారు. ఆయా పార్టీల అధినాయకులతో భారీ బహిరంగ సభలను నిర్వహిస్తున్నారు. ఆరు గ్యారెంటీలతో ప్రజలకు చేరువైనా అధికార పార్టీ అదే ఊపు ను కొనసాగించేందుకు కసరత్తులు చేస్తుండగా,కోల్పోయిన వైభవాన్ని తిరిగి పొందేందుకు బి,ఆర్.ఎస్.విశ్వ ప్రయత్నాలు చేస్తుంది. ఉనికి కోల్పోయిన బి,ఎస్,పి. నాయకులు పక్క పార్టీల్లో తమ భవిష్యత్తు ను వెదుకుతుండగా,ఇదే అదనుగా కమలం పార్టీ కొత్త కొత్త సమీకరణాల తో సన్నద్ధం అవుతుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీ లను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందని,బీ.ఆర్.ఎస్. ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తుండగా,కారు ఖాళీ అయ్యిందని తామే అసలైన ప్రత్యర్థులమని బి.జె.పి ధీమా గా ముందుకు వెళు తుంది.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ద్విముఖ పోటీ కనిపి స్తుండగా.. రాష్ట్రంలోనే అత్యంత కీలకమైన సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, మెదక్, జహీరాబాద్ పార్లమెంట్ స్తానాల్లో ముక్కోణపు పోటీ ఉండబోతుంది.ఓటమితో ఖంగు తిన్న కొందరు సిట్టింగ్ లు కాంగ్రెస్ కండువ వేసుకుని సీటు పదిలం చేసుకునే పనిలో మునిగి పోయారు, ప్రతి రోజు ఏదో ఒక పార్టీ నుంచి మరో పార్టీ లోకి చేరికల పర్వం సాగుతూనే ఉంది. రాజకీయ సమీకరణాలు వెఘంగా మారుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తో బి.ఆర్.ఎస్. పెద్దపల్లి పార్లమెంట్ సీటు గెలవాలనే పట్టుదల తో కొప్పుల ఈశ్వర్ ను బరీ లోకి దించింది. దీంతో ఒక్క సారిగా ఎన్నికల వేడి రాజుకుంది.కొద్ది రోజుల క్రితం వరకు కాంగ్రెస్ గెలుపు ఖాయం అనే చర్చ ఉండేధీ కానీ ఇపుడు కాంగ్రెస్ గెలుపు సులువు కాదని స్పష్టం అవుతుంది. బి.ఆర్.ఎస్. నుంచి కాంగ్రెస్ లోకి చేరిన వెంకటేష్ నేత కాంగ్రెస్ టికెట్ ఆశించారు,ప్రస్తుతం టికెట్ నిరాకరించడం తో బి.జె.పి అబ్యర్తి గా బరీ లోకి దిగే అవకాశాలు ఉన్నట్లుగా ప్రచారం జరుగుతుంది. మొత్తానికి పెద్దపల్లి పార్లిమెంట్ ఎన్నికల ఫలితాలు రసవత్తరంగా మారబోతున్నాయి.పెద్దపల్లి పార్లమెంట్ ప్రజలకు పితామహుడి లా సేవలందించిన 'కాక' వారసులు ఆ పట్టు నిలుపుకోలేకపోయారు,తరచూ పార్టీలు మారడం,తో రాజకీయ హుందాతనాన్ని కోల్పోయారు.ప్రజల తో ఎలాంటి ప్రత్యక్ష సంభదాలు లేని అబ్యర్తి ను కాంగ్రెస్ పెద్దపల్లి పార్లమెంట్ అబ్యర్తి గా ఎన్నికల బరిలోకి దించడం తో, మాదిగ సామాజిక వర్గాలు భగ్గుమన్నాయి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగడంతో, అసమ్మతి కాస్త సర్దుకుంది.అందరం కలిసి పని చేస్తామని బయటికి చెబుతున్నా ఆచరణ లో ఎంత వరకు తోడుగా నిలుస్తారో ఎన్నికల ఫలితాలు వస్తేనే తెలుస్తుంది.నియోజకవర్గ పరిధి లోని ఆరు అసెంబ్లీ సీట్ల లో కాంగ్రెస్ గెలిచింది. సరైన అబ్యర్తి కు అవకాశం ఇస్తే గెలుపు సునాయసం అయ్యేది,కానీ ఇప్పుడు పరిస్తితులు మారుతున్నాయి,గత ఎన్నికల్లో బి.ఎస్.పి,అబ్యర్తి గా పోటీ చేసి పదివేల పై చిలుకు ఓట్లు పొందిన దాసరి ఉషా,బి.ఆర్.ఎస్.లోకి చేరడం తో బి.ఆర్.ఎస్ బలం కాస్త పెరిగినట్లు గానే అంచనాలు వస్తున్నాయి. దీనికి తోడు అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కొందరు ఎమ్మెల్యేల తీరు స్వంత పార్టీ కేడర్ కె రుచించడం లేదు, పార్టీ కంటే తమ స్వీయ ప్రయోజనాలకే పెద్ద పీట వేసుకోవడం,పైగా కార్యకర్తలతో కనీసం కలిసే సమయం కూడా ఇవ్వడం లేదని వాపోతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో చూపించిన దూకుడు పార్లమెంట్ ఎన్నికల్లో కనబడటం లేదు.సర్వే లు మారుతున్నాయి, గత పదిహేను రోజులు ఇప్పటికీ ప్రజల్లో మార్పు కనబడుతుంది.ఎన్నికల సమయం వరకు ఎలాంటి పరిణామాలు జరుగుతాయో చెప్పడం సునాయసం కాదు, మొత్తానికి పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల వార్ వన్ సైడ్ కాదని ఇప్పటికే తేలిపోయింది, గులాబి బాస్ పర్యటన తో పరిస్థితి లో ఇంకా మార్పు ఉంటుందని నాయకుల అంచనా వేస్తున్నారు. ఎన్నికల సమయం వరకు ఏ పార్టీ ఎంత వరకు నెగ్గకు వస్తుందో వేచి చూడాల్సిందే.

ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయాలి..

- రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్

ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్): ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఆదివారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సహాయ రిటర్నింగ్ అధికారులతో లోకసభ సాధారణ ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల పనులు నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలన్నారు. మొదటి ర్యా%శీ%డమైజేషన్ తదుపరి ఇవిఎం యంత్రాలు సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూం లకు తరలించినట్లు ఆయన అన్నారు. మే, 3, 4 తేదీల్లో ఇవిఎం ల రెండో ర్యా%శీ%డమైజేషన్, కమీషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందుకై కమీషనింగ్ కొరకు స్ట్రాంగ్ రూం కు దగ్గర్లో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కమీషనింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియపై అభ్యర్థులకు సమాచారం ఇచ్చి, వారి సమక్షంలో చేపట్టాలన్నారు. ఇవిఎం ల రవాణాలో హమాలీలకు అసెంబ్లీ సెగ్మెంట్ తెలిసే విధంగా టీ షర్టులపై స్టిక్కర్లు వేయించాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీని ఈ నెల 25 నుండి చేపట్టాలన్నారు. ఇంటింటికి పంపిణీ చేయాలని, బల్క్ పంపిణీ చేయరాదని ఆయన తెలిపారు. ఓటర్ స్లిప్పుల పంపిణీలో సెక్టార్ అధికారులు పూర్తిగా భాగస్వామ్యం అయి, పంపిణీ పర్యవేక్షణ చేయాలన్నారు. ఓటర్ స్లిప్పులతో పాటు ఓటర్ హెల్ప్ లైన్, సి-విజిల్, ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించాలని, సి-విజిల్ డౌన్లోడ్ చేయించాలని ఆయన అన్నారు. పోలింగ్ తేదీ, సమయం తెలియజేస్తూ, పోలింగ్ స్టేషన్ లకు వచ్చేలా ఓటర్లకు ఆహ్వానం పలకాలన్నారు. సెక్టార్ అధికారులకు వాహనాల ఏర్పాటుచేసినట్లు, అట్టి వాహనాలు సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రారంభించి, సెక్టార్ అధికారులకు అప్పగించాలన్నారు. బూత్ లెవల్ అధికారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. రెండు రోజుల్లో జిల్లాకు ఎపిక్ కార్డులు వస్తాయని, మరో రెండు రోజుల్లో ఎపిక్ కార్డుల బట్వాడా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మే, 3 నుండి హెూం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఇందుకై సరిపోను టీముల ఏర్పాటు చేయాలన్నారు. హెూం ఓటింగ్ టీములకు శిక్షణ ఇవ్వాలన్నారు. పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ మే, 3న ప్రారంభం అవుతున్నందున, దీనికి ముందు పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. రోజువారి హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ భద్రపర్చుటకు, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూం ను తెరవడం, మూయడం చేసు సందర్భంలో అభ్యర్థులకు నోటీసులు ఇచ్చి వారి సమక్షంలో తెరవడం, మూయడం చేయాలన్నారు. వివిప్టి టీములని క్రియాశీలం చేయాలన్నారు. అనుభవజ్ఞులైన వీడియోగ్రాఫర్ లను వివిప్టి టీములలో వినియోగించాలన్నారు. మేజర్ సభలు, కార్యక్రమాల్లో సహాయ వ్యయ పరిశీలకులు హాజరయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి, కనీస మౌళిక ససుపాయాలకల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో మంజూరు పనులు ఈ నెల 23 లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మే నెల 1,2, 6,7 తేదీల్లో పోలింగ్ శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. క్రీయాశీలకంగా వుంటూ, షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, డిఆర్డీఓ సన్యాసయ్య, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నట్లు తెలిపిన కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్): అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవీఎం యంత్రాలను తరలిస్తున్నట్లు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ, ఇవిఎం ల మొదటి ర్యా%శీ%డమైజేషన్ పిదప నూతన కలెక్రేట్ ఆవరణలోని ఇవిఎం గోదాం ఈవీఎంలు సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటుచేసిన ఇవిఎం స్ట్రాంగ్ రూంలకు తరలింపు ప్రక్రియను ఆదివారం చేపట్టినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాం తెరచి, ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ ల సహాయ రిటర్నింగ్ అధికారులకు, వారి వారి అసెంబ్లీ సెగ్మెంట్లకు కేటాయించిన ఇవిఎంలను స్ట్రాంగ్ రూంలకు టీఎస్ ఆర్టీసీ కార్గో సర్వీసుల్లో పటిష్ట భద్రతతో తరలించినట్లు ఆయన అన్నారు. ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కు సంబంధించి వైరాలోని బాలికల సోషల్ వెల్ ఫెర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో, మధిర సెగ్మెంట్ కు సంబంధించి మధిరలోని పాలిటెక్నిక్ కళాశాలలో, సత్తుపల్లి సెగ్మెంట్ కు సంబంధించి, సత్తుపల్లి లోని జ్యోతి నిలయం హైస్కూల్ లో స్ట్రాంగ్ రూంలు ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్న 5 అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూమ్ లకు మొదటి ఇవిఎం ర్యాండమైజేషన్ లో కేటాయించిన విధంగా ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ కు 440 బ్యాలెట్ యూనిట్లు, 440 కంట్రోల్ యూనిట్లు, 497 వివిప్యాట్లు, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ కు 359 బ్యాలెట్ యూనిట్లు, 359 కంట్రోల్ యూనిట్లు, 406 వివిప్యాట్లు, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ కు 312 బ్యాలెట్ యూనిట్లు, 312 కంట్రోల్ యూనిట్లు, 352 వివిప్యాట్లు, మధిర అసెంబ్లీ సెగ్మెంట్ కు 332 బ్యాలెట్ యూనిట్లు, 332 కంట్రోల్ యూనిట్లు, 375 వివిప్యాట్లు, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు 364 బ్యాలెట్ యూనిట్లు, 364 కంట్రోల్ యూనిట్లు, 411 వివిప్యాట్లు తరలించి, భద్ర పర్చడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, డిఆర్వో ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, తహశీల్దార్లు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బీజేపీ పార్టీ ప్రతినిధి వి. రాజేష్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి జి. పున్నయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. సత్యంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు కృష్ణ ప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి ..

- వైరా మున్సిపాలిటీలో ముమ్మరంగా ఓటర్ అవగాహన కార్యక్రమాలు..

ఖమ్మం/వైరా ఏప్రిల్ 21 (అక్షరంన్యూస్): జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా వైరా మున్సిపాలిటీ లో మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వేణు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆదివారం వైరా మున్సిపాలిటీలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వేణు మాట్లాడుతూ 100% ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా స్వీప్ మోడల్ అధికారి ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల ప్రజలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కన్నుల పండుగగా శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహెూత్సవం...!

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 21 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ప్రభుత్వ విప్,వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వగృ హంలో ఆదివారం శ్రీ లక్ష్మీ వెంకటే శ్వర స్వామి కల్యాణ మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళ వాయిద్యాలు భాజ భజంత్రీల నడుమ వేద పండితులు స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహెూత్సవానికి శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి విచ్చేసి స్వామీ వారి కళ్యాణ అనంతరం మహెూ త్సవంలో పాల్గొన్న భక్తులకు స్వామి చేతులమీదుగా తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు మాట్లాడుతూ లోక కళ్యాణార్థం అది శ్రీనివాస్ కుటుంబ సభ్యులు స్వామివారి కల్యాణాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమని, ఆ భగవంతుడి ఆశీస్సులతో వేములవాడ నియో జకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని దీవించారు. ఆ స్వామి వారి పేరు పైన అనేక సేవ కార్యక్రమాలు,పాఠశాలలు కట్టించి విద్యా బోధన చేస్తున్నామన్నారు. సుమారు వెయ్యేళ్ల క్రితమే సమసమాజ స్థాపనకు రామానుజాచార్యులు కృషి చేసి గొప్ప సాధువుగా పేరుగాంచారని అన్నారు. శ్రీరామానుజాచార్యులు సమానత్వాన్ని ప్రబోధించిన సంఘ సంస్కర్త, తత్వవేత్త శ్రీరామానుజాచార్యులు అన్నారు. సేవ సంస్థ వారి ఆధ్వర్యంలో చదువుకున్న పిల్లలు అనేక ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఒలంపిక్స్ లో కూడా పాల్గొని భారతదేశం తరఫున ప్రాతినిధ్యం వహించి అనేక మెడల్స్ తీసుకువచ్చారని అన్నారు. స్వామివారి కృపతో ఉచిత వైద్య సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు.. వేములవాడ ప్రాంతంలో ఒక గొప్ప నాయకునిగా ఆది శ్రీనివాస్ ఉన్నారని ,ఆయన ఆధ్వర్యంలో ఈ ప్రాంతం దినదిన అభివృద్ధి చెందుతూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెలిచాల రాజేందర్ రావుతో పాటు పెద్ద ఎత్తున భక్తులు, నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

- సదయ్య గౌడ్

ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 21. (అక్షరం న్యూస్): ఆదివారం ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో పోచమ్మ బోనాల కార్యక్రమం లో పాల్గొని అమ్మవారి బోనమెత్తి అమ్మవారికి సమర్పించి మొక్కలు చెల్లించుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు సదయ్య గౌడ్ ఈ సందర్భంగా ఏ గోల సదయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ ఎల్లమ్మ తల్లి చల్లని దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండి వర్షాలు బాగా పడి పాడి పంటలు పిల్ల పాపలు అదేవిధంగా నియోజకవర్గంలో ప్రజలంతా అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారిని కోరుకోవడం జరిగిందని అదేవిధంగా పోచమ్మ తల్లిని దర్శించుకొని మొక్కులు తీసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నామనిఅన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు,అగ్గి శ్రీనివాస్ గౌడ్,చర్లపల్లి రాజు గౌడ్, బంగారి సారయ్య, సిరిసెట్టి రమేష్ గౌడ్, బి జె వై యమ్ జిల్లా కార్యదర్శి కొల్లూరి పృథ్వి రాజ్ మరియు గౌడ కులస్తులు పాల్గొన్నారు ,

చందాయిపేట గ్రామవాసి దండు విజయకి డాక్టరేట్ పట్టా...

మెదక్ బ్యూరో, చేగుంట, ఏప్రిల్ 21(అక్షరం న్యూస్): మెదక్ జిల్లా చేగుంట మండలంలోని చందాయిపేట గ్రామానికి చెందిన దండు విజయ(అసిస్టెంట్ ప్రొఫెసర్)భర్త రాజు ,ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టాని పొందింది. సైన్స్ కళాశాలలోని ఆస్ట్రానమీ సబ్జెక్టులో " ఫోటో మెట్రిక్ అండ్ స్పెక్ట్రోస్కోపిక్ స్టడీస్ ఆఫ్ బీటాలైరే టైప్ బైనరీ సిస్టమ్స్ యూజింగ్ స్పేస్ అండ్ గ్రౌండ్ బేస్డ్ టెలిస్కోప్స్" అనే అంశం పైన ప్రొఫెసర్ కే . శ్రీరామ్ ఆధ్వర్యంలో పరిశోధన పూర్తి చేసినందుకుగాను గురువారం రోజున ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ ను పొందింది. ఈ సందర్భంగా విజయని సైన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ,డైరెక్టర్, ఆస్ట్రానమీ డిపార్ట్మెంట్ హెడ్, ఫ్రెండ్స్, స్థానిక తాజా మాజీసర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మరియు ఉపసర్పంచ్ సంతోష్ కుమార్, వార్డు సభ్యులు కోఆప్షన్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు మరియు కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609